సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 112

బుధవారం | 11 ఫిబ్రవరి 2026 | విజయవాడ

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ పక్షం, నవమి ఉ.9.36, అనూరాధ ఉ.10.51, వర్జ్యం సా.5.03 నుంచి 6.49 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.51 నుంచి 12.37 వరకు

### తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు
# సభకు రాను

● అవిశ్వాస తీర్మానంపై ఓం బిర్లా కీలక నిర్ణయం ● ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 118 మంది ఎంపీలు సంతకాలు ● స్పీకర్ ఓం బిర్లా వ్యవహారశైలిపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు ● నియమాలను పాటించని కాంగ్రెస్‌కు స్పీకర్‌పై అవిశ్వాసం చెప్పే నైతిక హక్కు లేదన్న బీజేపీ

లోక్సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు రాకూడదని నిర్ణయించుకున్నారు. తనపై వచ్చిన అవిశ్వాస నోటీసు పరిష్కారం అయ్యే వరకు సభా కార్యక్రమాలకు హాజరుకావద్దని ఓం బిర్లా నైతిక కారణాలపై నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విపక్షాలు ఈ ఉదయం లోక్సభ స్పీకర్పై అవిశ్వాస తీర్మానం నోటీసు సమర్పించాయి. లోక్సభ నియమావళి 94జ ప్రకారం ఈ నోటీసును మధ్యాహ్నం 1:14 గంటలకు సమర్పించినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. మొత్తం 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



6 లో

### పోలవరానికి
# నిధులివ్వండి

● కేంద్రానికి సీఎం చంద్రబాబు కీలక విజ్ఞప్తి
● జలవనరుల ప్రాజెక్టుల పూర్తి కోసం కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ
● పోలవరం, నల్లమలసాగర్ లింక్‌కు జాతీయ నదుల అనుసంధానంలో అనుమతులు
● తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు శాశ్వత పరిష్కారంపై దృష్టి
● కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరిన సీఎం చంద్రబాబు నాయుడు

**రూ.32 వేల కోట్ల నిధులు అవసరమన్న సీఎం**



2 లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దీర్ఘకాలిక జల భద్రతను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కీలకంగా ఆశ్రయించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జలవనరుల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి, పోలవరం సహా రాష్ట్రంలోని కీలక సాగునీరు, జల భద్రతా ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

● 208 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్, 67 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ ● కొన్ని కంపెనీల మెరుగైన క్యూ3 ఫలితాలతో మార్కెట్లకు మద్దతు ● ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ మినహా అన్ని రంగాల సూచీలు లాభం



5 లో

## రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు

● అతి పెద్ద రక్షణ ఒప్పందానికి ఈ వారమే డీల్! ● 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం ● హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

భారత రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ను వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాలను భారీ సంఖ్యలో కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఫ్రాన్స్తో అతిపెద్ద రక్షణ ఒప్పందం కుదుర్చుకోనుంది.



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### నేటి నుంచి అసెంబ్లీ
# బడ్జెట్ సమరభేరి

● ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో ప్రభుత్వ విజన్‌కు ఆరంభం ● 14న పూర్తి స్థాయి బడ్జెట్, అదే రోజు వ్యవసాయ బడ్జెట్ కూడా ● జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి ● వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభం సందర్భంగా 10:30 గంటలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంతో రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం జరగనుంది. అనంతరం ఉదయం 11.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. ఇందులో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సమావేశాల వ్యవధి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.




2 లో

## మఖానా సాగు విస్తరణపై సహకరించండి

● కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సీఎం చంద్రబాబు కీలక చర్చలు ● రసాయన ఎరువుల వినియోగం తగ్గింపుకు ప్రోత్సాహకాలపై ఫోకస్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా చేపడుతున్న చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో రసాయన ఎరువుల వాడకాన్ని గణనీయంగా తగ్గించినట్లు సీఎం వివరించారు.



2 లో

## ప్రజలిచ్చిన తీర్పును అవమానిస్తారా?

● అరాచక ప్రవర్తనకే వైసీపీ అలవాటు పడింది ● 151 నుంచి 11కి పడిపోవడమే వైసీపీ పాలనపై ప్రజల తీర్పు ● 22-ఏను ఆయుధంగా మార్చి రైతులను వైసీపీ ఇబ్బంది పెట్టింది ● ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు

### సీఎం చంద్రబాబుతో
# సచిన్ భేటీ



6 లో

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ మధ్య జరిగిన మర్యాదపూర్వక భేటీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును, ఢిల్లీ విమానాశ్రయంలో సచిన్ టెండూల్కర్ యాదృచ్ఛికంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. సీఎం చంద్రబాబును కలవడం పట్ల సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంపై ఆయన ట్వీట్ చేస్తూ.. 'చంద్రబాబు నాయుడు గారిని కలవడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను'.

## అంతా ఇంతే!




సార్, ప్రతిపక్ష హోదా ఇస్తారా !

## ఢిల్లీలో చంద్రబాబు బిజీ బిజీ

● సిఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన ● హస్తినలో కేంద్ర మంత్రులతో వరుస భేటీలు ● రాష్ట్ర సమస్యలు - రావాల్సిన నిధులపై నివేదనలు







వివరాలు లోపలి పేజీల్లో

### నా పుస్తకం స్టేటస్ ఇదే



● 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై ఎంఎం నరవణె ట్వీట్ ● 24 గంటల్లో రెండోసారి 'పెంగ్విన్' వివరణ ● ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకేలా ఉండవని చెప్పిన ప్రచురణ సంస్థ

వివరాలు-6లో

### విశాఖ మెట్రోకు
# కేంద్రం గ్రీన్ సిగ్నల్

● విశాఖ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది ● సీఎం చంద్రబాబుకు స్వయంగా చెప్పిన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ● విశాఖ, విజయవాడలో మెట్రోకు ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోరిక తీరనుంది.ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసుల కల నెరవేరనుంది. విశాఖపట్నంకు మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం విశాఖకు మెట్రో రైల్ వస్తుందని అంతా ఊహించారు. కానీ అది నెరవేరలేదు. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర వాసుల కోరిక నెరవేర్చాలని నిర్ణయించింది. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



2 లో

సూర్య
www.suryaa.com
బుధవారం 11 ఫిబ్రవరి 2026

# పోలవరానికి రూ.32 వేల కోట్ల నిధులివ్వండి

**● కేంద్రానికి సీఎం చంద్రబాబు కీలక విజ్ఞప్తి ● జలవనరుల ప్రాజెక్టుల పూర్తి కోసం కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ ● పోలవరం,నల్లమలసాగర్ లింక్‌కు జాతీయ నదుల అనుసంధానంలో అనుమతులు ● తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు శాశ్వత పరిష్కారంపై దృష్టి ● కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కోరిన సీఎం చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దీర్ఘకాలిక జల భద్రతను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కీలకంగా ఆశ్రయించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జలవనరుల ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసే దిశగా స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి, పోలవరం సహా రాష్ట్రంలోని కీలక సాగునీరు, జల భద్రతా ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతులు మంజూరు చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలవరానికి భూసేకరణ, నిర్వాసిత కుటుంబాల పునరావాస,పునరస్థాపన (ఆర్‌అండ్‌ఆర్), రక్షణ గట్టుల నిర్మాణం వంటి అంశాలు కలిగిన రెండో దశ (ఫేజ్–2 ) పనుల కోసం సుమారు రూ. 32 వేల కోట్ల అదనపు నిధులు అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చేయాలంటే నిధుల భరోసాతో పాటు పరిపాలనా అనుమతులు అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. పోలవరం, నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, కేంద్ర సహకారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రాన్ని కోరారు. గోదావరి నదిలో అధికంగా వచ్చే వరద జలాలను ఆంధ్రప్రదేశ్‌లోని వర్షాభావ ప్రాంతాలకు తరలించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి 'జీవనాధార ప్రాజెక్టు'గా నిలుస్తుందని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా తాగునీరు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు సమగ్రంగా తీరనున్నాయని తెలిపారు. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా ఈ ప్రాజెక్టుకు సాంకేతిక, ఆర్థిక మద్దతు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
ఇదిలా ఉండగా, అంతర్రాష్ట్ర జల వివాదాల అంశంపై కూడా సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి కీలక విషయాలను తీసుకువచ్చారు. వంశధార జల వివాద ట్రిబ్యునల్ తుది నివేదికను ఎలాంటి ఆలస్యం లేకుండా గెజిట్‌లో ప్రకటించాలని ఆయన కోరారు. గెజిట్ నోటిఫికేషన్ వెలువడితే వంశధార నదిపై నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం అవుతుందని, ఇది ఒడిశాతో ఉన్న జల వివాద పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్‌కు కీలకంగా మారుతుందని సీఎం స్పష్టం చేశారు. గోదావరి జలాల పంపకంపై ఏపీ–తెలంగాణ మధ్య వివాదం కొనసాగుతోంది. నదీ జలాల పంపకం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలి. ఎగువ కృష్ణాపై ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు కర్ణాటక ప్రభుత్వం చేపట్టిన చర్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం ఉంటుంది'అని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు.

# ప్రజలిచ్చిన తీర్పును అవమానిస్తారా?

**● అరాచక ప్రవర్తనకే వైసీపీ అలవాటు పడింది ● 151 నుంచి 11కి పడిపోవడమే వైసీపీ పాలనపై ప్రజల తీర్పు ● 22-ఏను ఆయుధంగా మార్చి రైతులను వైసీపీ ఇబ్బంది పెట్టింది ● ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీలో జరిగే చర్చలకు దూరంగా ఉండటం అంటే ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్లే అని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. రేపటి నుంచి 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, శాసనసభ సభ్యుల విధులు, బాధ్యతలు గుర్తు చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. శాసన వ్యవస్థను గౌరవించడం, సభలో ప్రజా సమస్యలు ప్రస్తావించడం, రాష్ట్ర అభివృద్ధిపై జరిగే చర్చల్లో పాల్గొనడం, చట్టాల రూపకల్పనలో సలహాలు సూచనలు ఇవ్వడం.. ఇవన్నీ ఒక శాసన సభ్యుడికి ఉన్న ప్రాథమిక బాధ్యతలు. కానీ వైసీపీ శాసనసభా పక్షం గత నాలుగు సమావేశాలకు డుమ్మా కొట్టడం ద్వారా ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరించింది.

**సభకు రాకుండా అరాచక ప్రవర్తన -- ఇది ఎమ్మెల్యేలకు తగునా?**

గవర్నర్ ప్రసంగం రోజున మొక్కుబడిగా రావడం, పేపర్లు చించేయడం, విసిరికొట్టడం, సభ నుంచి వెళ్లిపోవడం --- ఇదే వైసీపీ శాసన సభ్యుల తీరు. వేలాది మంది ఆశలతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చేయాల్సిన పని ఇదేనా అని వైసీపీ ఎమ్మెల్యేలను, శాసనసభా పక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. 19 నెలలుగా చట్టసభ సభ్యులుగా మీ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించారా? చేయకపోతే శాసనసభ సభ్యులుగా కొనసాగేందుకు మీకు నైతిక అర్హత ఉందా?

**నియోజకవర్గ సమస్యలపై నోరు మెదపని ఎమ్మెల్యేలు**

తమ నియోజకవర్గ సమస్యలను ఏనాడూ సభలో ప్రస్తావించని ఎమ్మెల్యేలు, చట్టాల రూపకల్పనపై ఒక్కసారి కూడా నిర్మాణాత్మక చర్చ చేయని శాసన సభ్యులు, శాసనసభ సభ్యులుగా వ్యవహరించడం ఎంతవరకు నైతికమో వైసీపీ నేతలు ఆలోచించాలి. శాసనసభ పట్ల గౌరవం ఉంటే, శాసన వ్యవస్థపై నమ్మకం ఉంటే, కనీసం ఇప్పుడైనా సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలి.

**ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వేదిక సిద్ధంగా ఉంది**

చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, ఏ అంశంపైనైనా చర్చించడానికి, ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వెనుకాడదు. కానీ సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోవడం, శాసనసభను అవమానించడం వైసీపీ అలవాటుగా మారింది.

**ప్రజలు ఎందుకు 151 నుంచి 11కి పరిమితం చేశారు?**

ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన, విధ్వంసకర విధానాలు, వ్యవస్థల భ్రష్టుపట్టింపు, రాష్ట్ర అభివృద్ధి నాశనం చేశారు.. ఇవన్నీ చూసిన ప్రజలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకం ఉంచి కూటమికి 164 సీట్లు ఇచ్చారు. 151 నుంచి 11కి పడిపోయిన వైసీపీ ఇప్పటికైనా తన ఘోర పరాజయానికి కారణాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**బడ్జెట్ సమావేశాలకు దూరం -- ప్రజా హక్కుల కాలదన్నడం**

బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. శాఖల కేటాయింపులపై నచ్చకపోతే కట్ మోషన్లు పెట్టే అవకాశం ఉంటుంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తే మహత్తరమైన అవకాశం ఉంటుంది. కానీ ఈ అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటూ, నిరంకుశ ఆలోచనలతో సభకు రాకుండా ఉండటం ప్రజలకు అసహనాన్ని కలిగిస్తోంది.

**భూవివాదాల రాజకీయం -- 22ఏను ఆయుధంగా వాడిన వైసీపీ**

వైసీపీ పాలనలో భూవివాదాలు విపరీతంగా పెరిగాయి. నచ్చితే ఫ్రీ హోల్డ్, నచ్చకపోతే 22–ఏ --- ఇదే వైసీపీ విధానం. తాడేపల్లి--ఉండవెల్లిలో స్వయాన జగన్ తన హెలీప్యాడ్ కోసం ఒక రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని 22–ఏలో చేర్చి ఇబ్బంది పెట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. ఐదేళ్లలో 13.59 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయగా, అందులో 5.74 లక్షల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని, 8,462 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు రెవెన్యూ శాఖే తేల్చింది.

**భయంతోనే సభకు రాకుండా వైసీపీ నాయకులు**

భూములను వివాదాస్పదం చేసి, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించి, అవినీతిమయమైన పాలన సాగించిన కారణంగానే జగన్మోహన్ రెడ్డి ఈరోజు శాసనసభలో మాట్లాడేందుకు భయపడుతున్నారు. అందుకే సభకు ముఖం చాటేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసన వ్యవస్థకు తీవ్ర అవమానం.

**శాసనసభ హుందాతనం కాపాడాలి**

ఇప్పటికే 19 నెలలు గడిచాయి. 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి. ఇప్పటికైనా వైసీపీ బుద్ధి మార్చుకొని శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి, చట్టాల రూపకల్పనలో భాగస్వాములు కావాలి. శాసనసభ హుందాతనాన్ని పెంచే విధంగా వ్యవహరించాలి. రేపటి నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కాల్వ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

## అమిత్ షాతో సీఎం బాబు కీలక చర్చలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలను వేగవంతం చేయడంతో పాటు, విభజన హామీల అమలుకు కేంద్రం నుంచి స్పష్టమైన సహకారం సాధించాలనే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు న్యూఢిల్లీలో కీలక రాజకీయ అడుగు వేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, అలాగే ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఇచ్చిన హామీల అమలు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు సమర్థంగా అమలవ్వాలంటే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం అత్యంత అవసరమని సీఎం చంద్రబాబు ఈ సమావేశంలో స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కేంద్రానికి వివరించడంతో పాటు, అంతర్గత భద్రతకు సంబంధించి కేంద్ర సహకారం కొనసాగించాలని కోరారు. అలాగే, రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఆర్థిక సహాయం, మౌలిక వసతుల అభివృద్ధి, సంస్థల ఏర్పాటు వంటి అంశాల్లో పెండింగ్‌లో ఉన్న హామీలను దశలవారీగా అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన కొనసాగుతున్న, ప్రతిపాదిత ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగింది. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర–రాష్ట్రాల మధ్య సమన్వయంతోనే అభివృద్ధి వేగవంతం అవుతుందని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# విశాఖ మెట్రోకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**● విశాఖ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది ● సీఎం చంద్రబాబుకు స్వయంగా చెప్పిన కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ● విశాఖ, విజయవాడలో మెట్రోకు ప్రతిపాదనలు పంపిన రాష్ట్ర ప్రభుత్వం**



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోరిక తీరనుంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసుల కల నెరవేరనుంది. విశాఖపట్నంకు మెట్రో రైల్ ప్రాజెక్టు కోసం ఉత్తరాంధ్ర ప్రజలు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం విశాఖకు మెట్రో రైల్ వస్తుందని అంతా ఊహించారు. కానీ అది నెరవేరలేదు. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉత్తరాంధ్ర వాసుల కోరిక నెరవేర్చాలని నిర్ణయించింది. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుపై ఇరువురు చర్చించారు. అయితే విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. విశాఖ మెట్రో రైలుకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కేంద్రమంత్రి మనోహర్ లాల్తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ లాల్ స్వయంగా ఈ విషయాన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ, విజయవాడ మెట్రోకు ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో మెట్రోకు పచ్చజెండా ఊపినట్లు సీఎంకు కేంద్రమంత్రి తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, ప్రయాణాన్ని సులభతరం చేయడానికి ఈ మెట్రో ప్రాజెక్టు ఎంతగానో ఉపయోగనుంది. విశాఖ మెట్రో మొదటిదశ ప్రాజెక్టుకు రూ.11 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ మెట్రోను మొదటి దశలో 3 కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ సిద్ధం చేశారు. 3 కారిడార్లలో కలిపి మొత్తం 46.22 కి.మీ, 43 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. అలానే ఈ మెట్రో ప్రాజెక్టును డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్టులో ఎన్ఏడీ, తాటిచెట్లపాలెం, గురుద్వారా, మద్దిలపాలెం, హనుమంతువాక వద్ద ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.

**మొదటిదశలో 3 కారిడార్లు**

కూర్మన్నపాలెం–కొమ్మాది జంక్షన్ మధ్య మొదటి మెట్రో లైను 34.4 కి.మీ, 29 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి. గురుద్వారా–పాత పోస్టాఫీసు మధ్య 2వ మెట్రో లైను రానుంది. ఈ కారిడార్లో 5.07 కి.మీ, 6 స్టేషన్లు నిర్మించనున్నారు. తాడిచెట్లపాలెం–చినవాల్తేరు మధ్య 3వ మెట్రో లైను రానుంది. ఈ కారిడార్‌లో 6.75 కి.మీ, 7 మెట్రో స్టేషన్లు రానున్నాయి. విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల డీపీఆర్‌లను 2015లోనే అప్పటి టీడీపీ ప్రభుత్వం మొదటిసారి కేంద్రానికి పంపింది. వాటికి అప్పట్లోనే కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. తర్వాత కేంద్రం తీసుకువచ్చిన కొత్త మెట్రో రైలు విధానానికి అనుగుణంగా మళ్లీ డీపీఆర్‌లు సమర్పించాలంటూ వాటిని తిప్పి పంపింది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక మిగతా ప్రాజెక్టులలాగే మెట్రో ప్రాజెక్టును కూడా తీవ్ర నిర్లక్ష్యం చేసింది.

# నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమరభేరి

**● ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో ప్రభుత్వ విజన్‌కు ఆరంభం ● 14న పూర్తి స్థాయి బడ్జెట్, అదే రోజు వ్యవసాయ బడ్జెట్ కూడా ● జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి ● వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. సమావేశాల ప్రారంభం సందర్భంగా 10:30 గంటలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంతో రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం జరగనుంది. అనంతరం ఉదయం 11.30 గంటలకు బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. ఇందులో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సమావేశాల వ్యవధి తదితర అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు.
14వ తేదీ రాష్ట్ర ఆర్థిక చిత్రాన్ని నిర్దేశించే కీలక ఘట్టం జరగనుంది. ఆ రోజు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడతారు. అదే రోజు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను సభ ముందుంచనున్నారు. రైతాంగం, సాగునీటి ప్రాజెక్టులు, పంటల మద్దతు ధరలు, వ్యవసాయ పెట్టుబడులపై కీలక ప్రకటనలు ఉంటాయన్న అంచనాలు ఉన్నాయి.
ఈ బడ్జెట్ సమావేశాలు సుమారు 20 రోజుల పాటు కొనసాగి మార్చి 12 వరకు జరిగే అవకాశం ఉంది. అయితే సభ ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశంపై ఈ ఉదయం 11:30 గంటలకు జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఏసీ) సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు సుమారు 20 రోజుల పాటు కొనసాగే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి హాజరవుతారన్న వార్తలతో సమావేశాలపై ఆసక్తి నెలకొంది.
ఇదిలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు ఈ సమావేశాలకు హాజరవుతారని వస్తున్న వార్తలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పూర్తి స్థాయి సమావేశాల వరకు ఉంటారా ?లేక అనర్హత వేటు పడుతుందని మొదటి రోజు సమావేశానికి హాజరై సంతకం పెట్టి వెళ్ళి పోతారా ! అనేది చర్చానీయంశమైంది. గత ఏడాది బడ్జెట్ సమావేశాల తొలి రోజున గవర్నర్ ప్రసంగ సమయంలో జగన్ అసెంబ్లీకి హాజరై, ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.
ఈసారి కూడా ఆయన తొలి రోజు సమావేశాలకే పరిమితం అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి.
గవర్నర్ ప్రసంగంతో ప్రభుత్వ విజన్‌కు ఆరంభం
సమావేశాల తొలి రోజు బుధవారం ఉదయం 10:30 గంటలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ ఆర్థిక లక్ష్యాలపై సమగ్ర దృక్పథం వెల్లడయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఆర్థిక స్థిరత్వం, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి సృష్టి ప్రధాన లక్ష్యాలుగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న నేపథ్యంలో, ఈ సమావేశాలు అత్యంత కీలకంగా మారాయి. గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వ పాలనా దిశపై స్పష్టత రానుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 14న రాష్ట్రానికి కీలకమైన బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2026– 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ప్రజా సంక్షేమం, మౌలిక వసతులు, పరిశ్రమలు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల విస్తరణపై ఈ బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యం దక్కనున్నట్లు సమాచారం. అలాగే, వ్యవసాయ బడ్జెట్‌లో రైతుల ఆదాయం పెంపు, సాగునీటి ప్రాజెక్టుల వేగవంతం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిల్వ,మార్కెటింగ్ సదుపాయాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా రైతు సంక్షేమం ప్రభుత్వ అజెండాలో కీలకంగా కొనసాగుతోందని ఈ వ్యవసాయ బడ్జెట్ మరోసారి స్పష్టం చేయనుంది.
మొత్తంగా, ఈ బడ్జెట్ సమావేశాలు ప్రజా సంక్షేమం,అభివృద్ధి మధ్య సమతుల్యతతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వ విజన్‌కు వేదికగా నిలవనున్నాయని అధికార వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.




## మఖానా సాగు విస్తరణపై సహకరించండి



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపు లక్ష్యంగా చేపడుతున్న చర్యలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్రంలో రసాయన ఎరువుల వాడకాన్ని గణనీయంగా తగ్గించినట్లు సీఎం వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఎరువుల వినియోగంలో 2.28 శాతం తగ్గింపు నమోదైందని, దీనివల్ల కేంద్రానికి సుమారు రూ. 542 కోట్ల సబ్సిడీ ఆదా అయిందని తెలిపారు. ఈ ఆదా అయిన మొత్తాన్ని రాష్ట్రానికి ప్రోత్సాహక గ్రాంట్ల రూపంలో విడుదల చేయాలని కోరారు. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత లాభదాయకమైన 'మఖానా' (ఫాక్స్‌నట్) సాగును ప్రోత్సహించాలని సీఎం ప్రతిపాదించారు. బీహార్ తరహాలో ఏపీలోని చిత్తడి నేలలు, చెరువుల్లో ఈ పంటను సాగు చేసేందుకు అవసరమైన సాంకేతికత, విత్తనాలు మరియు శిక్షణను అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. తక్కువ నీటితో సాగు చేసే ఈ పంట రైతులకు మంచి ఆదాయ వనరుగా మారే అవకాశం ఉందని, వర్షాభావ ప్రాంతాలకు కూడా ఇది అనుకూలమని సీఎం వివరించారు. మఖానా సాగు విస్తరణకు సాంకేతిక మార్గదర్శకత్వం, మార్కెటింగ్ మద్దతు అందించాలని కేంద్రాన్ని కోరారు.అలాగే, రసాయన ఎరువుల వినియోగాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ–సేంద్రియ వ్యవసాయ విధానాల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు సీఎం తెలిపారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గింపుతో పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఖర్చులు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న ప్రోత్సాహకాలు, ప్రోత్సాహ పథకాలను ఆంధ్రప్రదేశ్‌కు సమర్థంగా అందించాలని కోరారు.

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : రాబోయే 2026–27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌కు ముందు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రాధాన్యతలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు న్యూఢిల్లీలో ఆయా శాఖల మంత్రులతో కీలక సమావేశాలు నిర్వహించారు. సంక్షేమం,అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించేలా బడ్జెట్ రూపకల్పన పై ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో ఈ భేటీలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను పార్లమెంట్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి ప్రాధాన్యతలు, కేంద్ర సహాయం, కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఆర్థిక మద్దతు అంశాలను సీఎం ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలోని ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రం నుంచి బలమైన ఆర్థిక సహకారం అవసరమని సీఎం కోరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ. 79,280 కోట్లు అవసరమని, అందులో రెండో విడత నిధులను గ్రాంటు రూపంలో త్వరగా విడుదల చేయాలని కోరారు. ప్రస్తుతం రూ. 44,351 కోట్ల విలువైన పనులు జరుగుతుండగా, ఇంకా రూ. 26,000 కోట్లు కేటాయించాల్సి ఉందని వివరించారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టుల కోసం 'రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయం' పథకం కింద రూ. 10,054 కోట్ల అదనపు కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 11 న ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌కు (సుమారు రూ. 3.22 లక్షల కోట్లు) కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో రెవెన్యూ లోటు భర్తీ మరియు ఇతర ఆర్థిక తోడ్పాటు అందించాలని విన్నవించారు.

## సామాన్య భక్తులకు మొదటి ప్రాధాన్యత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మహ శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం సహా వివిధ శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ, వసతులు, ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలతో పాటు శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ వంటి ప్రధాన ఆలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి ఆనం సమగ్రంగా రివ్యూ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సలహాలు, సూచనలు చేశారు. మహ శివరాత్రి నాటికి అన్ని శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు, వసతులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచిం చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా, వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యచరణ అమలు చేయాలని దేవాదాయ శాఖ అధికా రులకు మంత్రి ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయాలకు వచ్చే భక్తులను అగౌరవపరిచేలా లేదా ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రోజురోజుకూ ఆలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, మహ శివ రాత్రి వంటి కీలక సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో దేవాదాయ శాఖ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. భక్తులకు గౌరవ మర్యాదల విషయం లో, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట విషయంలో రాజిపడే ప్రసక్తి లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు.

## మన మిత్ర వాట్సాప్ ప్లాట్‌ఫారంతో పేపర్‌లెస్ సేవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు వేగవంతమైన, పారదర్శకమైన మరియు పేపర్‌లెస్ సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన "మన మిత్ర" వాట్సాప్ ఆధారిత గవర్నెన్స్ ప్లాట్ ఫారంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మరింత సులభమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు తమ మొబైల్ ఫోన్ ద్వారా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో "ఎఱ" పంపి, ఉద్యానవన శాఖ ను ఎంపిక చేసుకొని సబ్సిడీ కోసం నమోదు, దరఖాస్తు స్థితి తెలుసుకోవడం, గ్రీవెన్స్ నమోదు మరియు నాన్–సబ్సిడీ చెల్లింపులు వంటి కీలక సేవలను ఇంటి నుంచే పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. హార్టికల్చర్ శాఖలో రైతులకు అందుతున్న సేవలు మరింత సులభతరంగా మారాయని, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ సిస్టమ్‌లు, సోలార్ పంపులు వంటి ఇరిగేషన్ పరికరాలను ఆన్లైన్‌లో బుక్ చేసుకునే సౌకర్యంతో పాటు నగదు చెల్లింపులు కూడా సురక్షితంగా ఇంటి నుంచే చేయగల అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.




### రంజాన్ మాసంలో....

## ముస్లిం ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి

- రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు
- ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అనుమతి
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిరంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

## ఎల్విన్ ఎనర్జీకి గ్లోబల్ గుర్తింపు...

- రెండు ప్రతిష్టాత్మక సోలార్ అవార్డులు !
- సోలార్ పరిశ్రమలో దూసుకుపోతున్న ఎల్విన్ ఎనర్జీ
- అంతర్జాతీయ స్థాయి ఈక్వీ మ్యాగజైన్, సోలార్ క్వార్టర్ అవార్డుల ప్రదానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలోని సోలార్ పరిశ్రమలో ఎల్విన్ ఎనర్జీ మరో ఘనమైన మైలురాయిని అందుకుంది. వేగంగా ఎదుగుతున్న సోలార్ ఎనర్జీ సంస్థగా పేరొందిన ఎల్విన్ ఎనర్జీకి, ప్రపంచ ప్రఖ్యాత సోలార్ రంగ పత్రికలు ఈక్వీ మ్యాగజైన్ మరియు సోలార్ క్వార్టర్ నుంచి రెండు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డులు లభించాయి. నాణ్యత, కస్టమర్ సంతృప్తి, వ్యాపార వృద్ధి అనే మూడు కీలక ప్రమాణాల్లోనూ అసాధారణ ప్రతిభ చూపిన సంస్థగా ఎల్విన్ ఎనర్జీ ఈ డబుల్ గుర్తింపును సొంతం చేసుకుంది. దేశంలోని వేగంగా ఎదుగుతున్న సోలార్ ఎనర్జీ సంస్థ ఎల్విన్ ఎనర్జీకి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు లభించింది. సోలార్ రంగానికి చెందిన ప్రముఖ గ్లోబల్ పబ్లికేషన్లు ఈక్వీ మ్యాగజైన్ మరియు సోలార్ క్వార్టర్ సంస్థకు రెండు కీలక అవార్డులను ప్రకటించాయి. ఈక్వీ మ్యాగజైన్ నుంచి హై గ్రోత్ అండ్ క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డు, సోలార్ క్వార్టర్ నుంచి సోలార్ ఈపీసీ కంపెనీ ఆఫ్ ది ఇయర్ అవార్డు ఎల్విన్ ఎనర్జీకి దక్కాయి. నాణ్యత ప్రమాణాలు, వినియోగదారుల సంతృప్తి, వ్యాపార విస్తరణ అనే మూడు కీలక అంశాల్లో అసాధారణ ప్రతిభ చూపినందుకు ఈ అవార్డులు అందించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీతో నిండిన సోలార్ రంగంలో ఈ మూడు ప్రమాణాల్లోనూ ఒకేసారి ముందంజలో నిలవడం అరుదైన విషయమని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ సందర్భంగా ఎల్విన్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ, నాణ్యమైన సోలార్ పరిష్కారాలను అందిస్తూ కస్టమర్ సంతృప్తిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న తమ ప్రయత్నాలకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలిచాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయి స్వతంత్ర సంస్థల నుంచి వచ్చిన ఈ గౌరవం, భారత సోలార్ రంగంలో ఎల్విన్ ఎనర్జీకి పెరుగుతున్న విశ్వసనీయతను చాటుతోందని పేర్కొన్నారు. కేవలం ఆరు నెలల క్రితమే సోలార్ రూఫ్‌టాప్ విభాగాన్ని ప్రారంభించిన ఎల్విన్ ఎనర్జీ, ఇప్పటికే 500 మంది ప్రత్యక్ష ఉద్యోగులను నియమించడంతో పాటు, వెయ్యి మందికిపైగా పరోక్ష ఉపాధి అవకాశాలను కల్పించింది. సంస్థ వేగవంతమైన విస్తరణకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌ను కేంద్రంగా చేసుకుని స్థిరమైన అభివృద్ధికి దోహదపడేలా సంస్థ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుంది. మార్చి 2028 నాటికి 10 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ అందించడం, 20 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు, 2 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడం, అలాగే రూ. 3,000 కోట్ల పెట్టుబడులు పెట్టడం సంస్థ లక్ష్యాలుగా ప్రకటించింది. సోలార్ పరిశ్రమలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన 30 ఏళ్ల ఉత్పత్తి వారంటీతో పాటు, పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకూ సేవలందించే విస్తృత సర్వీస్ నెట్‌వర్క్‌ను ఎల్విన్ ఎనర్జీ ఏర్పాటు చేస్తోంది. దీర్ఘకాలిక కస్టమర్ సంబంధాలే తమ బలమని సంస్థ పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సోలార్ రంగ పరిణామాలను విశ్లేషించే ఈక్వీ మ్యాగజైన్, సోలార్ క్వార్టర్ వంటి పబ్లికేషన్లు ఇచ్చే అవార్డులు, ఎల్విన్ ఎనర్జీ గ్లోబల్ స్థాయిలో సాధిస్తున్న పురోగతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈక్వీ మ్యాగజైన్ అందించిన హై గ్రోత్ ఒ క్వాలిటీ ఎక్సలెన్స్ అవార్డు ద్వారా ఎల్విన్ ఎనర్జీ తన ఆపరేషనల్ ఎక్సలెన్స్‌ను చాటుకోగా, సోలార్ క్వార్టర్ నుంచి లభించిన సోలార్ ఈపీసీకంపెనీ ఆఫ్ ది ఇయర్ అవార్డు సంస్థ సాంకేతిక నైపుణ్యం, ప్రాజెక్ట్ అమలు సామర్థ్యానికి ముద్ర వేసింది. తీవ్ర పోటీ ఉన్న సోలార్ ఈపీసీ రంగంలో ఈ రెండు అవార్డులు ఒకే సమయంలో దక్కడం సంస్థకు అరుదైన ఘనతగా నిలిచింది.

**ఆంధ్రప్రదేశ్ పై భారీ పెట్టుబడులు :** ఆంధ్రప్రదేశ్‌ను తమ ప్రధాన వృద్ధి కేంద్రంగా మలచుకోవాలనే లక్ష్యంతో ఎల్విన్ ఎనర్జీ దూకుడు ప్రణాళికను ప్రకటించింది. మార్చి 2028 నాటికి 10 లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ సరఫరా చేయడం, 20 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు, 2 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడం, అలాగే రూ. 3,000 కోట్ల పెట్టుబడులు రాష్ట్రంలో పెట్టడం సంస్థ లక్ష్యాలుగా వెల్లడించింది. ఈ ప్రణాళి కలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, గ్రీన్ ఎనర్జీ లక్ష్యాలకు గణనీయమైన తోడ్పాటును అందించనున్నాయి.

**కస్టమర్ సర్వీస్‌లో కొత్త ప్రమాణాలు :** సోలార్ పరిశ్రమలో అరుదైన 30 ఏళ్ల ఉత్పత్తి వారంటీని అందిస్తూ, ఎల్విన్ ఎనర్జీ కస్టమర్ సర్వీస్‌లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. పట్టణం నుంచి గ్రామ స్థాయి వరకు శిక్షణ పొందిన టెక్నీషియన్లతో విస్తృత సేవా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, ప్రాజెక్ట్ అమలు తర్వాత కూడా వినియోగదారులకు నిరంతర మద్దతు అందించడమే సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

**గ్లోబల్ గుర్తింపుతో బ్రాండ్ బలోపేతం :** ప్రపంచవ్యాప్తంగా సోలార్ రంగంపై లోతైన అధ్యయనం చేసే ఈక్వీ మ్యాగజైన్, సోలార్ క్వార్టర్ వంటి పబ్లికేషన్ల అవార్డులు, ఎల్విన్ ఎనర్జీ బ్రాండ్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత బలం చేకూర్చినట్లు పరిశ్రమ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ గుర్తింపులు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడంతో పాటు, రాబోయే రోజుల్లో సంస్థ విస్తరణకు కీలకంగా మారనున్నాయి.

### అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రత : స్పీకర్ అయ్యన్న



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుధవారం నుండి మొదలయ్యే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సజావుగా సాగేందుకు కట్టుదిట్టమైన బద్రతా ఏర్పాట్లు చేయాలని శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపధ్యంలో మంగళవారం అసెంబ్లీలో పోలీస్ అధికారులతో శాంతి, భద్రతల ఏర్పాట్లపై పోలీస్ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రశాంత వాతావరణంలో బడ్జెట్ సమావేశాలు కొనసాగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తను ఆదేశించారు. సభ్యులు బస చేసే ప్రాంతాలు మొదలు సమావేశాలకు వారు హాజరు అయ్యేంత వరకూ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, వారి రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నా రు. అంతేగాక అసెంబ్లీకి వచ్చే అన్ని మార్గాల్లో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎటువంటి ఏమరపాటు లేకుండా ఎంతో అప్రమత్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది బందో బస్తు విధులను నిర్వహించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీస్ అధికారులకు సూచించారు. ఈసమావేశంలో ఉప సభాపతి కె. రఘురామ కృష్ణ రాజు, డిజిపి హరీశ్ కుమార్ గుప్త, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అధికారులకు సీఎం చంద్రబాబు వార్నింగ్

### నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు.. క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందే!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రగతిలో ఏ ఒక్క వ్యక్తి అసమర్థత లేదా నిర్లక్ష్యం వల్ల అడ్డంకులు ఎదురుకావడానికి వీల్లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు మరియు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాలనా యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి ప్రభుత్వ నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులు నెలలో కనీసం రెండు రోజులు తమ శాఖల పనితీరును పరిశీలించడానికి ఫీల్డ్ విజిట్స్ చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు కేవలం సలహాలకు పరిమితం కాకుండా, స్వయంగా బాధ్యత తీసుకుని పని చేసి చూపించాలని కర్తవ్యబోధ చేశారు.

**జూన్ నాటికి 'ఫ్యామిలీ కార్డులు'.. మార్చికి కొత్త పాలసీ**

రాష్ట్రంలో జనాభా నిర్వహణకు సంబంధించి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' ని మార్చి నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, 'ఫ్యామిలీ కార్డ్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జూన్ నాటికి అర్హులైన ప్రతి కుటుంబానికి సమగ్రమైన ఫ్యామిలీ కార్డులను జారీ చేయాలని డెడ్‌లైన్ విధించారు.

**విద్యార్థుల భద్రతపై కఠిన హెచ్చరిక**

హాస్టళ్లలో కలుషిత నీరు లేదా ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురైతే, అందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లు మరియు ఇన్చార్జ్ మంత్రులదే బాధ్యత అని సీఎం హెచ్చరించారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి రాకూడదని ఆదేశించారు.

**ఆర్థిక క్రమశిక్షణ – వృద్ధి రేటు**

తలసరి ఆదాయం: ప్రతి ఐదేళ్లకు రాష్ట్ర జీఎస్‌డిపి మరియు ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

విద్యుత్ ఆదా: భూగర్భ జలాలు పెంచడం ద్వారా వ్యవసాయ విద్యుత్ ఖర్చును తగ్గించవచ్చని, ఒక మీటర్ గ్రౌండ్ వాటర్ పెరిగితే ఏడాదికి రూ. 600 కోట్ల మేర ఆదా అవుతుందని గణాంకాలతో వివరించారు.

**భూముల సమస్యలు:** గత ప్రభుత్వ హయాంలో 22 కింద జరిగిన భూ అక్రమాలను వెలికితీసి, బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**'స్వయం' బ్రాండ్ ఆవిష్కరణ**

మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే ఉద్దేశంతో 'స్వయం' అనే బ్రాండ్‌ను ప్రభుత్వం రూపొందించిందని, దీని ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. వ్యాపారులను వేధించకుండా పన్నులు వసూలు చేయాలని, అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం రాకుండా చూడాలని అధికారులకు సూచిస్తూ ముఖ్యమంత్రి సమావేశాన్ని ముగించారు



# మరో ఇద్దరు అనాథ చిన్నారులకు పవన్ కళ్యాణ్ ఆసరా

- ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు
- జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్న ఉప ముఖ్యమంత్రి
- ఇల్లు మంజూరుకు ఆదేశం.. చదువుల బాధ్యత జిల్లా కలెక్టర్‌కు అప్పగింత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఈ ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారు పవన్ కళ్యాణ్ కి తమ దుస్థితిని వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన కళ్యాణ్ ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున... ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు అప్పగించారు.

# ప్రజలిచ్చిన తీర్పును అవమానిస్తారా?

- అరాచక ప్రవర్తనకే వైసీపీ అలవాటు పడింది
- 151 నుంచి 11కి పడిపోవడమే వైసీపీ పాలనపై ప్రజల తీర్పు
- 22-ఏను ఆయుధంగా మార్చి రైతులను వైసీపీ ఇబ్బంది పెట్టింది
- ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీలో జరిగే చర్చలకు దూరంగా ఉండటం అంటే ప్రజలిచ్చిన అధికారాన్ని అవమానించినట్లే అని ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ.. రేపటి నుంచి 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, శాసనసభ సభ్యుల విధులు, బాధ్యతలు గుర్తు చేయాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరం. శాసన వ్యవస్థను గౌరవించడం, సభలో ప్రజా సమస్యలు ప్రస్తావించడం, రాష్ట్ర అభివృద్ధిపై జరిగే చర్చల్లో పాల్గొనడం, చట్టాల రూపకల్పనలో సలహాలు సూచనలు ఇవ్వడం.. ఇవన్నీ ఒక శాసన సభ్యుడికి ఉన్న ప్రాథమిక బాధ్యతలు. కానీ వైసీపీ శాసనసభా పక్షం గత నాలుగు సమావేశాలకు దుమ్మా కొట్టడం ద్వారా ఆ బాధ్యతలను పూర్తిగా విస్మరించింది. లిసభకు రాకుండా అరాచక ప్రవర్తన – ఇది ఎమ్మెల్యేలకు తగునా? లి గవర్నర్ ప్రసంగం రోజున మొక్కుబడిగా రావడం, పేపర్లు చించేయడం, విసిరికొట్టడం, సభ నుంచి వెళ్లిపోవడం – ఇదే వైసీపీ శాసన సభ్యుల తీరు. వేలాది మంది ఆశలతో ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు చేయాల్సిన పని ఇదేనా అని వైసీపీ ఎమ్మెల్యేలను, శాసనసభా పక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. 19 నెలలుగా చట్టసభ సభ్యులుగా మీ ప్రాథమిక బాధ్యతను నిర్వర్తించారా? చేయకపోతే శాసనసభ సభ్యులుగా కొనసాగేందుకు మీకు నైతిక అర్హత ఉందా?

**నియోజకవర్గ సమస్యలపై నోరు మెదపని ఎమ్మెల్యేలు**

తమ నియోజకవర్గ సమస్యలను ఏనాడూ సభలో ప్రస్తావించని ఎమ్మెల్యేలు, చట్టాల రూపకల్పనపై ఒక్కసారి కూడా నిర్మాణాత్మక చర్చ చేయని శాసన సభ్యులు, శాసనసభ సభ్యులుగా వ్యవహరించడం ఎంతవరకు నైతికమో వైసీపీ నేతలు ఆలోచించాలి. శాసనసభ పట్ల గౌరవం ఉంటే, శాసన వ్యవస్థపై నమ్మకం ఉంటే, కనీసం ఇప్పుడైనా సభకు వచ్చి చర్చల్లో పాల్గొనాలి.

**ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వేదిక సిద్ధంగా ఉంది**

చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, ఏ అంశంపైనైనా చర్చించడానికి, ఏ ప్రశ్నకైనా సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. సహేతుకమైన విమర్శలు, నిర్మాణాత్మక ఆరోపణలు చేస్తే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం వెనుకాడదు. కానీ సభకు రాకుండా సంతకాలు పెట్టి వెళ్లిపోవడం, శాసనసభను అవమానించడం వైసీపీ అలవాటుగా మారింది.

**ప్రజలు ఎందుకు 151 నుంచి 11కి పరిమితం చేశారు?**

ఐదేళ్ల వైసీపీ అరాచక పాలన, విధ్వంసకర విధానాలు, వ్యవస్థల భ్రష్టుపట్టింపు, రాష్ట్ర అభివృద్ధి నాశనం చేశారు.. ఇవన్నీ చూసిన ప్రజలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై నమ్మకం ఉంచి కూటమికి 164 సీట్లు ఇచ్చారు. 151 నుంచి 11కి పడిపోయిన వైసీపీ ఇప్పటికైనా తన ఘోర పరాజయానికి కారణాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలి.

**బడ్జెట్ సమావేశాలకు దూరం – ప్రజా హక్కుల కాలదన్నడం**

బడ్జెట్ సమావేశాలు అత్యంత కీలకమైనవి. శాఖల కేటాయింపులపై నచ్చకపోతే కట్ మోషన్లు పెట్టే అవకాశం ఉంటుంది. ప్రజా సమస్యలను సభలో లేవనెత్తే మహత్తరమైన అవకాశం ఉంటుంది. కానీ ఈ అవకాశాలన్నింటినీ కాలదన్నుకుంటూ, నిరంకుశ ఆలోచనలతో సభకు రాకుండా ఉండటం ప్రజలకు అసహనాన్ని కలిగిస్తోంది.

**భూవివాదాల రాజకీయం – 22ను ఆయుధంగా వాడిన వైసీపీ**

వైసీపీ పాలనలో భూవివాదాలు విపరీతంగా పెరిగాయి. నచ్చితే ఫ్రీ హోల్డ్, నచ్చకపోతే 22 – ఇదే వైసీపీ విధానం. తాడేపల్లి--ఉండవెల్లిలో స్వయాన జగన్ తన హెలీప్యాడ్ కోసం ఒక రైతుకు చెందిన 10 ఎకరాల భూమిని 22–యాలో చేర్చి ఇబ్బంది పెట్టిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదు. ఐదేళ్లలో 13.59 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేయగా, అందులో 5.74 లక్షల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని, 8,462 అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు రెవెన్యూ శాఖే తేల్చింది.

**భయంతోనే సభకు రాకుండా వైసీపీ నాయకులు**

భూములను వివాదాస్పదం చేసి, రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టుపట్టించి, అవినీతిమయమైన పాలన సాగించిన కారణంగానే జగన్మోహన్ రెడ్డి ఈరోజు శాసనసభలో మాట్లాడేందుకు భయపడుతున్నారు.

అందుకే సభకు ముఖం చాటేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి, శాసన వ్యవస్థకు తీవ్ర అవమానం.

**శాసనసభ హుందాతనం కాపాడా**

ఇప్పటికే 19 నెలలు గడిచాయి. 16వ శాసనసభ ఐదవ సమావేశాలు ప్రారంభమవుతున్నాయి.

ఇప్పటికైనా వైసీపీ బుద్ధి మార్చుకొని శాసనసభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి, చట్టాల రూపకల్పనలో భాగస్వాములు కావాలి. శాసనసభ హుందాతనాన్ని పెంచే విధంగా వ్యవహరించాలి. రేపటి నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ సభ్యులందరూ పాల్గొనాలని కాల్వ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# ఏపీకి మూడు హై స్పీడ్ రైల్ కారిడార్ల మంజూరు

- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపిన సీఎం చంద్రబాబు
- రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు నడపాలని విజ్ఞాపన



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సాయంత్రం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమవుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అశ్విని వైష్ణవ్‌ను కూడా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–చెన్నై, చెన్నై–బెంగళూరు హై స్పీడ్ రైల్ కారిడార్ల గురించి ప్రస్తావించారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు నడపాలని విజ్ఞాపన పత్రం సమర్పించారు. బెంగళూరు–చెన్నై హై స్పీడ్ రైల్ కారిడారును తిరుపతిని కనెక్ట్ చేసేలా చూడాలని కోరారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని రిక్వెస్ట్ చేశారు. తాడిపత్రి నుంచి ముంబై జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలని అడిగారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఉత్తర– దక్షిణ భారత్ కలిపేలా ఇటార్సీ– విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలని అడిగారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్– చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ ఫ్రైట్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. రాయలసీమ సహా గిరిజన ప్రాంతాలను కనెక్ట్ చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. విశాఖ–విజయవాడల మధ్య హైస్పీడ్, విజయవాడ–కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి–చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు.



హైదరాబాద్– శ్రీశైలం– మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైల పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మీదుగా విజయవాడ–బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శివరాత్రి ప్రత్యేక బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఈ నెల 15వ తేదీ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు భారీ ఊరటనిచ్చింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రాలకు నడిపే ప్రత్యేక బస్సులలో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్త్రీ శక్తి' (ఉచిత బస్సు ప్రయాణం) పథకాన్ని సాధారణ సర్వీసులతో పాటు, శివరాత్రి రద్దీ దృష్ట్యా నడిపే ప్రత్యేక సర్వీసులకు కూడా వర్తింపజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ నడుపుతున్న ప్రత్యేక బస్సు సర్వీసులలో కూడా ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఈ నెల 15న మహాశివరాత్రి పండగ సందర్భంగా ప్రత్యేకంగా నడుపుతున్న స్పెషల్ బస్సుల్లో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేయబడుతుంది అని పేర్కొంది. గత ఏడాదితో పోలిస్తే, ఈసారి అదనంగా 70 బస్సులు నడుపుతున్నామని ప్రకటించింది. మొత్తం 618 ప్రత్యేక బస్సులు భక్తుల కోసం అందుబాటులో ఉంచినట్లు స్పష్టం చేసింది. మహాశివరాత్రి సందర్భంగా 2000 మంది సిబ్బందితో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొంది. నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, అద్దంకి, చీరాల డిపోల నుంచి ఈ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు పేర్కొంది. ప్రయాణికుల సౌకర్యార్థం పెట్లూరివారిపాలెం వద్ద ప్రత్యేకంగా ఆర్టీసీ క్యాంపు కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఏపీఎస్ఆర్టీసీ పేర్కొంది. మరోవైపు శ్రీశైలంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం కూడా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. కర్నూలు జిల్లాలోని ఐదు డిపోల నుంచి శ్రీశైలానికి ప్రత్యేక బస్సులు నడుపుతుంది. కర్నూలు నుంచి శ్రీశైల క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయి. కర్నూలు నుంచి శ్రీశైలానికి బస్సులు నడుపుతామని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల ద్వారా భక్తుల సౌకర్యం కోసం ఎప్పటికప్పుడు బస్సులు బయలుదేరి వెళ్లేలా ప్లాన్ చేశారు. మరోవైపు కర్నూలు బస్టాండ్‌లో భక్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమే కాకుండా పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా మంచినీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తోంది. కర్నూలు నుంచి వెంకటాపురం వరకు బస్సులో ప్రయాణించి....అక్కడి నుంచి అటవీ మార్గంలో పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే భక్తులకు కూడా ఈ సర్వీసులు అందుబాటులో ఉంచింది. మొత్తం మీద మహాశివరాత్రికి శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తులకు ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేసింది.





**Keertana** | **కీర్తన ఫిన్సర్వ్ లిమిటెడ్ - ఆక్షన్ నోటీసు**

కింద పేర్కొన్న రుణాలు సంబంధిత బ్రాంచ్‌లలో తీసుకోబడినవి. రుణగ్రహీతలు ఇప్పటికే వేలం నోటీసు అందుకున్నప్పటికీ గడువు తేదీలోపు రుణాన్ని తిరిగి చెల్లించలేదు. అందువల్ల, ఈ రుణాలకు సంభందించిన నగలు మొదట 2026 ఫిబ్రవరి 11న రుణం తీసుకున్న ఆయా బ్రాంచ్‌లలో వేలం వేయనున్నారు. ఏదైనా కారణంగా ఈ తేదీన వేలం జరగకపోతే, 2026 ఫిబ్రవరి 12న సంబంధిత బ్రాంచ్‌కు చెందిన జిల్లా ప్రధానకేంద్రంలో ఉన్న కీర్తనా బ్రాంచ్లో వేలం నిర్వహించబడుతుంది., 2026 ఫిబ్రవరి 13నకీర్తనబ్రాంచ్, కృష్ణలంక వద్ద తుది వేలం నిర్వహించబడుతుంది. ఈ నోటీసుని అధికారిక సమాచారంగా పరిగణించవలెను. వేలానికి సంభందించి ఇది తుది సమాచారం. తుది వేలం చిరునామా: కీర్తన బ్రాంచ్, కృష్ణలంక, డోర్నం: 41-1/12-2, హోటల్ లజీజ్ భవనం, ఎం హోటల్ దగ్గర, నేహ్రూనగర్, కృష్ణలంక, ఆంధ్రప్రదేశ్ - 520013.

Proddatur_KL:KL1517100,KL1524717,KL1567340Anantapur-2_KL:KL1598429,KL1598452ObulaDevaraCheruvu_KL:KL1612544Kandukur_KL:KL1674054,KL1595909 AjitSinghNagar_KL: KL1765860Srungavarapukota_KL:KL1580839Prathipadu(EG)_KL:KL1751718Kalyanadurgam_KL:KL1600270Mummadivaram_KL:KL1701942PatnamBazar_KL:KL1782370Anakapalli_KL:KL1502000Rayadurgam_KL:KL1748666Bhimadole_KL:KL1749362Ghatkesar_KL:KL1797595Kothapeta_KL:KL1507602Chittoor_KL:KL1502530Guntakal_KL:KL1571888Kurnool_KL:KL1725042Nellore_KL:KL1509513Kadiri_KL:KL1525948




### రంజాన్ మాసంలో....

## ముస్లిం ఉద్యోగులకు గంట ముందస్తు అనుమతి

- రంజాన్ రోజుల్లో ప్రార్థనల కోసం వెసులుబాటు
- ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వ తేదీ వరకు అనుమతి
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మైనారిటీ మంత్రి ఫరూక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిరంజాన్ పవిత్ర మాసంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు/పాఠశాలలలో పనిచేసే ముస్లిం ఉద్యోగులందరూ సాయంత్రం పనివేళల ముగింపు కంటే ఒక గంట సమయం ముందుగానే ప్రార్థనల నిమిత్తం బయటకు వెళ్లేందుకు అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహించే ముస్లిం ఉద్యోగులందరికీ ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖల విభాగ అధిపతులకు, జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు అనుగుణంగా మార్గదర్శకాలు అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, రంజాన్ మాసంలో ఒక గంట ముందుగా ప్రభుత్వ శాఖల్లో పని చేసే ముస్లిం ఉద్యోగులు మతపరమైన ఆచారాలు నిర్వహించుకోవడానికి బయటకు వెళ్లేందుకు అనుమతించే నిర్ణయం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# అధికారులకు సీఎం చంద్రబాబు వార్నింగ్

### నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు.. క్షేత్రస్థాయిలోకి వెళ్లాల్సిందే!

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రగతిలో ఏ ఒక్క వ్యక్తి అసమర్థత లేదా నిర్లక్ష్యం వల్ల అడ్డంకులు ఎదురుకావడానికి వీల్లేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులు మరియు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాలనా యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి ప్రభుత్వ నిర్ణయాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలని సీఎం ఆదేశించారు. మంత్రులు, ఉన్నతాధికారులు నెలలో కనీసం రెండు రోజులు తమ శాఖల పనితీరును పరిశీలించడానికి ఫీల్డ్ విజిట్స్ చేయాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు కేవలం సలహాలకు పరిమితం కాకుండా, స్వయంగా బాధ్యత తీసుకుని పని చేసి చూపించాలని కర్తవ్యబోధ చేశారు.

**జూన్ నాటికి 'ఫ్యామిలీ కార్డులు'.. మార్చికి కొత్త పాలసీ**

రాష్ట్రంలో జనాభా నిర్వహణకు సంబంధించి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ' ని మార్చి నాటికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, 'ఫ్యామిలీ కార్డ్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జూన్ నాటికి అర్హులైన ప్రతి కుటుంబానికి సమగ్రమైన ఫ్యామిలీ కార్డులను జారీ చేయాలని డెడ్‌లైన్ విధించారు.

**విద్యార్థుల భద్రతపై కఠిన హెచ్చరిక**

హాస్టళ్లలో కలుషిత నీరు లేదా ఆహారం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురైతే, అందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లు మరియు ఇన్ఛార్జ్ మంత్రులదే బాధ్యత అని సీఎం హెచ్చరించారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచేలా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యార్థులు ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి రాకూడదని ఆదేశించారు.

**ఆర్థిక క్రమశిక్షణ – వృద్ధి రేటు**

తలసరి ఆదాయం: ప్రతి ఐదేళ్లకు రాష్ట్ర జీఎస్‌డిపి మరియు ప్రజల తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు ఉండాలన్నారు.

విద్యుత్ ఆదా: భూగర్భ జలాలు పెంచడం ద్వారా వ్యవసాయ విద్యుత్ ఖర్చును తగ్గించవచ్చని, ఒక మీటర్ గ్రౌండ్ వాటర్ పెరిగితే ఏడాదికి రూ. 600 కోట్ల మేర ఆదా అవుతుందని గణాంకాలతో వివరించారు.

**భూముల సమస్యలు:** గత ప్రభుత్వ హయాంలో 22 కింద జరిగిన భూ అక్రమాలను వెలికితీసి, బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.



**'స్వయం' బ్రాండ్ ఆవిష్కరణ**

మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించే ఉద్దేశంతో 'స్వయం' అనే బ్రాండ్‌ను ప్రభుత్వం రూపొందించిందని, దీని ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు.వ్యాపారులను వేధించకుండా పన్నులు వసూలు చేయాలని, అదే సమయంలో ప్రభుత్వ ఖజానాకు నష్టం రాకుండా చూడాలని అధికారులకు సూచిస్తూ ముఖ్యమంత్రి సమావేశాన్ని ముగించారు

# మరో ఇద్దరు అనాథ చిన్నారులకు పవన్ కళ్యాణ్ ఆసరా

- ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు
- జీతం నుంచి ప్రతి నెలా రూ. 5 వేలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్న ఉప ముఖ్యమంత్రి
- ఇల్లు మంజూరుకు ఆదేశం.. చదువుల బాధ్యత జిల్లా కలెక్టర్‌కు అప్పగింత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.

పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఈ ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారు పవన్ కళ్యాణ్ కి తమ దుస్థితిని వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన కళ్యాణ్ ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున... ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు అప్పగించారు.


## Keertana | కీర్తన ఫిన్సర్వ్ లిమిటెడ్ - ఆక్షన్ నోటీసు

కింద పేర్కొన్న రుణాలు సంబంధిత బ్రాంచ్‌లలో తీసుకోబడినవి. రుణగ్రహీతలు ఇప్పటికే వేలం నోటీసు అందుకున్నప్పటికీ గడువు తేదీలోపు రుణాన్ని తిరిగి చెల్లించలేదు. అందువల్ల, ఈ రుణాలకు సంభందించిన నగలు మొదట 2026 ఫిబ్రవరి 11న రుణం తీసుకున్న ఆయా బ్రాంచ్‌లలో వేలం వేయనున్నారు. ఏదైనా కారణంగా ఈ తేదీన వేలం జరగకపోతే, 2026 ఫిబ్రవరి 12న సంబంధిత బ్రాంచ్‌కు చెందిన జిల్లా ప్రధానకేంద్రంలో ఉన్న కీర్తనా బ్రాంచ్లో వేలం నిర్వహించబడుతుంది., 2026 ఫిబ్రవరి 13నకీర్తనబ్రాంచ్, కృష్ణలంక వద్ద తుది వేలం నిర్వహించబడుతుంది. ఈ నోటీసుని అధికారిక సమాచారంగా పరిగణించవలెను. వేలానికి సంభందించి ఇది తుది సమాచారం. తుది వేలం చిరునామా: కీర్తన బ్రాంచ్, కృష్ణలంక, డోర్నం: 41-1/12-2, హోటల్ లజీజ్ భవనం, ఎం హోటల్ దగ్గర, నేహ్రూనగర్, కృష్ణలంక, ఆంధ్రప్రదేశ్ - 520013.

Proddatur_KL:KL1517100,KL1524717,KL1567340Anantapur-2_KL:KL1598429,KL1598452ObulaDevaraCheruvu_KL:KL1612544Kandukur_KL:KL1674054,KL1595909 AjitSinghNagar_KL: KL1765860Srungavarapukota_KL:KL1580839Prathipadu(EG)_KL:KL1751718Kalyanadurgam_KL:KL1600270Mummadivaram_KL:KL1701942PatnamBazar_KL:KL1782370Anakapalli_KL:KL1502000Rayadurgam_KL:KL1748666Bhimadole_KL:KL1749362Ghatkesar_KL:KL1797595Kothapeta_KL:KL1507602Chittoor_KL:KL1502530Guntakal_KL:KL1571888Kurnool_KL:KL1725042Nellore_KL:KL1509513Kadiri_KL:KL1525948



## AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660000175951, గున్నం మాధవి | 25-Jun-24 14,94,569/- 20-జూన్-24 నాటికి పద్నాలుగు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు ఉప జిల్లా, వింజమూరు మండలం వింజమూరు పంచాయతీ వింజమూరు గ్రామం కొత్తూరు ప్రాంతం డోర్ నెం. 7/55 సమీపంలోని 7వ బ్లాక్, వింజమూరు గ్రామ సర్వే నెం. 775/1 విస్తీర్ణంలో 25 అంకణాలు 69 చదరపు అడుగులు లేదా 27.66 చదరపు గజాలు లేదా 173.66 చదరపు మీటర్ల ఖాళీ స్థలం సరిహద్దులుగా ఉంది మరియు ఆ స్థలంలో నిర్మించిన RCC భవనం అసెస్‌మెంట్ నెం. 5511 గ్రౌండ్ ఫ్లోర్ 18.6 అడుగులు X 40 అడుగులు 740 చదరపు అడుగులు మరియు మొదటి అంతస్తు 18.6 అడుగులు ‹ 40 అడుగులు 740 చదరపు అడుగులు కొలిచి నిర్మించబడింది. మొత్తం 1480 చదరపు అడుగులు. RCC భవనం పూర్తిగా ఉన్న భవనం మరియు విద్యుత్ సేవ నంబర్ 4460 విద్యుత్ మీటర్ వైరింగ్ తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు వెంటిలేషన్‌లు ఫ్లోర్ రూఫ్ కామన్ వే హక్కులు అన్ని సౌకర్య హక్కులు మొదలైనవి, మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం., తూర్పు: తిప్పిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఇల్లు, పశ్చిమం: వీరడిమ్ము శ్రీనివాసులు రెడ్డి ఇల్లు, ఉత్తరం: శాన్ ఇవరపు వెంకటస్వామి మరియు యల్లాల పద్మ ఇళ్ళు, దక్షిణం: కృష్ణారెడ్డి స్థలం మరియు 12 అడుగుల వెడల్పు గల రహదారి ప్రధాన రహదారికి దారితీస్తుంది. | | |
| (Loan A/C No.) 23660000542989, గిల్లపల్లి పెంచలమ్మ, గొల్లపల్లి రవి రాజు | 08-Jul-25 8,47,678/- 08-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల నలభై ఏడు వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా వింజమూరు సబ్ రిజిస్ట్రేషన్ నల్లగొండ్ల జిపి ఏరియా నల్లగొండ్ల గ్రామం ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నెం 345 లో సర్వే నెం 339 స్థలంలో 29 అంకణం 3 చదరపు అడుగులు లేదా 232.33 చదరపు గజాలు లేదా 194.28 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఉపకరణాలతో కలిపి, తూర్పు: కాళి బీటా, పడమర: ప్రభుత్వ భూమి, ఉత్తరం: వి ఓబయ్య ఇల్లు మరియు భూమి, దక్షిణం: సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660001137006, శ్రీనివాసులు రూపినేని, రూపినేని కృష్ణవేణి | 01-Jul-25 8,77,585/- 30-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా వింజమూరు సబ్ రిజిస్ట్రార్ నల్లగొండ్ల గ్రామ పంచాయతీ నల్లగొండ్ల గ్రామ సైట్ నం. 339 అసెస్‌మెంట్ నెం. 119 ఇల్లు మరియు స్థల సరిహద్దు 6 అంకణం 64 చదరపు అడుగులు లేదా 55.11 చదరపు గజాలు లేదా 46.08 చదరపు మీటర్ల స్థలం మరియు దానిలో నిర్మించిన RCC ఇల్లు 324 చదరపు అడుగులు లేదా 30.105 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం. 3231410000009 మొదలైనవి, తూర్పు: ఆర్ వెంకట సుబ్బయ్య ఇల్లు, పడమర: ఆర్ వెంకటయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: శ్రీనివాసులు ఇల్లు | | |
| (Loan A/C No.) 23660000073541, రమణరెడ్డి భూమిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ భూమిరెడ్డి | 06-Aug-25 9,03,442/- 05-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల మూడు వేల నాలుగు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా వింజమూరు ఉప జిల్లా నల్లగొండ గ్రామం పంచాయతీ ప్రాంతం నల్లగొండ గ్రామం సర్వే నం 339 అసెస్‌మెంట్ నం 451 లో హెచ్ డి నం 51 ఆర్‌సిసి తూర్పు నుండి పడమర వరకు సరిహద్దులో ఉన్న ఇల్లు 38 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 34 అడుగులు 17 అంకణం లేదా 143.55 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఇల్లు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి Hsc నం 323141000477 మొదలైనవి చూడండి, తూర్పు: వేలుతుర్ల రమణమ్మ ఇల్లు మరియు పెసల్ల కొండ రెడ్డి ఇల్లు, పశ్చిమం: బూమి రెడ్డి ఇల్లు సుబ్బారెడ్డి, ఉత్తరం: ప్రధాన రహదారి, దక్షిణం: పోలు అంకి రెడ్డి ఇల్లు | | |
| (Loan A/C No.) 23660000579159, గడ్డం చెన్నమ్మ, గడ్డం మాధవ రావు | 21-Jan-25 9,78,888/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి యొక్క మొత్తం ముక్క మరియు పార్శిల్ సంఖ్య: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - వింజమూరు ఉప జిల్లా-వింజమూరు మండలం - వింజమూరు పంచాయతీ వింజమూరు గ్రామం - వార్డ్ నెం.12 - బి.సి.0010ని ప్రాంతం - ఆర్.సి.సి. సర్వే నెం.244/2లోని ఎసి.3.77 సెంట్ల భూమిలో 15 అంకనాలు లేదా 120 చ.గజాలు లేదా 10035 చ.మీటర్ల విస్తీర్ణంలో హెచ్.డి.నెం.12/44లో ఉన్న ఇల్లు - సరిహద్దు: 15 అంకణాలు లేదా 120 చదరపు గజాల స్థలంలో నిర్మించబడింది. నిర్మాణాలు మరియు అమరికలు మొదలైన వాటితో కూడిన ఇల్లు, తూర్పు: వి.లక్ష్మమ్మ ఇల్లు, పశ్చిమం: ఎ.రమణమ్మ స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఎ.వెంకటమ్మ స్థలం | | |
| (Loan A/C No.) 23660000975533, దియ్యల సల్మాన్, దియ్యల ప్రభావతి | 08-Jul-25 5,39,056/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల యాభై ఆరు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్ట శ్రీరాములు నెల్లూరు జిల్లా- ఉదయగిరి- సబ్-రిజిస్ట్రేషన్ - దూతలూరు మండలం- వెంకటంపేట గ్రామం & గ్రామం - ఆర్.సి.సి. ఇంటి మొత్తం భాగం మరియు పార్శిల్ సర్వే నంబర్ 158లోని అసెస్‌మెంట్ నంబర్ 1701 చూడండి - సరిహద్దులు: 7 అంకణం లేదా 56 చదరపు గజాలు లేదా 46.83 చదరపు మీటర్ల స్థలం, దానిలో నిర్మించబడిన ఆర్.సి.సి. ఇల్లు, నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి 336 చదరపు అడుగులు, తూర్పు: ఖాళీగా ఉన్న డి. పుల్లయ్య స్థలం, పశ్చిమం: బి. పుల్లయ్య ఇల్లు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: డి. పెద్ద పెంచలయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001900269, చల్లా లక్ష్మీ, చల్లా చలపతి | 27-Mar-25 10,47,298/- 26-మార్చి-25 నాటికి పది లక్షల నలభై ఏడు వేల రెండు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూర్ ఉప జిల్లా వింజమూరు మండలం చంద్రపాడియా గ్రామం సర్వే నెం. 130 ప్రధాన రహదారి విస్తీర్ణం 40 అంకణం లేదా 320 చదరపు గజాల స్థలం ప్రకటన 320 చదరపు గజాల స్థలం దానిలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి ఇల్లు 972 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి విద్యుత్ సేవ నెం. 323143000745 మొదలైనవి, తూర్పు: ఖాళీ స్థలం వి రమణమ్మ, పడమర: ఎం పద్మ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఖాళీ స్థలం జి వెంకట సుబ్బయ్య | | |
| (Loan A/C No.) 23660001582595, చల్లా శ్రీను, చల్లా పద్మ | 08-Jul-25 5,82,504/- 08-జూలై-25 నాటికి ఐదు లక్షల ఎనభై రెండు వేల ఐదు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు సబ్ రిజిస్ట్రేషన్ వింజమూరు మండలం సంకవరం జిపి సంకవరం మజార వెంకటాద్రిపాలెం గ్రామం ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నెం 183 సర్వే నెం 259 లో 29 అంకణం 15 చదరపు అడుగులు లేదా 233.74 చదరపు గజాలు లేదా 195.46 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి ఇల్లు నిర్మాణాలు మరియు ఉపకరణాలతో సహా 349.239 చదరపు అడుగులు, తూర్పు: 0 యానాదయ్య ఇల్లు, పశ్చిమం: యు ఏడుకొండలు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సి శ్రీను స్థలం | | |
| (Loan A/C No.) 23660001874246, గొల్లపల్లి లక్ష్మయ్య, గొల్లపల్లి నరసమ్మ | 27-Aug-25 9,94,283/- 26-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల తొంబై నాలుగు వేల రెండు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - ఉదయగిరి ఉప జిల్లా - దుత్తలూరు మండలం - దుత్తలూరు గ్రామ పంచాయతీ - దుత్తలూరు A.A. కాలనీ ప్రాంతం - సర్వే నం. 1278 - R.C.C. ఇల్లు మరియు ఖాళీ స్థలం - సరిహద్దులు: 22.99 అంకణం లేదా 183.92 చదరపు గజాలు లేదా 154.49 చదరపు మీటర్ల ఖాళీ స్థలం మరియు ఇది 753.2 చదరపు అడుగుల R.C.C. ఇంటి నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3421301000885, అసెస్‌మెంట్ నం. 388 మొదలైనవి, తూర్పు: రోడ్డు, పడమర: వై.వెంకటరమణయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జి.రమణయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 23660001872820, కొంబం రవింద్ర రెడ్డి, రామిరెడ్డి సుప్రియ | 06-Aug-25 9,76,577/- 26-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - ఉదయగిరి ఉప జిల్లా - దుత్తలూరు మండలం - దుత్తలూరు గ్రామ పంచాయతీ - దుత్తలూరు A.A. కాలనీ ప్రాంతం - సర్వే నం. 1278 - R.C.C. ఇల్లు మరియు ఖాళీ స్థలం - సరిహద్దులు: 22.99 అంకణం లేదా 183.92 చదరపు గజాలు లేదా 154.49 చదరపు మీటర్ల ఖాళీ స్థలం మరియు ఇది 753.2 చదరపు అడుగుల R.C.C. ఇంటి నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నం. 3421301000885, అసెస్‌మెంట్ నం. 388 మొదలైనవి, తూర్పు: రోడ్డు, పడమర: వై.వెంకటరమణయ్య ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జి.రమణయ్య ఇల్లు | | |
| (Loan A/C No.) 23630000089351, ఈటె మహేష్, ఈటె మానస | 31-Dec-24 15,80,965/- 12-డిసెంబర్-24 నాటికి పదిహేను లక్షల ఎనభై వేల తొమ్మిది వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** SPSR నెల్లూరు జిల్లా వింజమూరు ఉప జిల్లా వింజమూరు మండలం వింజమూరు పంచాయతీ వింజమూరు గ్రామం 9వ బ్లాక్ యెర్రబల్లెపాలెం ప్రాంతం డోర్ నెం 9-102 దగ్గర వింజమూరు గ్రామం సర్వే నెం 745/7 ఈ సరిహద్దులలో విస్తీర్ణం పొడవు 30 అడుగులు వెడల్పు 20 అడుగులు 66.66 చదరపు గజాలు 55.74 చదరపు మీటర్ల ఖాళీ స్థలం అసెస్‌మెంట్ నెం 5687 డోర్ నెం 16-19-1 పొడవు 20 అడుగులు వెడల్పు 19 అడుగులు 380 చదరపు అడుగుల RCC స్లాబ్ హౌస్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు దానిలోని మొదటి అంతస్తు ఈ ఇంటి ఖాళీ స్థలం మరియు RCC ఇల్లు ఈ సరిహద్దులలో సరిహద్దు పొడవు 30 అడుగులు వెడల్పు 20 అడుగులు వెడల్పు 20 అడుగులు 66.66 చదరపు గజాలు లేదా 55.74 చదరపు మీటర్ల ఖాళీ స్థలం అసెస్‌మెంట్ నెం 5687 డోర్ నెం 16-19-1 పొడవు 20 అడుగులు వెడల్పు 19 ఈ ఇంటికి గ్రౌండ్ ఫ్లోర్ మరియు దానిలో మొదటి అంతస్తులో 380 చదరపు అడుగుల RCC స్లాబ్ హౌస్ HSC నం. 323141009976 అన్ని ఫిట్టింగ్‌లు మరియు ఫిక్చర్‌లతో సహా, తూర్పు: వింజమూరు మరియు ఆత్మకూర్ వైపు =ఉదీ రోడ్డు, పశ్చిమం: ఈటె వెంకటేశ్వర్లు స్థలం, ఉత్తరం: బయపురెడ్డి రమణమ్మ ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ రహదారి. | | |
| (Loan A/C No.) 23660002291535, చెన్నుపల్లి శ్రీదేవి, చెన్నుపల్లి సాయి మురళి | 08-Jul-25 6,08,446/- 08-జూలై-25 నాటికి ఆరు లక్షల ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - ఉదయగిరి సబ్-రిజిస్ట్రార్ - దుత్తలూరు మండలం - దుత్తలూరు గ్రామ పంచాయతీ - దుత్తలూరు మజారా - కట్టకిండపల్లె గ్రామం- సర్వే నెం.1278 - పంచాయతీ అసెస్‌మెంట్ నెం.905-ఖాళీ స్థలం - సరిహద్దులో ఉంది. ఎత్తు 67 అడుగుల వెడల్పు 32 అడుగులు మొత్తం 238.2 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిలో 464.6 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో పాటు విద్యుత్ కనెక్షన్ మొదలైన వాటితో నిర్మించబడింది, తూర్పు: సిమెంట్ రోడ్డు, పడమర: జ్యోతి కొండమ్మ ఇల్లు, ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: సిమెంట్ రోడ్డు | | |
| (Loan A/C No.) 24660000269351, గొల్లపల్లి పెంచలమ్మ, గొల్లపల్లి వెంకటేష్ | 08-Jul-25 10,27,464/- 08-జూలై-25 నాటికి పది లక్షల ఇరవై ఏడు వేల నాలుగు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా ఉదయగిరి సబ్ రిజిస్ట్రేషన్ దుత్తలూరు మండలం వెంకటంపేట గ్రామ పంచాయతీ మరియు గ్రామ సర్వే నం. 141/7 ఆర్‌సిసి ఇల్లు అసెస్‌మెంట్ నం. 189 సరిహద్దులో 18.52 అంకనామ్స్ లేదా 148.16 చదరపు గజాలు లేదా 123.89 చదరపు మీటర్ల స్థలంలో నిర్మించబడిన ఆర్‌సిసి ఇల్లు 399 చదరపు అడుగులు లేదా నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లతో కలిపి 37.07 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. Hsc నం. 3421326000396, తూర్పు: జి. రమణమ్మ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బి. లక్ష్మయ్య ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 24660000289613, యనమల నాగ రత్నమ్మ, యనమల హరి బాబు | 27-Aug-25 7,99,281/- 26-ఆగస్టు-25 నాటికి ఏడు లక్షల తొంబై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి ఉప జిల్లా దాతలూరు మండలం మరియు GP దాతలూరు మజార దాతలూరు గ్రామం SC కాలనీ ప్రాంతం సర్వే నెం 1278 RCC ఇల్లు పంచాయతీ అసెస్‌మెంట్ నెం 961లో 1628 చదరపు అడుగులు లేదా 22.61 అంకణం లేదా 180.88 చదరపు గజాలు లేదా 151.93 చదరపు మీటర్ల ఖాళీ స్థలం RCC ఇల్లు 725 చదరపు అడుగుల విస్తీర్ణంలో 180.88 చదరపు గజాల స్థలంలో నిర్మించబడింది, నిర్మాణాలు మరియు ఉపకరణాలతో సహా 725 చదరపు అడుగుల విస్తీర్ణంలో RCC ఇల్లు, తూర్పు: Y రత్నం ఇల్లు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: పొగాకు బరానీ, దక్షిణం: రోడ్డు మరియు రత్నం ఇల్లు | | |
| (Loan A/C No.) 24660000539184, పతర వసంత కుమారి, పతర విజయ కుమార్ | 08-Jul-25 8,25,524/- 08-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎలక ఉదయగిరి సబ్ డిస్ట్రిక్ట్ దూతలూరు మండలం భోదవారిపల్లి గ్రామపంచాయతీ మందాల నాయుడుపల్లి గ్రామ సర్వే నెం 187-1 C పంచాయతీ అసెస్‌మెంట్ నెం 312 Rcc ఇల్లు 15.11 అంకనాలు లేదా 120.88 చదరపు గజాలు ఇది 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సిసి హౌస్‌ను మరియు 294 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎసిసి ఇంటిని నిర్మించింది, తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పి చిన్న నాగమ్మ ఇల్లు | | |
| (Loan A/C No.) 24660000504470, అందె రమాదేవి, అందె తిరుపాలు | 08-Oct-25 10,63,609/- 08-అక్టోబర్-25 నాటికి పది లక్షల అరవై మూడు వేల ఆరు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి ఉన్న నంబర్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - ఉదయగిరి రిజిస్ట్రేషన్ - దూతలూరు మండలం - నర్రావాడ గ్రామం మరియు గ్రామం - సైట్ నెం. 395-1 - ఆర్.సి.సి. ఇంటి అసెస్‌మెంట్ నెం. 298 చూడండి - సరిహద్దు: ఈ కొలతల మధ్య: తూర్పు నుండి పడమర వరకు 77 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 45.4 అడుగులు. 48.55 అంకణం లేదా 388.4 చదరపు గజాలు లేదా 324.79 చదరపు మీటర్ల ఖాళీ స్థలం, దానిలో ఆర్.సి.సి. నిర్మించబడింది. తూర్పు నుండి పడమర వరకు 28 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు 25 అడుగులు, విస్తీర్ణం 9.72 అంకణం లేదా 700 చదరపు అడుగులు, నిర్మాణాలు మరియు ఫిక్చర్లతో సహా, తూర్పు: రోడ్డు, పడమర: ఎస్.మాధవ ఖాళీ స్థలం, ఉత్తరం: ఎస్.మదన్ మోహన్ రావు ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు | | |
| (Loan A/C No.) 24660000917023, కటమల్లి శోభ, దత్తెం బాబు | 11-Jun-25 8,83,794/- 04-జూన్-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై మూడు వేల ఏడు వందల తొంబై నాలుగు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు సబ్ రిజిస్ట్రేషన్ కొండాపురం మండలం గరిమెనపెంట Gp గరిమెనపెంట మజర గజ్జలవారిపల్లి సర్వే నెం 163 ఈ మధ్య సరిహద్దులుగా తూర్పు నుండి పడమర వరకు 44 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 54 అడుగులు అడ్మిషన్ 54 అడుగులు చదరపు వైశాల్యం 302 చ.2647 దానిలో వీం స్థలం 780.చదరపు అడుగుల పరిమాణంలో Rcc హౌస్‌ని నిర్మించారు, దీనితో పాటు నిర్మాణాలు మరియు ఫిక్చర్‌లు మొదలైనవి, తూర్పు: ఐ గురుకృష్ణ స్థలం, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: రమణయ్య స్థలం, దక్షిణం: P సిద్దయ్య ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660001571064, ముత్యాల శ్రీదేవి, పిల్లి సిద్ధయ్య | 08-Jul-25 8,65,099/- 08-జూలై-25 నాటికి ఎనిమిది లక్షల అరవై ఐదు వేల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ వింజమూరు సబ్ రిజిస్టార్ కొండాపురం మండలం గరిమెనపెంట Gp గరిమెనపెంట మజర గజ్జలవారిపల్లి గ్రామం Sy No 163 అసెస్‌మెంట్ నెం 230 అడ్మెషరింగ్ 46‹52 అడుగులు లేదా 33 అంకనాలు 16.2 చదరపు అడుగులు లేదా 52 చదరపు అడుగుల 7.2 చదరపు అడుగులు దానిలో Rcc హౌస్ (30X25) వద్ద 750 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు మరియు ఫిక్స్చర్లు మొదలైనవి నిర్మించబడ్డాయి, తూర్పు: పిల్లి బ్రహ్మయ్య స్థలం, పశ్చిమం: రహదారి, ఉత్తరం: దత్తెం గురుకృష్ణ ఇల్లు, దక్షిణం: అరికొండ ఎరుకలయ్య స్థలం | | |
| (Loan A/C No.) 24660002024268, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గొల్లపల్లి అచ్చమ్మ | 01-Jul-25 10,72,342/- 30-జూన్-25 నాటికి పది లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల నలభై రెండు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - ఉదయగిరి సబ్-రిజిస్ట్రేషన్ దుతలూరు మండలం & గ్రామ పంచాయితీ -దుతలూరు మజారా S.0 కాలనీ గ్రామం - సర్వే నెం.1278 - 30 అంకణం లేదా 240 చదరపు గజాల ఖాళీ స్థలం, దానిలో 700 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు -పంచాయతీ అసెస్‌మెంట్ నెం.306 - సరిహద్దులో ఉంది. ఈ కొలతల మధ్య పొడవు 65 అడుగులు ఊపిరి 33 అడుగులు అడ్మీసు రింగ్ 240 చదరపు గజాల RCC ఇల్లు., తూర్పు: రోడ్డు, పడమర: వై.భాగ్యం స్థలం, ఉత్తరం: ఎస్.శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: ఎస్.నరసింహులు ఇల్లు | | |
| (Loan A/C No.) 24660002209791, యనమల శ్రీనివాసులు, యనమల జ్యోతి | 06-Aug-25 9,50,996/- 05-ఆగస్టు-25 నాటికి తొమ్మిది లక్షల యాభై వేల తొమ్మిది వందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పోతి శ్రీరాములు నెల్లూరు జిల్లా - ఉదయగిరి ఉప జిల్లా - దూతలూరు మండలం - దూతలూరు గ్రామం - దూతలూరు గ్రామం - అసెస్‌మెంట్ నం. 1732 - సర్వే నం. 1026/3 - సరిహద్దు: తూర్పు నుండి పడమర వరకు 35.2 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 65 అడుగులు 2288 చదరపు అడుగులు లేదా 31.77 అంకణం లేదా 254.16 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి మొత్తం మరియు పార్శిల్, దీనిలో 365.67 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్‌సి.సి. ఇల్లు నిర్మించబడింది మరియు ఎ.సి.సి. పంచా విస్తీర్ణం 225.4 చదరపు అడుగులు, ఫిక్చర్లు మొదలైన వాటితో సహా. బాత్ రూమ్ 45 చదరపు అడుగులు, ఫిక్చర్లు మరియు నిర్మాణాలతో పాటు పంచాయతీ అసెస్‌మెంట్ నం. 183, ప్రస్తుత సర్వీస్ నం. 3421435000210, మొదలైనవి, తూర్పు: రోడ్డు, పడమర: వై. రవి ఇల్లు, ఉత్తరం: వై. శ్రీనివాసులు ఖాళీ స్థలం, దక్షిణం: వై. రత్నం ఖాళీ స్థలం | | |
| (Loan A/C No.) 24660002292002, యనమల మురళి, గోల్లపల్లి లావణ్య | 27-Aug-25 5,76,311/- 26-ఆగస్టు-25 నాటికి ఐదు లక్షల డెబ్బై ఆరు వేల మూడు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా- ఉదయగిరి ఉప జిల్లా - దూతలూరు మండలం - దూతలూరు గ్రామం- దూతలూరు గ్రామం - A.C.C ఇల్లు అసెస్‌మెంట్ నం. 7-64 - సర్వే నం. 1278 - సరిహద్దు: ఈ కొలతల మధ్య 73 అడుగులు, వెడల్పు 18 అడుగులు, 1314 చదరపు అడుగులు లేదా 146 చదరపు గజాల స్థలం, దీనిలో 308 చదరపు అడుగుల విస్తీర్ణంలో A.C.C. ఇల్లు నిర్మించబడింది, దానితో పాటు ఫిక్చర్లు మరియు నిర్మాణాలు మొదలైనవి ఉన్నాయి, తూర్పు: రోడ్డు, పడమర: వై.రమేష్ దుకాణం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వై.వెంకటేష్ ఇల్లు | | |
| (Loan A/C No.) 24660002300599, జ్యోతి బాలమ్మ, జ్యోతి రవి | 08-Jul-25 9,14,571/- 08-జూలై-25 నాటికి తొమ్మిది లక్షల పద్నాలుగు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 05-Feb-26 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉదయగిరి ఉప జిల్లా దుతలూరు మండలం దుతలూరు గ్రామం దుతలూరు గ్రామం RCC & Acc హౌస్ సైట్ నం. 1278 సరిహద్దు. ఈ మధ్య తూర్పు నుండి పడమర వరకు 54 అడుగులు. ఉత్తరం నుండి దక్షిణం వరకు 34 అడుగులు. 1836 చదరపు అడుగులు లేదా 204 చదరపు గజాల విస్తీర్ణంలో 286 చదరపు అడుగులు లేదా 220 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు మరియు అసెస్‌మెంట్ నంబర్ 750 మొదలైన వాటితో పాటు ఫిక్చర్‌లు మరియు నిర్మాణాలతో కూడిన ఇల్లు, తూర్పు: ఖాళీగా ఉన్న జీ బాలమ్మ స్థలం, పశ్చిమం: రాలమ్మ భూమి, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: జీ శ్రీనివాసులు స్థలం | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేది : 10/02/2026 | స్థలం : నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ | అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## ఆత్మనిర్భర్ భారత్‌కు తోడుగా గ్రీస్

భారత్, గ్రీస్ దేశాల మధ్య రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలైంది. సోమవారం ఢిల్లీలోని మానెక్షా సెంటర్ వేదికగా భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గ్రీస్ జాతీయ రక్షణ మంత్రి నికోలాస్ జార్జియోస్ డెండియాస్ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. ఈ సమావేశంలో భాగంగా రక్షణ పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన జాయింట్ డిక్లరేషన్ ఆఫ్ ఇంటెంట్‌పై ఇరు దేశాలు సంతకాలు చేశాయి. ఇది కేవలం ఒక ఒప్పందం మాత్రమే కాదు, రాబోయే ఐదేళ్ల కాలానికి రక్షణ రంగంలో కలిసి పనిచేయడానికి అవసరమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసే పునాదిగా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇరు దేశాల మధ్య శాంతి, స్థిరత్వం, పరస్పర గౌరవం వంటి విలువలతో కూడిన ఈ బంధం రక్షణ తయారీలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

ఈ ఒప్పందంలోని ప్రధానాంశం ఏమిటంటే, భారతదేశం చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని గ్రీస్ యొక్క ఎజెండా 2030 రక్షణ సంస్కరణలతో అనుసంధానం చేయడం. దీనివల్ల ఇరు దేశాల స్వదేశీ రక్షణ పరిశ్రమల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రధానంగా సంయుక్త పరిశోధనలు, రక్షణ పరికరాల తయారీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో రెండు దేశాలు పరస్పరం సహకరించుకోనున్నాయి. దీనికి అదనంగా ద్వైపాక్షిక సైనిక సహకార ప్రణాళిక 2026ను కూడా ఖరారు చేసుకున్నారు. ఇది ఇరు దేశాల సైన్యాల మధ్య శిక్షణ విన్యాసాలు, వ్యూహాత్మక అనుసంధానానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. గ్రీస్ రక్షణ మంత్రి తన పర్యటనలో భాగంగా బెంగళూరులోని రక్షణ తయారీ కేంద్రాలను సందర్శించడం, అక్కడి స్టార్టప్‌లు, పబ్లిక్ సెక్టార్ సంస్థలతో చర్చలు జరపడం ద్వారా భారతీయ రక్షణ సాంకేతికతపై గ్రీస్ చూపుతున్న ఆసక్తి స్పష్టంగా కనిపిస్తోంది.

భారతదేశానికి ఈ ఒప్పందం వల్ల అనేక వ్యూహాత్మక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ముఖ్యంగా భూమధ్యధరా ప్రాంతంలో గ్రీస్ ఒక కీలక శక్తిగా ఉంది. సముద్ర రక్షణ విషయంలో రెండు దేశాల మధ్య కుదిరిన ఏకాభిప్రాయం హిందూ మహాసముద్ర ప్రాంతంలో భద్రతను పటిష్టం చేస్తుంది. ఇందులో భాగంగానే గురుగ్రామ్‌లోని ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్-ఇండియన్ ఓషన్ రీజియన్ లో గ్రీస్‌కు చెందిన అంతర్జాతీయ లైజన్ ఆఫీసర్‌ను నియమించాలని నిర్ణయించారు. ఇది సముద్రపు దొంగల ముప్పును ఎదుర్కోవడంలో, కీలకమైన సముద్ర మార్గాల రక్షణలో భారత్‌కు తోడ్పడుతుంది. అలాగే టర్కీ-పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న రక్షణ బంధానికి చెక్ పెట్టడానికి, గ్రీస్‌తో భారత్ జరుపుతున్న ఈ రక్షణ సహకారం దౌత్యపరంగా ఒక బలమైన అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ పరిణామాలు కేవలం సైనిక విన్యాసాలకే పరిమితం కాకుండా, గ్రీస్‌ను ఐరోపా ఖండానికి భారత రక్షణ ఎగుమతుల ముఖద్వారంగా మార్చే అవకాశం ఉంది. మేక్ ఇన్ ఇండియా పరికరాలను గ్రీస్ కొనుగోలు చేయడం లేదా అక్కడ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా భారతీయ రక్షణ పరిశ్రమకు అంతర్జాతీయ మార్కెట్ లభిస్తుంది. అంతేకాకుండా, గ్రీస్ రక్షణ మంత్రి పేర్కొన్నట్లుగా, ఐరోపాకు భారత్ ఇప్పుడు కేవలం ఒక భాగస్వామి మాత్రమే కాదు, ఒక అత్యవసర భాగస్వామిగా మారింది. ఈ ఒప్పందం ద్వారా అటు సముద్ర రక్షణలోనూ, ఇటు రక్షణ ఉత్పత్తుల ఎగుమతుల్లోనూ భారత్ తన ప్రాబల్యాన్ని పెంచుకుంటూ అంతర్జాతీయ వేదికపై తన వ్యూహాత్మక శక్తిని చాటుకుంటోంది.

భారత్, గ్రీస్ రక్షణ బంధం కేవలం కొనుగోలు, విక్రయాలకే పరిమితం కాకుండా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా డ్రోన్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, స్పేస్ డిఫెన్స్ వంటి రంగాల్లో ఇరు దేశాలు తమ నైపుణ్యాన్ని పంచుకోవడానికి సిద్ధమయ్యాయి. గ్రీస్ వద్ద ఉన్న యూరోపియన్ నాణ్యత కలిగిన రక్షణ వ్యవస్థలు, భారతదేశపు భారీ ఉత్పత్తి సామర్థ్యం కలిస్తే ప్రపంచ స్థాయి రక్షణ ఉత్పత్తులను తయారు చేయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రీస్ తన క్షిపణి వ్యవస్థల ఆధునికీకరణ కోసం భారతీయ బ్రహ్మోస్ క్షిపణులపై ఆసక్తి కనబరుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇది కార్యరూపం దాల్చితే ఐరోపాలో భారతీయ ఆయుధ సంపత్తికి ఒక పెద్ద గుర్తింపు లభిస్తుంది.

మరోవైపు ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సారూప్యతలు ఈ వ్యూహాత్మక బంధానికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇటు హిందూ మహాసముద్రం, అటు మధ్యధరా సముద్రం మధ్య ఒక దృఢమైన సురక్షా వంతెన నిర్మించడం ద్వారా చైనా ప్రాబల్యాన్ని కూడా ఎదుర్కోవచ్చని భారత్ భావిస్తోంది. గ్రీస్ తన ఓడరేవులను భారతీయ వాణిజ్య, నౌకాదళ నౌకలకు అందుబాటులోకి తీసుకురావడం వల్ల ఐరోపాతో భారత్ జరిపే ఎగుమతులు సులభతరం అవుతాయి. ఈ పరిణామాలు కేవలం రక్షణ రంగానికే పరిమితం కాకుండా, గ్రీస్ ద్వారా ఐరోపా సమాఖ్యతో భారత్ జరిపే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల పైన కూడా సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది.

రెండు దేశాల రక్షణ మంత్రుల మధ్య జరిగిన ఈ సమగ్ర చర్చలు రాబోయే దశాబ్ద కాలంలో భారత్-గ్రీస్ సంబంధాలను ఒక అత్యున్నత శిఖరానికి చేరుస్తాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా మధ్యధరా ప్రాంతంలో గ్రీస్ ఒక నమ్మకమైన మిత్రుడిగా మారడం వల్ల పశ్చిమ ఆసియా నుండి ఐరోపా వరకు భారత్ తన ప్రభావాన్ని విస్తరించడానికి దోహదపడుతుంది. ఈ ఒప్పందంలోని ముసాయిదా ప్రకారం ప్రతి సంవత్సరం రక్షణ అధికారుల స్థాయి చర్చలు, సంయుక్త యుద్ధ విన్యాసాల పర్యవేక్షణ కొనసాగుతుంది. ఫలితంగా దక్షిణాసియాలో భారత్, ఐరోపాలో గ్రీస్ ఒకరికొకరు వ్యూహాత్మక వెన్నుముకగా నిలుస్తూ అంతర్జాతీయ శాంతి భద్రతలలో కీలక పాత్ర పోషించనున్నాయి.

ఈ రక్షణ ఒప్పందం వల్ల కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలను పరిశీలిస్తే, కృత్రిమ మేధ, రోబోటిక్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై ఉమ్మడి పరిశోధనలు నిర్వహించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఇది యుద్ధ క్షేత్రంలో ఆధునిక సవాళ్లను ఎదుర్కోవడానికి సైన్యాలను సిద్ధం చేస్తుంది. ముఖ్యంగా గ్రీస్ దేశానికి ఉన్న ఏరోస్పేస్ నైపుణ్యం, భారతీయ సాఫ్ట్‌వేర్ రంగం కలిసి పనిచేయడం వల్ల నిఘా వ్యవస్థలు మరింత పటిష్టం అవుతాయి. హిందూ మహాసముద్రం నుండి మధ్యధరా వరకు సముద్ర మార్గాల్లో సురక్షితమైన రాకపోకలను నిర్ధారించడానికి, మేధో సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరస్పరం పంచుకోవాలని కూడా మంత్రులు అంగీకరించారు.

భౌగోళిక రాజకీయాల పరంగా చూస్తే, ఈ భాగస్వామ్యం భారతదేశం యొక్క యాక్ట్ వెస్ట్ విధానానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది. గ్రీస్ ద్వారా ఐరోపాలోని ఇతర దేశాలతో రక్షణ సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి భారత్‌కు అవకాశం లభిస్తుంది. అలాగే, భారతీయ రక్షణ స్టార్టప్‌లకు గ్రీస్ ఒక పరీక్షా వేదికగా మారి, మన స్వదేశీ ఆవిష్కరణలను అంతర్జాతీయ ప్రమాణాలతో సరిపోల్చడానికి తోడ్పడుతుంది. నిన్నటి చర్చల్లో భాగంగా గ్రీస్ రక్షణ మంత్రి భారతీయ రక్షణ పరిశ్రమలోని వేగం, నాణ్యతను ప్రశంసించడం ద్వారా రాబోయే రోజుల్లో భారీ పెట్టుబడులు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.

మొత్తం మీద , భారత్-గ్రీస్ రక్షణ సహకారం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మక దిశగా వేగంగా కదులుతోంది. వచ్చే ఐదేళ్లలో ఇరు దేశాల రక్షణ ఎగుమతులు, దిగుమతులు బిలియన్ డాలర్ల మార్కును చేరుకోవడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ద్వైపాక్షిక బంధం పటిష్టం కావడం వల్ల ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాల మధ్య రక్షణ కూటమి ఏర్పడుతుందని, ఇది ఆసియా-ఐరోపా ఖండాల మధ్య ఒక కొత్త శక్తి సమతుల్యతను సృష్టిస్తుందని ఆశించవచ్చు.

భారత్, గ్రీస్ దేశాల మధ్య కుదిరిన ఈ చారిత్రాత్మక రక్షణ ఒప్పందం అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో ఒక నూతన శకాన్ని ఆవిష్కరించింది. రక్షణ తయారీలో స్వయం సమృద్ధి సాధించాలనే భారత్ ఆకాంక్షకు, ఐరోపాలో తన భద్రతను పటిష్టం చేసుకోవాలనే గ్రీస్ వ్యూహానికి ఈ భాగస్వామ్యం ఒక బలమైన వేదికగా నిలుస్తుంది. సముద్ర భద్రత, ఉమ్మడి యుద్ధ విన్యాసాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి ద్వారా ఇరు దేశాలు తమ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోనున్నాయి. హిందూ మహాసముద్రం నుండి మధ్యధరా సముద్రం వరకు శాంతిని, స్థిరత్వాన్ని కాపాడటంలో ఈ బంధం రాబోయే రోజుల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, ప్రపంచ వేదికపై భారత్‌ను ఒక శక్తివంతమైన రక్షణ ఎగుమతిదారుగా నిలబెడుతుందని చెప్పవచ్చు.

# బ్యూరోక్రసీలో విప్లవాత్మక సంస్కరణలు

- పరిపాలనా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యం
- సివిల్ సర్వెంట్ల పనితీరును అంచనా వేయడానికి కొత్త స్కోర్‌కార్డ్ విధానం
- వివిధ స్థాయిలలో జరిగే జాప్యాన్ని నివారించి, పాలనను మరింత వేగవంతం చేసే యత్నం
- అధికారుల పనితీరు మెరిట్ మాత్రమే కాకుండా, చేసే పొరపాట్లనూ లెక్కలోకి తీసుకునే తీరు
- సామాన్య ప్రజలు, వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లుల పనులకు జరిగే ఆటంకాలకు చెక్




తేజస్విని
హైదరాబాద్

భారత పరిపాలనా వ్యవస్థలో జవాబుదారీతనాన్ని, పారదర్శకతను పెంపొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. సివిల్ సర్వెంట్ల పనితీరును అంచనా వేయడానికి క్యాబినెట్ సెక్రటేరియట్ సరికొత్త స్కోర్‌కార్డ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో ఉన్న ఆత్మాశ్రయ అంచనా పద్ధతుల స్థానంలో, ఇప్పుడు పూర్తిగా గణాంక ఆధారిత, పక్కా కొలమానాలతో కూడిన మూల్యాంకన ప్రక్రియ అమలులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారుల సామర్థ్యాన్ని వంద మార్కుల ప్రాతిపదికన డజన్ల కొద్దీ పారామీటర్ల ఆధారంగా లెక్కిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేపదే సూచిస్తున్నట్లుగా, ప్రభుత్వంలోని వివిధ స్థాయిలలో జరిగే జాప్యాన్ని నివారించి, పాలనను మరింత వేగవంతం చేయడమే ఈ సంస్కరణ ప్రధాన ఉద్దేశ్యం.

ఈ నూతన నివేదిక పత్రం అధికారుల పనితీరులో మెరిట్ మాత్రమే కాకుండా, వారు చేసే పొరపాట్లను కూడా లెక్కలోకి తీసుకుంటుంది. ఇందులో నెగటివ్ మార్కులతో పాటు, అసాధారణ ప్రతిభ కనబరిచిన వారికి విచక్షణ మార్కులు ఇచ్చే అవకాశం కూడా ఉంది. క్యాబినెట్ కార్యదర్శి టి.వి. సోమనాథన్ ఇప్పటికే 2025 చివరి మూడు నెలల నివేదికలను అధికారులకు పంపడం ద్వారా ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించారు. ఈ మార్పు వల్ల సామాన్య ప్రజలు, వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు తమ అనుమతులు, గ్రాంట్లు, లైసెన్సులను ఎటువంటి ఆటంకం లేకుండా త్వరగా పొందే అవకాశం కలుగుతుంది. భారత బ్యూరోక్రసీని మరింత చైతన్యవంతంగా, వినూత్నంగా మార్చేందుకు ఈ చర్య ఒక బలమైన పునాదిగా నిలుస్తుంది.

స్కోర్‌కార్డ్ విభజన - ముఖ్యమైన అంశాలు

ఫైళ్ళ పరిష్కారం: పాలనలో వేగాన్ని పెంచేందుకు ఫైల్స్ పరిష్కారానికి అత్యధికంగా 20 మార్కులు కేటాయించారు.

అవుట్‌పుట్ - కార్యకలాపాలు: శాఖా పరమైన ప్రగతి, చేపట్టిన పనుల ఆధారంగా 15 మార్కులు లభిస్తాయి.

పథకాల వ్యయం: సంక్షేమ పథకాలు, మూలధన ప్రాజెక్టులపై చేసే ఖర్చుల నిర్వహణకు మరో 15 మార్కులు కేటాయించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం: సామాన్యుల సమస్యలను ఎంత త్వరగా పరిష్కరిస్తున్నారనే అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.

సకాలంలో ప్రాజెక్టుల పూర్తి: ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ పర్యవేక్షించే పనులను గడువులోగా పూర్తి చేయడంపై మార్కులు ఆధారపడి ఉంటాయి.

బిల్లుల క్లియరెన్స్: పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ద్వారా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే క్లియర్ చేయడం తప్పనిసరి.

ప్రతికూల మార్కులు - కఠిన నిబంధనలు

ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయకుండా నియంత్రించేందుకు ఇందులో 12 నెగటివ్ మార్కుల నిబంధన ఉంది. విదేశీ పర్యటనలు లేదా అనవసరమైన కార్యక్రమాలపై మితిమీరిన ఖర్చు చేస్తే అధికారులకు మార్కులు తగ్గుతాయి. అలాగే, కార్యదర్శి స్థాయిలో దస్త్రాలను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచడం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చెల్లింపులు ఆలస్యం చేయడం వంటివి చేస్తే జరిమానాగా మార్కులు కోత విధిస్తారు. ఇది అధికారులలో క్రమశిక్షణను, బాధ్యతను పెంచుతుంది.

విచక్షణ మార్కులు - ప్రోత్సాహకాలు

ఏదైనా శాఖ లేదా కార్యదర్శి అసాధారణమైన పనితీరు కనబరిచినప్పుడు, వారికి 5 విచక్షణ మార్కులు ఇచ్చే అధికారం క్యాబినెట్ కార్యదర్శికి ఉంటుంది. ఇది అధికారులను నిరంతరం కొత్త ఆవిష్కరణలు చేసేలా, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ప్రోత్సహిస్తుంది. నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఈ విధానం ఒక గొప్ప గుర్తింపుగా మారుతుంది.

భారత పరిపాలనా వ్యవస్థలో ప్రస్తుతం ఎదురవుతున్న ప్రధాన సమస్యలను, ఈ సరికొత్త స్కోర్‌కార్డ్ విధానం ఏ విధంగా పరిష్కరిస్తుందో పరిశీలిస్తే, ఇది ఒక లోతైన మార్పుగా కనిపిస్తుంది. ముఖ్యంగా రెడ్ టేపిజం' వల్ల ఫైళ్ళు ఒక టేబుల్ నుండి మరో టేబుల్‌కు కదలడానికి నెలల సమయం పట్టేది. అధికారులలో బాధ్యతారాహిత్యం, పారదర్శకత లోపం వల్ల సామాన్య ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. గతంలో అధికారుల పనితీరును అంచనా వేసే పద్ధతి కేవలం ఉన్నతాధికారుల వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉండేది, దీనివల్ల సమర్థవంతంగా పనిచేసే వారికి గుర్తింపు లభించేది కాదు. అలాగే, ప్రభుత్వ నిధులను ఖర్చు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, ప్రాజెక్టులను ఏళ్ల తరబడి సాగదీయడం వంటివి దేశ ఆర్థికాభివృద్ధికి పెద్ద అడ్డంకులుగా మారాయి.

ఈ సమస్యలను పరిష్కరించడంలో స్కోర్‌కార్డ్ విధానం ఒక అద్భుతమైన మందుగా పనిచేస్తుంది. ఇప్పుడు ప్రతి ఫైలు పరిష్కారానికి 20 మార్కులు కేటాయించడం వల్ల అధికారులు తమ వద్ద ఉన్న పనులను వేగంగా పూర్తి చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. దస్త్రాలను పెండింగ్‌లో ఉంచితే నెగటివ్ మార్కులు పడతాయనే భయం అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతుంది. అలాగే, ప్రభుత్వ పథకాలపై చేసే ఖర్చులకు 15 మార్కులు ఇవ్వడం ద్వారా నిధుల వినియోగం సక్రమంగా జరుగుతుంది. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చెల్లింపులు ఆలస్యం చేస్తే మార్కులు కోత విధించే నిబంధన వల్ల చిన్న వ్యాపారవేత్తలకు పెద్ద ఊరట లభిస్తుంది.

మరోవైపు, అపరిమితమైన విదేశీ పర్యటనలు, అనవసరమైన ఆర్భాటపు ఖర్చులపై కఠిన నిబంధనలు ఉండటం వల్ల ప్రభుత్వ ధనం వృథా కాకుండా ఆగుతుంది. ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ ద్వారా పనులను పర్యవేక్షించడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అవుతుంది. ఈ విధానం వల్ల కేవలం ప్రతిభ కలిగిన అధికారులకే ప్రాధాన్యత లభిస్తుంది కాబట్టి, బ్యూరోక్రసీలో రాజకీయ ఒత్తిళ్లు తగ్గి వృత్తిపరమైన విలువలు పెరుగుతాయి. అంతిమంగా, సామాన్య పౌరుడు తన లైసెన్సులు లేదా ఫిర్యాదుల కోసం ఎదురుచూసే సమయం తగ్గి, ప్రభుత్వ సేవలు ఇంటి వద్దకే వేగంగా చేరుతాయి. ఇది పరిపాలనలో నమ్మకాన్ని పునరుద్ధరించి, దేశ ప్రగతికి సరికొత్త బాటలు వేస్తుంది.

మౌలిక సదుపాయాల కల్పన - ఆర్థిక వృద్ధిలో వేగం

పరిపాలనా వ్యవస్థలో వేళ్లూనుకున్న స్థబ్దతను తొలగించడంలో ఈ స్కోర్‌కార్డ్ విధానం ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుంది. గతంలో అనేక ప్రభుత్వ ప్రాజెక్టులు కేవలం సమన్వయ లోపం కారణంగా మధ్యలోనే ఆగిపోయేవి లేదా అంచనా వ్యయం భారీగా పెరిగిపోయేవి. ఇప్పుడు ప్రాజెక్ట్ మానిటరింగ్ గ్రూప్ పర్యవేక్షణలో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయడానికి ప్రత్యేకంగా మార్కులు కేటాయించడం వల్ల, వివిధ విభాగాల మధ్య ఉన్న అడ్డంకులు తొలగిపోతాయి. దీనివల్ల వంతెనలు, రహదారులు, విద్యుత్ ప్రాజెక్టుల వంటి మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమై దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది.

అంతేకాకుండా, ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకుపోయిన అలసత్వంపై ఈ విధానం నేరుగా దాడి చేస్తుంది. పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ద్వారా బిల్లులను సకాలంలో క్లియర్ చేయాల్సి ఉండటం వల్ల, ప్రభుత్వానికి సేవలు అందించే కాంట్రాక్టర్లు, సంస్థలకు నగదు సరఫరా క్రమం తప్పకుండా అందుతుంది. ఇది మార్కెట్‌లో ద్రవ్య లభ్యతను పెంచి వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరుస్తుంది. ప్రతి అధికారి తన స్కోరును మెరుగుపరుచుకోవాలనే లక్ష్యంతో పనిచేయడం వల్ల, బ్యూరోక్రసీలో ఒక ఆరోగ్యకరమైన పోటీ నెలకొంటుంది. ఈ సంస్కరణ ద్వారా ప్రభుత్వ యంత్రాంగం కేవలం ఆదేశాలు ఇచ్చే వ్యవస్థగా కాకుండా, ఫలితాలను సాధించే ఒక కార్యాచరణ శక్తిగా రూపాంతరం చెందుతుంది.

భారత బ్యూరోక్రసీపై సానుకూల ప్రభావం

ఈ కొత్త విధానం వల్ల భారత పరిపాలనా యంత్రాంగం ఐరన్ ఫ్రేమ్ నుండి మరింత చురుకైన, ఆధునిక యంత్రాంగంగా రూపాంతరం చెందుతుంది. పారదర్శకత పెరగడం వల్ల అవినీతికి తావు లేకుండా, కేవలం ప్రతిభ ఆధారంగానే పదోన్నతులు, గుర్తింపు లభిస్తాయి. ప్రభుత్వ నిర్ణయాలు వేగంగా అమలు కావడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య దూరం తగ్గి, ప్రజాస్వామ్య ఫలాలు అట్టడుగు స్థాయి వరకు వేగంగా చేరుతాయి.

పరిపాలనా సంస్కరణల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఈ స్కోర్‌కార్డ్ విధానం అధికారుల్లో పోటీ తత్వాన్ని పెంచడమే కాకుండా, నిర్ణయాలు తీసుకోవడంలో ఉన్న జాప్యాన్ని పూర్తిగా అరికడుతుంది. గతంలో ఉన్న మూల్యాంకన పద్ధతుల్లో వ్యక్తిగత అభిప్రాయాలకు ప్రాధాన్యత ఉండేది, కానీ ఈ నూతన విధానం వల్ల కేవలం పనితీరు ఆధారంగానే ఫలితాలు వెలువడతాయి. దీనివల్ల నిబద్ధతతో పనిచేసే అధికారులకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, బాధ్యతారహితంగా వ్యవహరించే వారికి పారదర్శకమైన హెచ్చరికలు అందుతాయి. ఈ మార్పు ద్వారా భారత బ్యూరోక్రసీ మరింత చైతన్యవంతంగా మారి, అభివృద్ధి లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుంది.

ప్రభుత్వ ప్రాధాన్యతలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ఈ విధానం ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. ముఖ్యంగా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు ఎదుర్కొనే ఎరుపు నాదాతనం సమస్యను ఇది సమర్థవంతంగా పరిష్కరిస్తుంది. ప్రతి ఫైలు పరిష్కారానికి మార్కులు ఉండటం వల్ల అధికారులు వేగంగా స్పందిస్తారు, తద్వారా పారిశ్రామిక వృద్ధి వేగవంతం అవుతుంది. అంతిమంగా ఈ సంస్కరణ కేవలం అధికారులకే కాకుండా, ప్రభుత్వ సేవలపై ఆధారపడే సామాన్య పౌరులకు కూడా ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. పారదర్శకమైన, వేగవంతమైన, జవాబుదారీతనంతో కూడిన ఈ నూతన పరిపాలనా వ్యవస్థ నవ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుంది.

డిజిటల్ గవర్నెన్స్ దిశగా సాగుతున్న పయనంలో ఈ స్కోర్‌కార్డ్ విధానం ఒక వెన్నెముకగా నిలుస్తుంది. ప్రస్తుత కాలంలో సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, పాతకాలపు పద్ధతుల వల్ల పాలనలో వేగం తగ్గేది. అయితే ఈ నివేదిక పత్రం ద్వారా ప్రతి అంశాన్ని ఆన్‌లైన్ వేదికగా పర్యవేక్షించడం వల్ల డేటా ఆధారిత నిర్ణయాలకు ప్రాధాన్యత పెరుగుతుంది. దీనివల్ల వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం మెరుగుపడి, ఒకే ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అనుమతులు ఒకే సమయంలో లభించే అవకాశం ఉంటుంది. ఇది కేవలం అధికారుల పనితీరును అంచనా వేయడమే కాకుండా, ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని ఒకే తాటిపైకి తీసుకువస్తుంది.

దేశాభివృద్ధిలో బ్యూరోక్రసీని ఉక్కు చట్రం అని ఎందుకు అంటారో ఈ మార్పులు నిరూపిస్తాయి. వినూత్న ఆలోచనలు చేసే అధికారులకు విచక్షణ మార్కులు ఉండటం వల్ల, వారు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక పరిష్కారాల వైపు మొగ్గు చూపుతారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించడం, ప్రజల కష్టాలను సులభంగా తొలగించడం వంటి అంశాల్లో పోటీ పెరుగుతుంది. ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో భారత పరిపాలనా ముఖచిత్రాన్ని మార్చివేసి, ప్రపంచస్థాయిలో అత్యుత్తమ పాలన అందించే దేశాలలో భారత్‌ను అగ్రస్థానంలో నిలబెడతాయి. క్రమశిక్షణతో కూడిన ఈ కొత్త ఒరవడి దేశ భవిష్యత్తుకు శుభసూచకంగా మారుతుంది.

పాలనలో జవాబుదారీతనం - ప్రజాస్వామ్య బలోపేతం

ఈ సరికొత్త సంస్కరణల వల్ల ప్రభుత్వ యంత్రాంగంలో బాధ్యతాయుతమైన పని సంస్కృతి అలవడుతుంది. గతంలో అధికారుల పనితీరును అంచనా వేసేటప్పుడు కేవలం వారు చేసిన పనులను మాత్రమే చూసేవారు, కానీ ఇప్పుడు వారు చేసే పొరపాట్లకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పరిపాలనలో తప్పులు తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా కేబినెట్ నోట్ల తయారీలో జాప్యం తగ్గించడం, ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం వంటి అంశాలకు మార్కులు కేటాయించడం వల్ల సామాన్య ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరం తగ్గుతుంది. అధికారులు తమ స్కోర్‌ను కాపాడుకోవడానికి నిరంతరం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం చేస్తుంది.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్కోర్‌కార్డ్ విధానం భారత బ్యూరోక్రసీ చరిత్రలో ఒక చారిత్రాత్మక మార్పు. వ్యక్తిగత ఇష్టాఇష్టాలతో సంబంధం లేకుండా, కేవలం ప్రతిభ, పనితీరు ఆధారంగా సాగే ఈ మూల్యాంకనం అధికారుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. ఎరుపు నాదాతనం నుంచి విముక్తి లభించి, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందుతాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆశించిన విధంగా మినిమమ్ గవర్నమెంట్ - మాగ్జిమమ్ గవర్నెన్స్ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ సంస్కరణలు ఒక శక్తివంతమైన ఇంధనంగా పనిచేస్తాయి. బాధ్యతాయుతమైన అధికారుల ద్వారా సుపరిపాలన అందించడమే ధ్యేయంగా సాగుతున్న ఈ ప్రయాణం, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# అజ్ఞాత అద్భుతాల నుంచి అంతర్జాతీయ వేదిక వరకు ఏపీ పర్యాటకం

పెంటమరాజు గోపాల్ రావు
పీఆర్ఓ, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు,కాంటాక్ట్:9494273373



సాధారణంగా పర్యాటక ప్రచారం అంటే పత్రికల్లో భారీ ప్రకటనలు, టీవీలలో రంగుల చిత్రాలు కనిపిస్తాయి. కానీ, కాలం మారింది. నేడు పర్యాటకుడు కేవలం చూడటానికి మాత్రమే కాదు, ఆ ప్రాంతపు ఆత్మను అనుభవించడానికి ఇష్టపడుతున్నాడు. ఈ మారుతున్న ధోరణిని పసిగట్టిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంస్థతో కలిసి చేపట్టిన ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్రయోగం రాష్ట్ర పర్యాటక ముఖచిత్రాన్ని మార్చే దిశగా అడుగులు వేస్తోంది.

డిజిటల్ వారధులు - అపరిమిత రీచ్

డిజిటల్ విప్లవం పుణ్యమా అని ఇన్‌ఫ్లుయెన్సర్లు నేడు సమాచార వారధులుగా మారారు. దేశంలోని ఢిల్లీ, రాజస్థాన్, అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి వచ్చిన 11 మంది కంటెంట్ క్రియేటర్లు అరకు లోయలోని గిరిజన సంస్కృతిని, లంబసింగి పొగమంచు సోయగాలను, కోనసీమ ప్రభల తీర్థం వైభవాన్ని తమ కెమెరాల్లో బంధించి కోట్ల మందికి చేరవేశారు. దీని ఫలితంగా కేవలం కొన్ని రోజుల్లోనే 9 మిలియన్లకు పైగా వ్యూస్ లభించడం మామూలు విషయం కాదు. సాంప్రదాయ ప్రకటనల ద్వారా సాధించలేని నమ్మకాన్ని ఈ వినూత్న విధానం సాధించింది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి

పర్యాటక రంగం అంటే కేవలం విలాసవంతమైన హోటళ్లు, విమాన ప్రయాణాలు మాత్రమే కాదు. ఈ ప్రచారం యొక్క అసలు ఉద్దేశ్యం రాష్ట్రంలోని అజ్ఞాత అద్భుతాలను వెలికితీయడం. విశాఖ మన్యం నుంచి కోనసీమ లోగిళ్ల వరకు సాగిన ఈ ప్రయాణం వల్ల స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు, ఆత్రేయపురం పూతరేకుల వంటి స్థానిక ఉత్పత్తుల విక్రయదారులకు ఊహించని గుర్తింపు లభించింది. నెల రోజుల్లోనే వెయ్యికి పైగా బుకింగ్ ఎంక్వైరీలు రావడం అనేది పర్యాటక శాఖ వ్యూహానికి లభించిన అతిపెద్ద కమర్షియల్ సక్సెస్.

తక్కువ ఖర్చు - అత్యధిక ప్రభావం

ప్రభుత్వ ప్రచారాలంటే కోట్లాది రూపాయల ఖర్చుతో కూడుకున్నవనే ముద్ర ఉంది. కానీ, ఈ వాలంటీర్ యాత్ర నమూనా అత్యంత తక్కువ ఖర్చుతో కూడినది. క్రియేటర్లు రూపొందించిన హై-క్వాలిటీ కంటెంట్ బ్యాంక్ పర్యాటక శాఖ వద్ద శాశ్వత ఆస్తిగా మిగిలిపోతుంది. ఇది డిజిటల్ యుగంలో ఒక స్మార్ట్ గవర్నెన్స్ నమూనాగా నిలుస్తుంది.

భవిష్యత్ దిశగా..

సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆలోచనలతో మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాటలు తీసుకుంటున్న ఈ చొరవ అభినందనీయం. కేవలం విశాఖ, విజయవాడ, తిరుపతి వంటి ప్రాంతాలకే పర్యాటకాన్ని పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని ఒక పర్యాటక కేంద్రంగా మార్చాలనే సంకల్పం గొప్పది. ఆర్ట్ విలేజ్‌ల అభివృద్ధి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణ వంటి ప్రణాళికలు సకాలంలో అమలైతే, ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం దేశంలోనే అగ్రస్థానానికి చేరుకోవడంలో సందేహం లేదు. ప్రకృతి వైవిధ్యం, సంస్కృతి వారసత్వం పుష్కలంగా ఉన్న మన రాష్ట్రం, ఇలాంటి వినూత్న ఆలోచనలతో ప్రపంచ పటంలో తనదైన ముద్ర వేయడం శుభపరిణామం.

# ఆస్ట్రేలియా చూపిన ధైర్యం మనకెప్పుడు?

వెంక గారి భూమయ్య
9848559863

నేటి ఆధునిక యుగంలో సాంకేతికత మానవ జీవన గమనాన్ని మార్చేసింది. కానీ, అదే సాంకేతికత నేడు మన భావి భారత పౌరులైన పిల్లల పాలిట యముడిగా మారుతోంది. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగిన గుండెలను పిండేసే సంఘటనే దీనికి నిదర్శనం. ఆన్‌లైన్ గేమ్‌లు, సోషల్ మీడియా సీరియల్స్‌కు బానిసలైన ముగ్గురు మైనర్ సోదరీమణులు, తల్లిదండ్రులతో ఏర్పడిన చిన్నపాటి ఘర్షణకే తమ నివాస భవనం తొమ్మిదో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడం సభ్య సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఇది కేవలం ఒక విషాద వార్త మాత్రమే కాదు; సోషల్ మీడియా కంపెనీలు తమ బ్యాంక్ బ్యాలెన్స్‌లను పెంచుకోవడానికి అమాయక పిల్లల ప్రాణాలను ఏ విధంగా బలిపీఠం ఎక్కిస్తున్నాయో చెప్పడానికి ఒక భయానక హెచ్చరిక.

అల్గారిథమ్స్ కుట్ర.. వ్యసనంలో చిక్కుకున్న మెదడు

సోషల్ మీడియా దిగ్గజాలు పిల్లల భద్రత కంటే వారిని నిరంతరం తమ ప్లాట్‌ఫారమ్‌లకు అతుక్కుపోయేలా చేసే అడిక్టివ్ అల్గారిథమ్స్ కే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ అల్గారిథమ్స్ పిల్లల్లో విపరీతమైన ఆందోళన , తమ శరీరాకృతిపై అసంతృప్తి, సామాజిక జీవితం పట్ల అసహ్యం మరియు ఆత్మహత్య ఆలోచనలను పెంపొందిస్తున్నాయి.

కౌమారదశలో మెదడు నిర్మాణం మరియు విధుల్లో వేగంగా మార్పులు వచ్చే క్రమంలో, ఈ డిజిటల్ వ్యసనం మద్యం మరియు పొగాకు కంటే ప్రమాదకరమైన రీతిలో వారిని బానిసలుగా మార్చుకుంటోంది.పిల్లల ఆట, చదువు, నిద్ర వంటి కనీస అవసరాలను కూడా ఈ డిజిటల్ మహమ్మారి ఆక్రమిస్తోంది. దీనివల్ల పిల్లలు వాస్తవిక ప్రపంచానికి దూరమై, డిజిటల్ మాయాజాలంలో చిక్కుకుపోతున్నారు.

మెదడులోని రివార్డ్ పాత్‌వేలను ప్రేరేపించే ఈ అల్గారిథమ్స్ పిల్లలను మానసిక రోగులుగా మారుస్తున్నాయని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

టెక్ కంపెనీల కపట బుద్ధి

గతంలో పొగాకు కంపెనీలు తమ ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను దాచిపెట్టి ఎలాగైతే కబడ్లు ఆడాయో, నేటి టెక్ కంపెనీలు కూడా అదే దారిలో నడుస్తున్నాయి. పిల్లలకు సోషల్ మీడియాను నిరాకరించడం వారి సమాచార హక్కును కాలరాయడమేనని, హానిపై ఆధారాలు బలహీనంగా ఉన్నాయని వాదించడం ఈ కంపెనీల కపటత్వానికి నిదర్శనం. బాధ్యతను పూర్తిగా తల్లిదండ్రులపైకి నెట్టేస్తూ లాభాల వేటలో పడ్డాయి.అమెరికా కోర్టుల్లో బయటపడిన ఆధారాల ప్రకారం, తమ ప్లాట్‌ఫారమ్‌ల వల్ల బాలికలు లైంగిక హింసకు, మానవ అక్రమ రవాణాకు గురవుతున్నారని తెలిసి కూడా మెటా వంటి సంస్థలు మౌనంగా ఉన్నాయి.

వయస్సు నిర్ధారణ విషయంలో ఈ సంస్థల నిర్లక్ష్యం ఎంతలా ఉందంటే, అమెరికాలో 8-12 ఏళ్ల వయస్సున్న పిల్లల్లో 40 శాతం మంది నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వాడుతున్నారు. అంటే 13 ఏళ్ల వయోపరిమితి అనేది కేవలం కాగితాలకే పరిమితమైందని స్పష్టమవుతోంది.

ప్రపంచ దేశాల అడుగులు - భారత్ మేల్కొనాలి-ఈ ముప్పును గుర్తించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది.

వయస్సు నిర్ధారణ బాధ్యతను పూర్తిగా కంపెనీలపైనే ఉంచింది. అమెరికా, యూకే, జపాన్ మరియు దక్షిణ కొరియా వంటి దేశాలు కూడా కఠిన చట్టాల దిశగా అడుగులు వేస్తున్నాయి, ఎందుకంటే గత దశాబ్ద కాలంలో ఈ దేశాల్లో యువత మానసిక ఆరోగ్యం దారుణంగా క్షీణించింది.

భారతదేశంలో పరిస్థితి మరింత విషమంగా ఉంది. స్మార్ట్‌ఫోన్ల వ్యాప్తి వేగంగా పెరుగుతోంది. 2024 నివేదిక ప్రకారం, గ్రామీణ భారతంలో సైతం 16 ఏళ్ల లోపు పిల్లల్లో మూడింట ఒక వంతు మందికి సొంత స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. మన దేశ పాలకులు యువత గురించి, డెమోగ్రాఫిక్ డివిడెండ్ గురించి గొప్పగా మాట్లాడుతున్నారు. కానీ, ఆ యువ సంపదను టెక్ కంపెనీల లాభాల కోసం బలి ఇవ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యతను మాత్రం విస్మరిస్తున్నారు.

కఠిన చర్యలే శరణ్యం

టెక్ కంపెనీల తిజోరీలు నింపడానికి మన పిల్లల ప్రాణాలను బలి ఇవ్వలేం. మన విధానకర్తలు వెంటనే నిద్ర మేల్కొని ఆస్ట్రేలియా తరహాలో కఠినమైన నిషేధ చట్టాలను అమలు చేయాలి.

కేవలం చట్టాలే కాకుండా, సమాజంలో కూడా అవగాహన పెరగాలి. పిల్లలకు ఆన్‌లైన్ లోకం కంటే నిజ జీవితంలోని మానవీయ సంబంధాలే ముఖ్యమని, వారితో సమయం గడపడం ద్వారా తెలియజెప్పాలి. ప్రభుత్వం వెంటనే రంగంలోకి దిగి ఈ డిజిటల్ విషవలయం నుండి బాల్యాన్ని రక్షించకపోతే, రేపటి తరం మానసిక సమస్యల సుడిగుండంలో చిక్కుకోవడం ఖాయం. మన పిల్లల ప్రాణాలు టెక్ కంపెనీల లాభాల కంటే మిన్న అని చాటిచెప్పే సమయం ఆసన్నమైంది

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## భారత ప్రభుత్వం - ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ కార్యాలయం




నిరాయుధీకరణ సామర్థ్య నిర్మాణానికి భారత్ ముందడుగు. భారత ప్రభుత్వం మరియు ఐక్యరాజ్యసమితి నిరాయుధీకరణ వ్యవహారాల కార్యాలయం భాగస్వామ్యంతో ఆసియా పసిఫిక్ మరియు ఆఫ్రికా దేశాల కోసం రెండో సామర్థ్య నిర్మాణ కార్యక్రమం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు పలాసముద్రంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా అణు, రసాయన మరియు జీవాయుధాల వ్యాప్తి నిరోధానికి సంబంధించిన భద్రతా నియమాలు, వ్యూహాత్మక వాణిజ్య నియంత్రణలపై ప్రభుత్వ నిపుణులకు శిక్షణ అందిస్తున్నారు. పలు దేశాల నుంచి పాల్గొన్న ప్రతినిధులు, భారత ప్రభుత్వ విభాగాలు మరియు పరిశ్రమల నిపుణుల అనుభవాల ద్వారా ఉత్తమ ఆచరణలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ నిరాయుధీకరణ వ్యవస్థకు భారత్ అందిస్తున్న బాధ్యతాయుతమైన సహకారాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తోంది.

## మ్యారియట్ బోన్వాయ్ మంచి ప్రయాణ అనుభవ కార్యక్రమం



మ్యారియట్ బోన్వాయ్ తో అర్థవంతమైన ప్రయాణ అనుభవాలు. మ్యారియట్ బోన్వాయ్ మంచి ప్రయాణ కార్యక్రమం ద్వారా ఉద్దేశ్యపూర్వక ప్రయాణానికి కొత్త అర్థం ఇస్తోంది. ఈ కార్యక్రమం ఆసియా పసిఫిక్ ప్రాంతంలోని అనేక హోటళ్లలో అతిథులకు స్థానిక సమాజాలు మరియు పర్యావరణంతో లోతైన అనుబంధం కలిగించే అనుభవాలను అందిస్తుంది. సమాజాభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణను కేంద్రంగా చేసుకుని రూపొందించిన ఈ అనుభవాలు, స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, జీవ వైవిధ్యం మరియు స్థిరమైన జీవన విధానాలపై అవగాహన పెంచుతాయి. భారత్ సహా పలు దేశాల్లో అమలవుతున్న ఈ కార్యక్రమం ద్వారా అతిథులు ప్రయాణం చేస్తూనే సానుకూల మార్పుకు భాగస్వాములవుతూ, బాధ్యతాయుతమైన మరియు అర్థవంతమైన ప్రయాణాన్ని అనుభవించగలుగుతున్నారు.

## స్మార్టెయిల్ ఏఐ - భారత్క్లౌడ్ భాగస్వామ్యం

Smartail
BharathCloud
Cloud journey simplified

విద్యలో కృత్రిమ మేధ స్వీకరణకు కొత్త ఊపు. స్మార్టెయిల్ ఏఐ మరియు భారత్క్లౌడ్ కలిసి భారతదేశంలోని మూడువేలకుపైగా పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాల్లో కృత్రిమ మేధ సాంకేతికతను బాధ్యతాయుతంగా విస్తరించేందుకు భాగస్వామ్యాన్ని ప్రకటించాయి. ఈ సహకారం ద్వారా డేటా భద్రత, జాతీయ డేటా స్వాధీనత మరియు విద్యా విలువలు కాపాడుతూ ఆటోమేటెడ్ మూల్యాంకనం, విద్యార్థి ప్రదర్శన విశ్లేషణ, వ్యక్తిగత అభ్యాస సూచనలు అందిస్తున్నాయి. భారత్క్లౌడ్ యొక్క సురక్షిత మేధ మేఘ మౌలిక వసతులపై స్మార్టెయిల్ వ్యవస్థ నెలకు లక్షల సమాధాన పత్రాలను అధిక ఖచ్చితత్వంతో మూల్యాంకనం చేస్తోంది. ఈ భాగస్వామ్యం భారత విద్యారంగంలో డిజిటల్ మార్పును వేగవంతం చేయడమే కాకుండా, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో విస్తరణకు బలమైన పునాది వేస్తోంది.

## ఒప్పో కే పద్నాలుగు ఎక్స్ భారత్ విడుదల




ఒప్పో కే పద్నాలుగు ఎక్స్ ఐదు జీ స్మార్ట్ ఫోన్‌ను భారత్‌లో ఒప్పో విడుదల చేసింది; విద్యార్థులు, ఉద్యోగారంభ దశలో ఉన్నవారు, ఆటల అభిమానులు మరియు విలువకు ప్రాధాన్యం ఇచ్చే వినియోగదారుల కోసం దీన్ని రూపకల్పన చేశారు. దీర్ఘకాలం నిలిచే భారీ బ్యాటరీ, వేగవంతమైన ఛార్జింగ్, మృదువైన అధిక రిఫ్రెష్ రేట్ తెర, శక్తివంతమైన ప్రాసెసర్, కృత్రిమ మేధస్సుతో కూడిన కెమెరా మరియు నమ్మదగిన వ్యవస్థ అనుభవం ఈ ఫోన్ ప్రత్యేకతలు. ముందస్తు బుకింగ్‌లు ప్రారంభమై, అమ్మకాలు ఫ్లిప్‌కార్ట్ మరియు ఒప్పో ఆన్‌లైన్ దుకాణాల్లో నిర్దిష్ట తేదీ నుంచి అందుబాటులోకి వస్తాయి; బ్యాంకు ఆఫర్లతో తక్షణ తగ్గింపు మరియు వడ్డీ లేని విడతల సౌకర్యం కూడా ఉంటుంది.

## సన్‌బర్న్ హోలీ వారాంతం కే ఎస్ హెచ్ ఎం ఆర్ పర్యటన




హోలీ పండుగ సందర్భంగా సన్‌బర్న్ హోలీ వారాంతం రెండువేల ఇరవై ఆరు కార్యక్రమంలో ప్రపంచ ప్రఖ్యాత సంగీతకారుడు కే ఎస్ హెచ్ ఎం ఆర్ ఐదు నగరాల్లో సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నాడు. ముంబయి నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటన చెన్నై, బెంగళూరు, భువనేశ్వర్ మరియు హైదరాబాద్ నగరాల వరకు కొనసాగుతుంది, ఇందులో భువనేశ్వర్‌లో ఆయన తొలి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రంగులు, ఉత్సాహం మరియు శక్తివంతమైన నృత్యసంగీతంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే ఈ కార్యక్రమం ద్వారా భారతీయ సంగీతప్రేమికులతో తన అనుబంధాన్ని మరింత బలపరచాలని కే ఎస్ హెచ్ ఎం ఆర్ ఆశిస్తున్నారు. టికెట్లు ప్రత్యేకంగా బుక్‌మైషోలో అందుబాటులో ఉన్నాయి.

## టాటా ఆటోకాంప్ సనంద్‌లో రెండు కర్మాగారాలు



గుజరాత్ రాష్ట్రంలోని సనంద్‌లో టాటా ఆటోకాంప్ వ్యవస్థలు సంస్థ ఒకే రోజున రెండు ఆధునిక తయారీ కర్మాగారాలను ప్రారంభించింది. ఆటోమోటివ్ సీటింగ్ మరియు థర్మల్ వ్యవస్థల విభాగాలకు చెందిన ఈ కేంద్రాలు సంస్థ విస్తరణ ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలుస్తున్నాయి. ప్రధాన వాహన తయారీదారులకు సమీపంగా ఉండటం, స్థానిక సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం, వేగవంతమైన ఉత్పత్తి మరియు నాణ్యతను మెరుగుపరచడం ఈ విస్తరణ లక్ష్యాలు. భవిష్యత్ మొబిలిటీ అవసరాలకు అనుగుణంగా స్థిరమైన, నాణ్యమైన తయారీపై దృష్టి పెట్టుతూ దేశవ్యాప్తంగా మరిన్ని కర్మాగారాలు ఏర్పాటు చేయాలన్న సంకల్పాన్ని సంస్థ నాయకత్వం వెల్లడించింది.

## వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరుసటి రోజు లాభపడ్డాయి, అంతర్జాతీయ మార్కెట్ల నుండి వచ్చిన సానుకూల సంకేతాలు, కొన్ని కంపెనీల మెరుగైన త్రైమాసిక ఫలితాల ప్రదర్శనతో సహా మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్ పెరిగింది. ఈ కారణంగా సూచీలు వరుసగా మూడో రోజూ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకు పైగా లాభపడినట్లుగా కనిపిస్తోంది, అలాగే నిఫ్టీ 25,900 స్థాయిని అధిగమించింది.

సెన్సెక్స్ ఉదయం 84,210 పాయింట్ల వద్ద ప్రారంభమై, రోజంతా లాభంలో కొనసాగింది. ఇంట్రాడేలో ఇది 84,482.95 పాయింట్ల గరిష్ఠాన్ని తాకింది. చివరికి సెన్సెక్స్ 208.17 పాయింట్ల లాభంతో 84,273.92 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 67.85 పాయింట్ల లాభంతో 25,935.15 వద్ద ముగిసింది. రూపాయి-డాలర్ మారకం విలువ 90.57 వద్ద నిలిచింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా వంటి కంపెనీలు ప్రధానంగా లాభపడగా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. ఇంతకుముందు వచ్చిన కొన్ని కంపెనీల వార్షిక మరియు త్రైమాసిక ఫలితాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయి, అది మార్కెట్‌లో పాజిటివ్ ట్రెండ్‌ను సృష్టించింది.

విశ్లేషకులు చెప్పటానికి అనుగుణంగా, అంతర్జాతీయ మార్కెట్ల నుండి వచ్చిన బలమైన సూచనలు, అమెరికా మరియు యూరోప్‌లో సూచికల లాభాలు, దేశీయ మార్కెట్‌కి కూడా ప్రోత్సాహకరంగా మారాయి. అంతేకాక, నూతన పెట్టుబడులు, పెట్టుబడిదారుల సానుకూల దృష్టికోణం, ట్రేడింగ్ వాల్యూమ్ పెరగడం వంటి అంశాలు సూచీల లాభానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.

తాజా ట్రెండ్ల ప్రకారం, ఈ లాభాలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తాయి. కొన్ని పరిశ్రమల, ముఖ్యంగా స్టీల్, ఆటోమోటివ్, మరియు పవర్ సెగ్మెంట్‌లో గరిష్ఠ లాభాలు సాధించడంతో ఈ రంగాలు పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారాయి. అలాగే, టెక్ కంపెనీలలో కొంతమంది షేర్లు నష్టపోయినా, మార్కెట్ మొత్తం స్థిరమైన ధోరణిలో కొనసాగింది.

వీటితో, నిపుణులు మార్కెట్ పై భవిష్యత్తులో మిశ్రమ సూచికలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని సూచిస్తున్నారు. పెట్టుబడిదారులు, ముఖ్యంగా మాధ్యమ తరహా మరియు పెద్ద పెట్టుబడిదారులు, స్టాక్ మార్కెట్‌లో ధైర్యంగా ఉండటం, సరైన వ్యూహాలతో వ్యవహరించడం అవసరమని జాగ్రత్తగా సూచిస్తున్నారు.

## ప్రేమా ఉత్సవానికి అద్భుత బహుమతులు



వాలెంటైన్స్ డే సందర్భంగా, ఆమాజాన్ బజార్ భారత్‌లోని ప్రతి వినియోగదారుడు తక్కువ ధరకే ప్రేమను వ్యక్తపరచే అవకాశం ఇస్తోంది. వేర్వేరు వయసుల వారికి, స్నేహితులు, కుటుంబ సభ్యులు లేదా జీవన భాగస్వామికి అందించే సరళమైన, అందమైన బహుమతులు 99 రూపాయల నుండి ప్రారంభమవుతున్నాయి. ప్రత్యేక డిజైన్‌లు, ఉపయోగకరమైన వస్తువులు, ఫ్యాషన్ పరికరాలు మరియు అలంకరణా వస్తువులతో, ప్రతి బహుమతి ప్రేమను వ్యక్తం చేసే విధంగా రూపొందించబడింది. అదనపు క్యాష్‌బ్యాక్ మరియు ఉచిత డెలివరీతో వినియోగదారులు సులభంగా బహుమతులు పొందవచ్చు.

ఆమాజాన్ బజార్ ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రతి భారతీయుని ప్రేమను వ్యక్తం చేయడానికి అందుబాటులో ఉంచింది. ఈ ప్రత్యేక వేడుకకు, ఫ్యాషన్, గృహోపకరణాలు, అలంకరణా వస్తువులు మరియు వ్యక్తిగతీకరించిన బహుమతులు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రత్యేక ప్రోమోషన్ ఫిబ్రవరి 6 నుండి 14 వరకు కొనసాగుతుంది.

పురుషుల కోసం సౌకర్యవంతమైన, క్లాసిక్ డిజైన్‌లలోని షర్టు, వాచ్‌లు మరియు వ్యక్తిగతీకరించిన వాలెట్‌లు వంటి బహుమతులు ఎంపికలో ఉన్నాయి. ఇవి ప్రతి రోజూ ఉపయోగించే వస్తువులు, కానీ ప్రత్యేకమైన టచ్‌తో, వాలెంటైన్స్ డే సపరైజ్‌గా అనిపిస్తాయి.

స్త్రీల కోసం, అందమైన టాప్‌లు, మినీ హ్యాండ్‌బ్యాగ్‌లు మరియు క్రిస్టల్ జ్యువెలరీ సెట్‌లు ఉన్నాయి. ఇవి రోజువారీ ఉపయోగానికి సౌకర్యవంతంగా ఉంటాయి మరియు ప్రతి వేడుకలో ప్రత్యేకమైన స్పర్శను ఇస్తాయి. ఫ్యాషన్‌తో పాటు, వీటిని ఉపయోగించడం సులభం మరియు గిఫ్టింగ్‌కి తగినవి.

ప్రతి బహుమతి 99 రూపాయల నుండి ప్రారంభమవుతుంది, కాబట్టి ప్రతీరు వ్యక్తి తాము కోరుకున్న బహుమతిని తక్కువ ధరలో కొనుగోలు చేయవచ్చు. అదనంగా, ఆమాజాన్ బజార్‌లో అన్ని ఆర్డర్‌లకు ఉచిత డెలివరీ మరియు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఇది వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ వాలెంటైన్స్ డే సందర్భంగా, ప్రేమను స్మరించడానికి సులభమైన, అందమైన, తక్కువ ధరకే బహుమతులను ఆమాజాన్ బజార్ ద్వారా పొందవచ్చు. ప్రతి బహుమతి, చిన్న గెస్టర్ అయినా, ప్రేమను వ్యక్తం చేసే గొప్ప మార్గంగా మారుతుంది.

ప్రతి వయస్సు, ప్రతి వ్యక్తికి సరిపోయే సొగసైన, ఆచరణీయమైన మరియు ప్రత్యేకమైన బహుమతులు ఆమాజాన్ బజార్‌లో ఉన్నాయి. ఈ వేడుకను మరింత స్మరణీయంగా, ఆర్థికంగా సులభతరం చేస్తుంది.

## అధ్యాత్మిక రూపకల్పనతో నిజమైన వెండి ఆభరణాల మార్కెట్




ఎసిపిఎల్ ఎక్స్పోర్ట్స్ భారత్‌లోని ఇంటర్నేషనల్ వెండి ఉత్పత్తుల ప్రముఖ కంపెనీ. తాజాగా, ట్రూసిల్వర్ అనే కొత్త డి2సి బ్రాండ్ ద్వారా దేశీయ మార్కెట్లో ప్రవేశిస్తోంది. ఈ బ్రాండ్ ద్వారా ఎసిపిఎల్ తన శ్రేష్ఠమైన నైపుణ్యాన్ని, నాణ్యత ప్రమాణాలను నేరుగా భారత వినియోగదారులకు అందిస్తోంది. ట్రూసిల్వర్ రోజువారీ ధరిస్తే సరిపడే వెండి ఆభరణాలను ఆధునిక డిజైన్‌తో, డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అందిస్తుంది.

ఈ బ్రాండ్ ప్రధానంగా మిల్లీనియల్స్ మరియు జెన్ జెడ్ తరగతిని లక్ష్యంగా తీసుకుంది. అందుబాటులో ఉండే ధర, ఆధునిక డిజైన్ మరియు ధ్రువీకృత వెండి శుద్ధి ప్రమాణాలు ట్రూసిల్వర్ ప్రత్యేకత.

ఎసిపిఎల్ ఇప్పటికే అమెరికా, యూరోప్, యూకే, మధ్యప్రాచ్యం, ఆస్ట్రేలియా వంటి ప్రధాన రిప్రజెంటేషన్ మార్కెట్లలో తన బి2సి ఉనికిని విస్తరిస్తోంది.

ట్రూసిల్వర్ ప్రారంభంలో సుమారు 900 ఉత్పత్తులు మహిళలు, పురుషులు, పిల్లల కోసం అందుబాటులో ఉంటాయి. ఇందులో 80% కంటే ఎక్కువ మహిళల కోసం రూపొందించబడిన వస్త్రాలు, కుదుటలు, ఉంగరాలు, తక్షణాలు, మణిక్యాలు ఉన్నాయి. వెండి తో పాటు గోల్డ్ మరియు రోజ్ గోల్డ్ ఫినిష్‌లలో కూడా ఆభరణాలను అందిస్తుంది. వ్యక్తిగతీకరణ ఆభరణాల విస్తృత శ్రేణి ట్రూసిల్వర్ ప్రత్యేకతగా నిలుస్తోంది. అన్ని ఉత్పత్తులు బిఐఎస్ హాల్మార్క్ కలిగి ఉంటాయి.

ఎసిపిఎల్ ఎక్స్పోర్ట్స్ డైరెక్టర్ సిధార్థ్ గుప్తా ప్రకారం, ట్రూసిల్వర్ ద్వారా కంపెనీ నేరుగా భారత వినియోగదారుల వద్దకు చేరడం ఒక వ్యూహాత్మక అడుగు. సమీప భవిష్యత్తులో ₹100 కోట్ల వార్షిక ఆదాయం లక్ష్యంగా ఉంచి, రెండు నుండి మూడు సంవత్సరాల్లో ₹250 కోట్ల వరకు విస్తరించడమే లక్ష్యం.

స్థిరమైన తయారీ, నైతిక కార్మిక పద్ధతులు మరియు శూన్య వ్యర్థ నాణ్యతా విధానాలపై దృష్టి పెట్టడం కూడా ఈ వ్యూహంలో ముఖ్య భాగం. ట్రూసిల్వర్ ప్రధానంగా డి2సి ప్లాట్‌ఫారం, అమెజాన్ ఇండియా, మైంత్రా వంటి మార్కెట్‌ప్లేస్‌ల ద్వారా అందుబాటులో ఉంటుంది.

## రక్తనాళ ఆరోగ్యం: దీర్ఘాయువు కోసం మౌలిక ఫోకస్



హైదరాబాద్‌లోని క్వారమ్ క్లబ్‌లో "ఫ్లో -- దీర్ఘాయువు సంభాషణ" కార్యక్రమం వైద్య నిపుణులు, ఆరోగ్య పరిశీలకులను కలిపి రక్తప్రవాహం మరియు రక్తనాళ ఆరోగ్యం పై సమగ్ర చర్చ జరిపింది. ఈ సమావేశం వయసులో మార్పులు అనుభవించే ముందు రక్తనాళ మార్పులు ఎలా వ్యక్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయో స్పష్టంగా వివరించింది. ప్రధానంగా, సీన్‌గ్తీ, జీవక్రియ, మానసిక మరియు శారీరక నైపుణ్యాలను రక్తనాళ ఆరోగ్యం ఎలా ప్రభావితం చేస్తుందో ప్రాముఖ్యత ఇచ్చింది.

ఫైర్‌సైడ్ చర్చలో డాక్టర్ అర్జున్ రెడ్డి రక్తనాళ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలన్న విషయాన్ని హైలైట్ చేశారు. రక్తనాళ మార్పులు చాలా ముందే ప్రారంభమై, లక్షణాలు కనిపించే ముందు వివిధ అవయవాలను ప్రభావితం చేస్తాయని చెప్పారు. చిత్రపద్ధతిలో నిర్వహించే పరీక్షల ద్వారా రోగనిరోధక చర్యలను ప్రారంభించవచ్చని మరియు నిర్ధారిత రోగాల ముందస్తు తగ్గింపును సాధించవచ్చని చెప్పారు.

ప్యానల్ చర్చలో మెటబాలిక్, గుండె మరియు పునరుజ్జీవన ఆరోగ్య అంశాలపై చర్చ జరిగింది. రక్తప్రవాహ సమస్యలు, హృద్రోగాలు, మధుమేహ సమస్యలు, గర్భాశయ సమస్యలు, ప్రోస్టేట్ విస్తరణ వంటి అనేక సమస్యలకు మూల కారణం రక్తనాళ సమస్యలే అని విశ్లేషించారు. రక్తనాళ-ప్రథమ, ముందస్తు పరీక్షల పద్ధతులు శస్త్రచికిత్స అవసరాన్ని తగ్గించవచ్చని, దీర్ఘకాల ఆరోగ్యం సాధ్యమని చెప్పారు.

సమావేశం ముగింపులో, ప్రతి నిపుణుడు ముందస్తు జాగ్రత్త, జీవనశైలి మార్పులు మరియు సమగ్ర వైద్య పద్ధతులు దీర్ఘాయువు కోసం కీలకమని గుర్తు చేశారు. రక్తనాళ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా వృద్ధాప్య సమస్యలను తగ్గించవచ్చని, వ్యక్తులు ఆరోగ్యవంతంగా వృద్ధాప్యాన్ని అనుభవించగలరని ఆశాభావంగా అన్నారు.

## అన్నపూర్ణ కళాశాలలో డాల్బీ అట్మాస్ 7.1.4 ప్రారంభం



హైదరాబాద్‌లోని అన్నపూర్ణ కళాశాలలో ప్రసిద్ధ నటుడు, నిర్మాత నాగార్జున అక్కినేని మరియు అకాడమీ అవార్డు గెలుచుకున్న సంగీత దర్శకుడు ఎం. ఎం. కీరవాణి డాల్బీ అట్మాస్ 7.1.4 హెచ్‌ఈ మిక్స్ సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సదుపాయం ప్రొఫెషనల్ సౌండ్ విద్యా మరియు ఇంటెన్సివ్ ఆడియో ప్రొడక్షన్‌లో మైలురాయి అని పేర్కొన్నారు.

ఈ సదుపాయం ద్వారా విద్యార్థులు, అల్యూమినీ, సౌండ్ డిజైనర్లు ప్రపంచస్థాయి ఆడియో మిక్సింగ్, మాస్టరింగ్ లో నిపుణులు అవ్వగలుగుతారు. 7.1.4 హెచ్‌ఈ సౌండ్ స్టూడియో విద్యార్థులకు స్థల-ఆధారిత ఆడియో మరియు సమకాలీన సౌండ్ డిజైన్ పద్ధతులను పూర్తిగా అన్వేషించడానికి అవకాశం ఇస్తుంది.

నాగార్జున అక్కినేని మాట్లాడుతూ, "సినిమా సాంకేతికత మీద ఆధారపడుతుంది. సంగీతం సినిమాకు ప్రాణం ఇస్తుంది. మా కళాశాలలో విద్యార్థులు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించగలుగుతారు" అని అన్నారు. కీరవాణి, ఆడియో డెమోను ఆసక్తిగా చూసి, విద్యార్థులకు సౌండ్ డిజైన్ లో భావన, సృష్టికళపై అవగాహన ఇచ్చారు.

వీరిద్వారా, ఈ సదుపాయం విద్యార్థులకు సృజనాత్మకతను ప్రేరేపించి, శ్రద్ధతో పనిచేయగల సామర్థ్యాన్ని పెంచుతుంది. ప్రపంచస్థాయి వాతావరణంలో విద్యార్థులు ప్రయోగించి, తమ సృష్టికళను నిర్మించగల అవకాశాన్ని పొందుతారు అని పేర్కొన్నారు.

ఈ సదుపాయం వినియోగదారులకు కేవలం శ్రవణ అనుభవాన్ని మాత్రమే కాదు, పరిశోధన, వినూత్నత, మరియు సాంకేతిక నైపుణ్యాలను కూడా అందిస్తుంది. విద్యార్థులు వివిధ సినిమాల కోసం వాస్తవికమైన, లీనమయ్యే ఆడియో అనుభవాలను రూపొందించడం నేర్చుకుంటారు. ఇది, సౌండ్ ఎఫెక్ట్, మ్యూజిక్ మిక్సింగ్, డైలాగ్ క్లారిటీ మరియు స్పేషియల్ ఆడియో మాస్టరింగ్ వంటి అన్ని అంశాలను కవర్ చేస్తుంది.

అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు ఈ సదుపాయం ద్వారా స్థానిక మరియు అంతర్జాతీయ ప్రమాణాల వద్ద ఆడియో ప్రొడక్షన్ నైపుణ్యాలను అభ్యసించవచ్చు. డాల్బీ అట్మాస్ 7.1.4 సాంకేతికత వలన వినియోగదారులకు సౌండ్‌లో పరిమాణం, స్థానం, లోతు మరియు స్పష్టత పెరుగుతుంది. ఇది సినిమా, వెబ్ సిరీస్, డాక్యుమెంటరీ, మరియు గేమింగ్ పరిశ్రమలలో నిపుణులుగా ఎదగడానికి దోహదం చేస్తుంది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, అల్యూమినీ, ఫ్యాకల్టీ సభ్యులు సదుపాయాన్ని పరిశీలించి, భవిష్యత్తులో దీన్ని సృజనాత్మక ప్రయోగాలకు ఉపయోగించే అవకాశాలను చర్చించారు. నాగార్జున అక్కినేని మరియు కీరవాణి వారి సూచనలు మరియు సలహాలు ఇవ్వడం ద్వారా విద్యార్థులకు మోటివేషన్ అందించారు.

అంతేకాక, ఈ సదుపాయం ప్రాంతీయ సాంకేతిక విద్యకు కొత్త దిశను ఇస్తుంది.

### బంగారం ధరల తాజా అప్‌డేట్



హైదరాబాద్‌లో బంగారం ధరలు నిన్నగా పెరుగుతున్నాయి, మార్జిన్ లేకుండా 24 క్యారెట్ల బంగారానికి సుమారు ₹15,792--₹15,806 ప్రతి గ్రాము, 22 క్యారెట్లకు ₹14,476–₹14,490 ప్రతి గ్రాము వరకూ నమోదయ్యాయి, గత రోజు నుంచి కొద్దిగా పెరుగుదల ఉంది. ఇదిలో జ్యువెలరీ ధరలు, జీఎస్టీ మరియు మరమ్మత్తు ఛార్జీలు లేవు - అవి చివరి ధరను పెంచుతాయి. వెండి ధర కూడా ఈ రోజు కొంచెం పెరిగి ఉంటుంది. ఈ గౌనం ధరలు అంతర్జాతీయ మార్కెట్, ద్రవ్యోల్బణం, డాలర్ మార్పిడి రేట్లు వంటి అంశాలతో ప్రభావితం అవుతాయి, అందుకే కొనుగోలు ముందే తాజా రేటును చెక్ చేసుకోవడం మంచిది.

## భారత్‌లో మొదటి బ్రిక్స్ షెర్పా సమావేశం




భారత్ అధ్యక్షతలో తొలి బ్రిక్స్ షెర్పా మరియు ఉప షెర్పా సమావేశం న్యూఢిల్లీలో ప్రారంభమై, సభ్య దేశాల ప్రతినిధులు కీలక అంశాలపై చర్చలు జరుపుతున్నారు. ప్రజాకేంద్రీకృతం, మానవత్వానికి ప్రాధాన్యం అనే ప్రధానమంత్రి దృష్టిని ఆధారంగా చేసుకుని, స్థైర్యం, నవోత్తేజం, సహకారం మరియు స్థిరత్వం లక్ష్యంగా భారత్ తన అధ్యక్షత ప్రాధాన్యాలను వివరించింది. ఆర్థిక, అభివృద్ధి మరియు ప్రపంచ పాలన రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం, అలాగే ఈ ఏడాది జరగనున్న మంత్రిస్థాయి సమావేశాలు మరియు శిఖరాగ్ర సమావేశానికి పునాది వేయనుంది.

## హిసెన్స్ భారతదేశంలో మొదటి తయారీ కేంద్రం ప్రారంభం




హిసెన్స్, ఇలక్ట్రానిక్స్ మరియు హోమ్ అప్లయన్సెస్‌లో గ్లోబల్ లీడర్, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సిటీలో ఇంప్యాక్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీస్‌తో భాగస్వామ్యంగా తన తొలి భారతీయ తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ ఆధునిక కేంద్రం రూమ్ ఎయిర్ కండీషనర్‌ల ఉత్పత్తికి ప్రత్యేకంగా వినియోగం అవుతుంది మరియు భవిష్యత్‌లో వాషింగ్ మెషీన్లు, ఎల్‌ఈడీ టీవీల ఉత్పత్తికి విస్తరించబడుతుంది. ఈ కేంద్రం స్థానిక ఉత్పత్తి, సరఫరా చైన్ సమర్థతను బలోపేతం చేసి, 'మేక్ ఇన్ ఇండియా' విధానంతో సుమతిస్తుంది. మొదటి దశలో 7,50,000 యూనిట్ల వార్షిక సామర్థ్యం ఉంట మరియు, రాబోయే 12--24 నెలల్లో 1,500 మందికి ఉద్యోగావకాశాలు సృష్టించనుంది.

## సైంజీన్-జాన్స్ హాప్కిన్స్ డ్రగ్ డిస్కవరీ భాగస్వామ్యం

Syngene

సైంజీన్ ఇంటర్నేషనల్, జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీతో కలిసి ప్రారంభ దశ డ్రగ్ డిస్కవరీ ప్రోగ్రాములను వేగవంతం చేయడానికి కొత్త భాగస్వామ్యాన్ని ప్రకటించింది. సైంజీన్ సిన్‌వెంట్ ప్లాట్‌ఫాం మరియు కనెక్టర్ మోడల్ ద్వారా విశ్లేషణ, మందు రసాయన శాస్త్రం, ఔషధ మేటాబాలిజం, టాక్సికాలజీ మరియు ప్రాథమిక అభివృద్ధి అన్ని దశలను సమగ్రంగా కవర్ చేస్తాయి. ఈ భాగస్వామ్యం పరిశోధనలను వ్యూహాత్మక పెట్టుబడిదారులు, ఫార్మా భాగస్వాములు మరియు లైసెన్సింగ్ అవకాశాలతో అనుసంధానించి, ఆవిష్కరణలను క్లినికల్ ఉపయోగకరమైన మందులుగా మార్చే వేగాన్ని పెంపొందిస్తుంది.

## అనువ్ జైన్ హైదరాబాదులో సంగీత సాయంత్రం



సింగర్-సాంగ్‌రైటర్ అనువ్ జైన్ తన దస్తఖత్ వరల్డ్ టూర్ భారతభాగాన్ని హైదరాబాదులో ఘనంగా ప్రదర్శించాడు. ఎఘఎ Innovation మరియు ట్రైబ్‌వైబ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో జరిగిన ఈ ప్రదర్శనకు వేలాదిగా సంగీత ప్రేమికులు హాజరై, అతని హృదయస్పర్శ గీతాలతో కూడిన సెట్‌లిస్ట్ 'బారిశేన్', 'అలాగ్ ఆస్మాన్', 'హుస్న్', 'జో తుం మేరే హో' వంటి హిట్‌లను ఆస్వాదించారు. ఈ కార్యక్రమం మినిమలిస్ట్, భావోద్వేగ కథ చెప్పడం తో ప్రత్యేకంగా, ప్రేక్షకులకు వ్యక్తిగత అనుభవాన్ని అందించింది. ఋఖ్రఘెఫ్రు టూర్ మరిన్ని భారతీయ నగరాల్లో, తరువాత అంతర్జాతీయంగా కొనసాగనుంది, అభిమానులను అనువ్ జైన్ సంగీతంతో మరింత దగ్గరగా కలిపే లక్ష్యంతో.

## అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం పీజీ ప్రవేశాలు

Azim Premji University

అజీమ్ ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం బెంగళూరు, భోపాల్ మరియు రాంచీ ప్రాంగణాల్లో వచ్చే విద్యాసంవత్సరానికి పీజీ కార్యక్రమాల దరఖాస్తులను ఆహ్వానించింది. అభివృద్ధి, విద్య, చిన్నపిల్లల సంరక్షణ, ఆర్థిక శాస్త్రం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పు మరియు స్థిరత్వం వంటి విభాగాల్లో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తరగతి బోధన, ప్రాజెక్టులు మరియు క్షేత్ర అనుభవం ద్వారా సమకాలీన సామాజిక, ఆర్థిక మరియు పర్యావరణ సవాళ్లను లోతుగా అర్థం చేసుకుంటారు. విభిన్న విద్యా నేపథ్యాలున్న పట్టభద్రులు విద్య, అభివృద్ధి, ఆర్థికశాస్త్రం, ప్రజారోగ్యం, వాతావరణ చర్యల రంగాల్లో భవిష్యత్ అవకాశాలను కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల చివరి తేదీ 22 ఫిబ్రవరి 2026.

## బిసిజి -భారత్‌లో జాతీయ కృత్రిమ మేధా వ్యూహం

BCG BOSTON CONSULTING GROUP

భారతదేశంలో కృత్రిమ మేధా (ఏఐ) విస్తరణను సమగ్రంగా అమలు చేయడానికి బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) కీలక పాత్ర పోషిస్తోంది. ఏఐ ప్రభావ శిఖర సభలో బిసిజి ప్రభుత్వ, పరిశ్రమ, అంతర్జాతీయ నిపుణులతో కలిసి జాతీయ ఏఐ వ్యూహం, రంగ అమలు మార్గదర్శకాలు, నైపుణ్య అభివృద్ధి, హెల్త్‌కేర్, వ్యవసాయం, విద్య, ఆర్థిక సేవలలో ఏఐ వినియోగం వంటి అంశాలను చర్చిస్తుంది. బిసిజి రెండు ప్రధాన నివేదికలను ప్రారంభిస్తుంది: ఒకటి జాతీయ ఏఐ వ్యూహానికి మరియు అమలుకు మార్గదర్శక పుస్తకం, మరియు మరొకటి వివిధ రంగాల్లో ఏఐ ద్వారా ఉద్యోగ, వృద్ధి మరియు అవకాశాల సృష్టి పై నివేదిక. సంస్థ ఈ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ, అభివృద్ధి సంస్థలు మరియు పరిశ్రమలతో కలిసి ఏఐ లక్ష్యాలను సమగ్ర, బాధ్యతాయుతమైన ప్రభావంగా మార్చేందుకు సహకరిస్తుంది.

## విద్యా వాహిని విద్యా ప్రతిభ ఉత్సవం




హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ విద్యా వాహిని కార్యక్రమం ద్వారా గ్రామీణ పాఠశాలల విద్యార్థుల కోసం సాంకేతిక, వైజ్ఞానిక, ఇంజనీరింగ్, గణితం పాఠ్యాంశాలలో అనుభవాత్మక విద్యను అందిస్తోంది. ఇన్నోఫెస్ట్ 2026 లో 16 జిల్లాల 45 విద్యార్థులు తమ సృజనాత్మక శాస్త్ర నమూనాలను ప్రదర్శించి, వాస్తవ సమస్యలకు పరిష్కారాలు సూచించారు. విద్యా వాహిని ప్రస్తుతం 26 జిల్లాలలో 364 పాఠశాలల్లో సుమారు 50,000 మంది విద్యార్థులకు ప్రయోజనం అందిస్తోంది. మొబైల్ సైన్స్ ల్యాబ్, ల్యాబ్ ఆన్ బైక్, సైన్స్ లైబ్రరీల ద్వారా గ్రామీణ తరగతులకు ఆధునిక శాస్త్ర వనరులు అందిస్తూ, సమాన అవకాశాలతో భవిష్యత్ నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఉంది.




# తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు రాను



● అవిశ్వాస తీర్మానంపై ఓం బిర్లా కీలక నిర్ణయం ● ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా 118 మంది ఎంపీలు సంతకాలు
● స్పీకర్ ఓం బిర్లా వ్యవహారశైలిపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు
●నియమాలను పాటించని కాంగ్రెస్‌కు స్పీకర్‌పై అవిశ్వాసం చెప్పే నైతిక హక్కు లేదన్న బిజేపీ

న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యే వరకు సభకు రాకూడదని నిర్ణయించుకున్నారు. తనపై వచ్చిన అవిశ్వాస నోటీసు పరిష్కారం అయ్యే వరకు సభా కార్యక్రమాలకు హాజరుకావద్దని ఓం బిర్లా నైతిక కారణాలపై నిర్ణయం తీసుకున్నట్లు పార్లమెంట్ వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విపక్షాలు ఈ ఉదయం లోక్‌సభ స్పీకర్పై అవిశ్వాస తీర్మానం నోటీసు సమర్పించాయి. లోక్‌సభ నియమావళి 94జ ప్రకారం ఈ నోటీసును మధ్యాహ్నం 1:14 గంటలకు సమర్పించినట్లు కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ తెలిపారు. మొత్తం 118 మంది ఎంపీలు ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా సంతకాలు చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు కూడా!
స్పీకర్ ఓం బిర్లా వ్యవహారశైలిపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. సభను ఆయన పక్షపాత ధోరణితో నడుపుతున్నారని, ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశాలు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని నోటీసులో పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు కూడా అనుమతి నిరాకరించారని తెలిపారు.
ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం : ఇదే సమయంలో ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం కూడా ఏకపక్ష నిర్ణయమని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. స్పీకర్ వ్యాఖ్యలు రాజ్యాంగ పదవికి తగినవిగా లేవని, సభలో తటస్థంగా వ్యవహరించాల్సిన బాధ్యతను ఆయన విస్మరించారని విమర్శించాయి. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు హాజరుకావొద్దని స్పీకర్ సూచించినట్లు వచ్చిన సమాచారం కూడా వివాదానికి దారి తీసింది. మహిళా ఎంపీలు దాడి చేసే అవకాశం ఉందనే సమాచారంతోనే ఈ సూచన చేశామని బిర్లా ప్రకటించినప్పటికీ, దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇది సభా గౌరవాన్ని దెబ్బతీసే ప్రకటనగా అభివర్ణించాయి. ఈ నేపథ్యంలో తనపై వచ్చిన అవిశ్వాస నోటీసును పరిశీలించాలని లోక్‌సభ సెక్రటరీ జనరల్కు స్పీకర్ ఆదేశాలు ఇచ్చారు. నోటీసును నియమావళి ప్రకారం అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని లోక్‌సభ కార్యాలయ వర్గాలు తెలిపాయి. నిబంధనల ప్రకారం అవసరమైన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఈ అంశంపై సభలో చర్చ జరిగే అవకాశం ఉంది.
కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టిన బీజేపీ
ఇక ఈ పరిణామాలపై అధికార పార్టీ బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తింది. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర మాట్లాడుతూ, "సభ నియమాలను పాటించకుండా వ్యవహరించే కాంగ్రెస్కు స్పీకర్పై అవిశ్వాసం చెప్పే నైతిక హక్కు లేదు" అని విమర్శించారు. గతంలో తమిళనాడుకు చెందిన ఒక న్యాయమూర్తిపై కాంగ్రెస్ ఇంపీచ్మెంట్ ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. దీపం కేసులో సుప్రీంకోర్టు తీర్పును ప్రస్తావిస్తూ కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టారు.

అయితే కాంగ్రెస్ మాత్రం తన ఆరోపణలపై నిలదొక్కుకుంది. సభలో ప్రతిపక్షాల స్వరం అణచివేస్తున్నారని, ప్రజాస్వామ్య సంప్రదాయాలు దెబ్బతింటున్నాయని అంటోంది. స్పీకర్ పదవిలో తటస్థత అత్యంత ముఖ్యమని, అది పాటించకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేసింది. మొత్తానికి లోక్‌సభ స్పీకర్పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇవ్వడం అరుదైన పరిణామం కావడంతో దేశవ్యాప్తంగా రాజకీయంగా ఇది పెద్ద చర్చకు దారి తీసింది. స్పీకర్ నిర్ణయం, సెక్రటేరియట్ పరిశీలన, తదుపరి సభా ప్రక్రియలపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది. రాబోయే రోజుల్లో పార్లమెంట్లో ఈ అంశంపై తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది.

# స్పీకర్ ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

● లోక్ సభ సెక్రటేరియట్‌కు నోటీసులిచ్చిన కాంగ్రెస్ ● రూల్ 94సీ కింద నోటీసు ఇచ్చామన్న కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్
● ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదంటూ ఆగ్రహం



న్యూఢిల్లీ : లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను పదవి నుంచి తొలగించాలంటూ కాంగ్రెస్ పార్టీ అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభ సెక్రటరీ జనరల్కు కాంగ్రెస్ ఎంపీలు నోటీసులు అందించారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ తదితర పార్టీలకు చెందిన 118 మంది ఎంపీలు నోటీసులపై సంతకాలు చేసినట్లు హస్తం పార్టీ వర్గాలు చెప్పాయి.కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మీడియాతో మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 94-జ ప్రకారం స్పీకర్ను అవిశ్వాస తీర్మానం పెట్టే హక్కు ఉందని చెప్పారు. "ఈరోజు మధ్యాహ్నం 1:14 గంటలకు స్పీకర్పై అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నోటీసు సమర్పించాం. మొత్తం 118 మందికి పైగా ఎంపీలు దీనిపై సంతకాలు చేశారు. సభలో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదు. ప్రజా సమస్యలు లేవనెత్తే హక్కును పదేపదే నిరాకరిస్తున్నారు" అని ఆయన ఆరోపించారు.
అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వడానికి కారణాలేంటి?
ప్రతిపక్షాల ఆరోపణల ప్రకారం, ఇటీవల జరిగిన పలు సంఘటనలు ఈ నిర్ణయానికి దారితీశాయి. రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. చైనా సరిహద్దు ఉద్రిక్తతలపై జనరల్ నరవణే స్మృతులను ప్రస్తావించేందుకు రాహుల్ ప్రయత్నించినప్పటికీ, స్పీకర్ అనుమతించలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.
బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకపోవడాన్ని కూడా!
అదేవిధంగా, ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం కూడా పెద్ద వివాదంగా మారింది. తమ రాజ్యాంగ హక్కులను వినియోగించుకుంటే ఈ చర్యలు తీసుకున్నారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. మాజీ ప్రధానమంత్రులపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దుబేపై చర్యలు తీసుకోకపోవడాన్ని కూడా ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. ఇంకా, కొందరు కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవచ్చన్న సమాచారంతో ప్రధాని నరేంద్ర మోదీ సభకు రాకూడదు అందాలని తాను సూచించానని స్పీకర్ ఓం బిర్లా చేసిన వ్యాఖ్యలు సభలో ప్రతిపక్షాలను ఆగ్రహం కలిగించాయి. ఈ వ్యాఖ్యలు స్పీకర్ వ్యవహారశైలిపై సందేహాలు కలిగిస్తున్నాయని వారు అంటున్నారు.
స్పీకర్ పట్ల వ్యక్తిగత గౌరవం ఉన్నా!
కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ సోషల్ మీడియా వేదిక ఎక్స్లో స్పందిస్తూ, "స్పీకర్ పట్ల వ్యక్తిగత గౌరవం ఉన్నా, ప్రతిపక్షానికి అవకాశాలు నిరాకరించడం బాధాకరం. అసాధారణ పరిస్థితుల్లోనే ఈసారి అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చింది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మాత్రం కాస్త భిన్నంగా స్పందించింది. ముందుగా స్పీకర్కు లేఖ రాసి తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచించింది. రెండు నుంచి మూడు రోజుల్లో స్పందన రాకపోతే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తామని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ తెలిపారు. "మా ఎంపీలందరూ సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ముందుగా నిరసన లేఖ ఇవ్వాలి. స్పందన లేకపోతే తదుపరి చర్యలు తీసుకోవచ్చు" అని ఆయన అన్నారు.ప్రస్తుతం ఈ పరిణామం లోక్‌సభలో రాజకీయ ఉద్రిక్తతలకు దారితీసింది. స్పీకర్పై అవిశ్వాస తీర్మానం చాలా అరుదుగా వస్తుంది. ఇలాంటి చర్యలు సాధారణంగా అసాధారణ పరిస్థితుల్లోనే తీసుకుంటారు. దీంతో ఈ పరిణామం పార్లమెంట్ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. మొత్తానికి, స్పీకర్ వ్యవహారశైలిపై ప్రశ్నలు లేవనెత్తుతున్న ప్రతిపక్షాలు ఒకవైపు, తమ నిర్ణయాన్ని సమర్థించుకునే అధికార పక్షం మరోవైపు ఉండటంతో లోక్‌సభ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో అవిశ్వాస నోటీసుపై స్పీకర్ కార్యాలయం ఎలాంటి చర్యలు తీసుకుంటుందన్నది కీలకంగా మారింది.

# రూ.3.25 లక్షల కోట్లతో 114 రఫేల్ యుద్ధవిమానాలు



● అతి పెద్ద రక్షణ ఒప్పందానికి ఈ వారమే డీల్! ● 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
● హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు

న్యూఢిల్లీ : భారత రక్షణ రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్కు చుక్కలు చూపించిన రఫేల్ యుద్ధ విమానాలను భారీ సంఖ్యలో కొనుగోలు చేసేందుకు భారత్ సిద్ధమైంది. ఇందుకోసం ఫ్రాన్స్ తో అతిపెద్ద రక్షణ ఒప్పందం కుదుర్చుకోనుంది. 3 లక్షల 25 వేల కోట్ల వ్యయంతో 114 రఫేల్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల 18న భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఈ ఒప్పందానికి రక్షణ మంత్రిత్వ శాఖ ఈ వారమే ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఒకవేళ ఈ డీల్ ఖరారైతే దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలుస్తుంది. అంతేకాకుండా ప్రపంచంలోనే ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విమానాలను అత్యధికంగా నిర్వహించే దేశంగా భారత్ అవతరిస్తుంది.
176కు రఫేల్ విమానాల సంఖ్య : ఈ కొనుగోలు ఒప్పందంలో 114 రఫేల్ యుద్ధ విమానాల్లో 88 సింగిల్ సీటర్ కాగా, 26 ట్విన్ సీటర్ యుద్ధ విమానాలు ఉన్నాయి. ఈ డీల్లో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే దాదాపు 100 విమానాలను భారత్‌లోనే తయారు చేస్తారు. దీనివల్ల అత్యాధునిక 'ఫైటర్ జెట్ టెక్నాలజీ' మన దేశానికి బదిలీ అవుతుంది. మేక్ ఇన్ ఇండియా కల సాకారానికి మరో అడుగు ముందుకు పడుతుంది. వాయుసేన అవసరాల దృష్ట్యా, సుమారు 18 విమానాలను ఫ్రాన్స్ నేరుగా ఫ్లై-అవే కండిషన్లో అందజేస్తుంది. భారత్ వద్ద ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలు ఉన్నాయి. 2024 డిసెంబర్లో రఫేల్ జ వేరియంట్ భారత వైమానిక దళంలోకి చేరింది. ఆ తర్వాత 26 నేవల్ వేరియంట్లను భారత్ ఆర్డర్ చేసింది. ఇందులో మి వెర్షన్ విలువ రూ. 63 వేల కోట్లుగా తెలుస్తోంది. కొత్త యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తే మొత్తం రఫేల్ విమానాల సంఖ్య 176కు పెరుగుతుంది.
'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకం
పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా గత ఏడాది మే నెలలో భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో రఫేల్ యుద్ధ విమానాలు కీలకంగా వ్యవహరించాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో రఫేల్ యుద్ధ విమానాలు ఎస్ సి ఏఎల్ పి క్షిపణులను ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇవి సుమారు 250 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న శత్రువుల బంకర్లు, కమాండ్ సెంటర్లు లేదా స్థావరాలను అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేయగలవు. రఫేల్ యుద్ధ విమానానికి ఉన్న అత్యంత ముఖ్యమైన రక్షణ వ్యవస్థ స్పెక్ట్రా. ఇది శత్రువుల రాడార్లు, లేజర్లు, క్షిపణుల నుంచి వచ్చే ముప్పులను ముందే గుర్తిస్తుంది. శత్రువుల రాడార్ సిగ్నల్స్‌ను జామ్ చేయడం ద్వారా విమానం ఎక్కడుందో తెలియకుండా మభ్యపెడుతుంది. దీనివల్ల రఫేల్ శత్రువుల కంటికి చిక్కకుండా దాడులు చేయగలదు.లద్దాఖ్లో వాస్తవాధీన రేఖ వెంబడి కూడా రఫేల్ విమానాలను భారత్ గతంలో మోహరించి చైనా కదలికలపై నిఘా పెట్టింది. రఫేల్ యుద్ధ విమానం గగనతలంలోనూ, భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించేందుకు మిటియోర్, హ్యామర్ క్షిపణులను ప్రయోగిస్తుంది. రఫేల్ యుద్ధ విమానం =డీజా2 యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే అనే అధునాతన రాడార్ను కలిగి ఉంటుంది. ఇది ఒకేసారి అనేక శత్రు లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. ఇది చాలా తక్కువ ఎత్తులో ప్రయాణిస్తున్నప్పుడు కూడా స్పష్టమైన మ్యాపింగ్‌ను అందిస్తుంది. అంతేకాకుండా రఫేల్ మీకా అనే టార్గెటింగ్ వ్యవస్థ కలిగి ఉంటుంది. ఇది రాడార్ ఉపయోగించకుండానే శత్రు విమానాలను గుర్తించే ఒక అద్భుతమైన వ్యవస్థ.
హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు : రఫేల్ యుద్ధ విమానాల తయారీలో ప్రముఖ సంస్థ అయిన దసో ఏవియేషన్, భారత్కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ మధ్య గత ఏడాది జూన్లో నాలుగు చారిత్రాత్మక ఉత్పత్తి బదిలీ ఒప్పందాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, హైదరాబాద్లో ఒక అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ తయారీ కేంద్రంలో రఫేల్ యుద్ధ విమానానికి సంబంధించిన కీలకమైన నిర్మాణ భాగాలను తయారు చేస్తారు. ఇక్కడ నుంచి మొదటి ఫ్యూజ్లేజ్ విభాగాలు 2028 నాటికి బయటకు వస్తాయని తెలుస్తోంది.
స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి : మరోవైపు, భారత నౌకాదళం కేవలం దిగుమతులపైనే కాకుండా స్వదేశీ సాంకేతికతపై కూడా దృష్టి పెడుతోంది. ఇటీవలే నౌకాదళం కోసం ప్రస్తుతం స్వదేశీ 5వ తరం యుద్ధ విమానాలను అభివృద్ధి చేస్తోంది. వీటిని 'ట్విన్-ఇంజిన్ డెక్-బేస్డ్ ఫైటర్' (టీఈడీబీఎఫ్) అని పిలుస్తారు. ఇవి ప్రత్యేకంగా విమాన వాహక నౌకల డెక్ నుంచి పనిచేసేలా రూపొందిస్తున్నారు. వాయుసేన కోసం "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్" యుద్ధ విమానం ఎలా పనిచేస్తుందో, నౌకాదళం కోసం టీఈడీబీఎఫ్ అలా పనిచేస్తుందని రక్షణశాఖ వర్గాలు తెలిపాయి. భారత వైమానిక దళానికి ప్రస్తుతం 29 స్క్వాడ్రన్లు అందుబాటులో ఉన్నాయి. చైనా, పాకిస్థాన్ నుంచి పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఫ్రాన్స్ మెగా డీల్ భారత్కు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# నా పుస్తకం స్టేటస్ ఇదే

● 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ'పై ఎంఎం నరవణే ట్వీట్ ● 24 గంటల్లో రెండోసారి 'పెంగ్విన్' వివరణ
● ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకేలా ఉండవని చెప్పిన ప్రచురణ సంస్థ



న్యూఢిల్లీ: మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే పుస్తకం ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీపై రాజకీయపరమైన, న్యాయపరమైన దుమారం రేగుతోంది. పార్లమెంటు సమావేశాల్లోనూ ఈ పుస్తకమే హాట్ టాపిక్గా మారింది. ఆ బుక్ ఇంకా ప్రచురించ కాలేదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తుండగా, పుస్తకం ఇప్పటికే ప్రచురితమైందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అంటున్నారు. మార్కెట్లో ఆ పుస్తకాన్ని అమ్ముతున్నారని మంగళవారం ఉదయం ఆయన వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం నేపథ్యంలో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక రచయిత, మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే స్పందించారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదు. అది ప్రీ ఆర్డర్ దశలోనే ఉంది. ప్రచురణ అయిన బుక్, ప్రీ ఆర్డర్ దశలో ఉన్న బుక్ ఒకటి కావు' అంటూ ఎక్స్ వేదికగా 'పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా' విడుదల చేసిన ప్రకటనను ఆయన రీపోస్ట్ చేశారు. "నా పుస్తకం ప్రస్తుత 'స్టేటస్ ఇదే'" అని ఆ రీపోస్ట్లో ఎంఎం నరవణే కామెంట్ పెట్టారు. దీంతో ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని తేలిపోయింది.
24 గంటల్లో రెండోసారి పెంగ్విన్ వివరణ : ఎంఎం నరవణే రాసిన పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్లో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారని మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ అన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని మార్కెట్లో అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు. దీనికి స్పందనగా, మంగళవారం మళ్లీ పెంగ్విన్ వివరణను విడుదల చేసింది. ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని, అది మార్కెట్లో అందుబాటులో లేదని పునరుద్ఘాటించింది. 'ప్రీ ఆర్డర్ పుస్తకాలు, పబ్లిష్ అయిన పుస్తకాలు ఒకటి కావని తెలిపి చెప్పింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రీ ఆర్డర్ దశలోనే ఉందని పెంగ్విన్ స్పష్టం చేసింది. అధికారికంగా విడుదల చేసే, రిటైల్ వేదికల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన పుస్తకాలను మాత్రమే ప్రచురితమైనవిగా వాటిగా పరిగణిస్తామని వెల్లడించింది. ప్రీ ఆర్డర్ అనేది ప్రామాణికమైన పబ్లిషింగ్ పద్ధతి అని, రీడర్లు, రీటైలర్ల నుంచి అడ్వాన్స్ ఆర్డర్లను పొందేందుకు ఈ పద్ధతిని వినియోగిస్తామని పేర్కొంది. పెంగ్విన్ ఈ అంశంపై వివరణను విడుదల చేయడం గత 24 గంటల్లో ఇది రెండోసారి.
ఈ పుస్తకాన్ని సర్కులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘన : ఈ అంశంపై సోమవారం రాత్రి కూడా పెంగ్విన్ ఓ వివరణను విడుదల చేసింది. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటివరకు ఆ పుస్తకాన్ని డిజిటల్ రూపంలో కానీ, ప్రింట్ రూపంలో కానీ తాము ప్రచురించలేదని తెలిపింది. ఆ బుక్ను ఎక్కడా తాము విడుదల చేయలేదని తేల్చి చెప్పింది. ఒకవేళ ఎవరైనా ఆ పుస్తకంలోని భాగాలను సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తే కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడిన వారు అవుతారని పేర్కొంది.
ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు
మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే ప్రచురణ కాని పుస్తకాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని ఆరోపణతో ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ను నమోదు చేశారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం ప్రచురణకు భారత రక్షణ శాఖ నుంచి అనుమతి లభించలేదని, అదే టైటిల్తో కూడిన పుస్తకం కాపీని సోషల్ మీడియాలో ఎవరైనా వ్యాప్తి చేసే ఆలోచనను లేదని ఢిల్లీ పోలీసులు సోమవారం హెచ్చరించారు. ఆ పుస్తకం ప్రచురణ కోసం పబ్లిషింగ్ కంపెనీ పెంగ్విన్ ర్యాండమ్ హౌజ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్కు ఇంకా అధికారిక అనుమతులు మంజూరు కాలేదని తేల్చి చెప్పారు. ఇంకా ప్రచురితం కాని ఆ పుస్తకం పీడీఎఫ్ కాపీలను పలు వెబ్సైట్లు, ఆన్లైన్ మార్కెటింగ్ వెబ్సైట్లలో ప్రదర్శిస్తున్నారని తాము గుర్తించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు. దీనిపై తమ స్పెషల్ సెల్ కేసును నమోదుచేసుకొని, సమగ్రంగా దర్యాప్తు చేస్తోందన్నారు. ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకాన్ని ప్రచురణ కాకముందే ఉద్దేశపూర్వకంగా లీక్ చేశారా? ఈ తరహా పుస్తకాల ప్రచురణ కోసం ప్రభుత్వ అనుమతులను పొందాలనే నిబంధనను ఉల్లంఘించారా? అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు చెప్పారు.
బుక్ విడుదలైందని 2023లోనే నరవణే ట్వీట్ : రాహుల్ గాంధీ
ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తకం గురించి లోక్‌సభ ఆవరణలో మంగళవారం ఉదయం రాహుల్ గాంధీ కీలక కామెంట్స్ చేశారు. తన పుస్తకం అందుబాటులోకి వచ్చిందని, చదివి ఎంజాయ్ చేయాలని కోరుతూ స్వయంగా ఎంఎం నరవణే 2023లోనే ఒక ట్వీట్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని చూస్తుంటే పుస్తక ప్రచురణ సంస్థ పెంగ్విన్, ఎంఎం నరవణేలలో ఎవరో ఒకరు అబద్ధం చెబుతున్నారని అనిపిస్తోందన్నారు. ఈ ఇద్దరు నిజం చెప్పే అవకాశమే లేదని రాహుల్ పేర్కొన్నారు. అలాంటప్పుడు ఈ బుక్ అమెజాన్లో అందుబాటులో ఉందంటూ, దాన్ని కొనండి అని కోరుతూ గతంలో ఎంఎం నరవణే ఎందుకు ట్వీట్ చేశారని ఆయన ప్రశ్నించారు. తాను పెంగ్విన్ కంటే ఎంఎం నరవణేనే ఎక్కువగా నమ్ముతానని రాహుల్ గాంధీ తెలిపారు. మొత్తం మీద పుస్తకంలో నరవణే రాసిన పలు అంశాలు మోదీ సర్కారును అసౌకర్యానికి గురి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఈ బుక్కి ఎవరు నిజం చెబుతున్నారో మీరే తేల్చాలని మీడియాకు రాహుల్ సూచించారు.

## 12న దేశవ్యాప్త బంద్

●చలో భారత్‌కు కార్మిక సంఘాల పిలుపు
●నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం మరోసారి పోరుబాట

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం మరోసారి పోరుబాట పట్టింది. ఈ నెల 12న జరిగే దేశవ్యాప్తంగా సమ్మెకు పిలుపునివ్వడంతో రవాణా, బ్యాంకింగ్, పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో కార్యకలాపాలు నిలిచిపోయే అవకాశం ఉంది. ఈ నిరసన కేవలం ఒక ప్రాంతానికో లేదా రంగానికో పరిమితం కాకుండా, కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న అన్ని ప్రధాన కార్మిక సంఘాలు, వామపక్ష అనుబంధ సంస్థల మద్దతుతో ఉధృతంగా సాగనుంది.ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని నిరసనకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న 29 కీలక కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన ఈ కొత్త నిబంధనలు కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉన్నాయని వారు ఆరోపిస్తున్నారు.

## సీఎం చంద్రబాబుతో క్రికెట్ దిగ్గజం సచిన్ భేటీ



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ మధ్య జరిగిన మర్యాదపూర్వక భేటీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబును, ఢిల్లీ విమానాశ్రయంలో సచిన్ టెండూల్కర్ యాదృచ్ఛికంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరూ కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. సీఎం చంద్రబాబును కలవడం పట్ల సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంపై ఆయన ట్వీట్ చేస్తూ.. 'చంద్రబాబు నాయుడు గారిని కలవడం గొప్ప అనుభూతిని ఇచ్చింది. ఆయన ఎప్పుడూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు. సచిన్తో దిగిన ఫోటోను సీఎం చంద్రబాబు కూడా తన ట్విట్టర్ (ఎ) ఖాతాలో పంచుకున్నారు. 'ఢిల్లీ విమానాశ్రయంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ను కలవడం చాలా సంతోషంగా ఉంది' అని ఆయన రాసుకొచ్చారు. ఈ భేటీపై రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ఇద్దరు దిగ్గజాలు ఒకే ఫ్రేమ్లో కనిపించడంతో అభిమానులు, కార్యకర్తలు పండగ చేసుకుంటున్నారు.

## మణిపూర్‌లో మళ్లీ హింస

సాయుధ గ్రూపుల ఇళ్లకు నిప్పు, మళ్లీ కర్ఫ్యూ



ఢిల్లీ : మణిపూర్లో మళ్లీ హింస మొదలైందా? ఈసారి సాయుధ బలగాలను కొన్నివర్గాలు టార్గెట్ చేశాయా? శాంతి భద్రతల నేపథ్యంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టిందా? కొన్ని ప్రాంతాల్లో మళ్లీ కర్ఫ్యూ విధించిందా? అవుననే అంటున్నాయి బలగాలు. మళ్లీ అల్లర్లు చెలరేగడానికి కారణమేంటి?
మణిపూర్లో మళ్లీ చెలరేగిన హింస మణిపూర్లో మళ్లీ హింస చెలరేగింది. ఉఖ్రుల్ జిల్లాలో మంగళవారం ఉదయం సాయుధ గ్రూపులు ఇళ్లకు కొంతమంది నిప్పు పెట్టారు. ఆ జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిని దృష్టిలో ఉంచుకున్న ఆ రాష్ట్ర ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది.కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేలా ఫోటోలు, వీడియోలు పోస్టులు చేస్తున్న నేపథ్యంలో ఈ చర్యలకు దిగింది. సోమవారం మధ్యాహ్నం లిటాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ ఐజారంగా సభ జరిగింది. దీనికి ఉప ముఖ్యమంత్రితోపాటు రెండు వర్గాల కమ్యూనిటీ నాయకులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఇరువైపులా శాంతి కోసం అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు.
సాయుధ గ్రూపుల ఇళ్లకు నిప్పు, మళ్లీ కర్ఫ్యూ :సోమవారం రాత్రి లిటాన్ సరీఖోంగ్ గ్రామంలో సాయుధ గ్రూపుల ఇళ్లను తగులబెట్టారు కొందరు వ్యక్తులు. ఆ తర్వాత గాల్లోకి అనేక రౌండ్ల కాల్పులు జరిపారు. దీంతో కొంత ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. హింస పెరుగుతుందనే భయంతో చాలామంది గ్రామస్తులు అవసరమైన వస్తువులతో పారిపోయినట్టు కాంగ్ పోక్పి జిల్లాకు తరలిపోయారు.మెయిటీ-కుకి వివాదంలో నాగాలు ఎక్కువగా తటస్థంగా ఉన్నారు. అయినప్పటికీ స్థానిక ఘర్షణలో హింస చెలరేగడం ఆందోళనను రేకెత్తించింది. ఈ ఘటనలో తంగ్ఖుల్ నాగా వర్గానికి చెందిన 21 ఇళ్ళు, కుకి-జో వర్గానికి చెందిన మూడు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ద్విచక్ర వాహనాలతో కొన్ని ప్రభుత్వ గృహాలు ఉన్నాయి.ఉద్రిక్తతలు తీవ్రంగా కావడంతో మణిపూర్ ప్రభుత్వం ఉఖ్రుల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రజా భద్రత, శాంతికి ముప్పు కలిగిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఐదు రోజుల పాటు ఉత్తర్వులు అమలులో ఉంటాయని పేర్కొంది. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. అల్లర్ల మిగతా ప్రాంతాలకు వ్యాపించకుండా ఉండేందుకు బలగాలు మోహరించాయి.

## హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ రద్దుకు బిల్లు

●ఐటీ నిపుణులకు అమెరికా షాక్
●అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ప్రవేశపెట్టిన రిపబ్లికన్ ఎంపీ ● విదేశీ కార్మికుల వల్ల అమెరికన్ ఉద్యోగాలు దెబ్బతింటున్నాయన్న వాదన ● హెచ్-1బీ లబ్ధిదారుల్లో 80% మంది భారతీయులు, చైనీయులే




వాషింగ్టన్ : అమెరికాలో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడిన వేలాది మంది భారతీయ ఐటీ నిపుణులకు ఆందోళన కలిగించే పరిణామం చోటుచేసుకుంది. హెచ్-1బీ వీసా కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ అమెరికా ప్రతినిధుల సభలో కొత్త బిల్లు ప్రవేశపెట్టడం చర్చనీయాంశంగా మారింది. ఫ్లోరిడాకు చెందిన రిపబ్లికన్ ఎంపీ గ్రెగ్ స్టూబ్ ఎండింగ్ ఎక్స్‌ప్లాయిటేటివ్ ఇంపోర్టెడ్ లేబర్ ఎగ్జెంప్షన్స్ యాక్ట్ (ఎగ్జైల్ యాక్ట్) పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే హెచ్-1బీ వీసా విధానానికి పూర్తిగా ముగింపు పలికినట్లు అవుతుంది.అమెరికా పౌరుల ఉద్యోగ అవకాశాలను కాపాడటమే తమ లక్ష్యమని స్టూబ్ స్పష్టం చేశారు. కార్పొరేట్ సంస్థలు తక్కువ వేతనాలకు విదేశీ కార్మికులను నియమించుకుని అమెరికన్ యువతకు దక్కాల్సిన ఉద్యోగాలను దూరం చేస్తున్నాయని ఆరోపించారు. "విదేశీ కార్మికులకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల అమెరికా పౌరుల సంక్షేమం దెబ్బతింటోంది. మా దేశ యువత భవిష్యత్తును కాపాడాలంటే హెచ్-1బీ విధానాన్ని నిలిపివేయాల్సిందే" అని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికన్ డ్రీమ్ను తమ పిల్లలకు కాపాడాలంటే స్థానికులకు ముందుగా అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.ప్రస్తుతం హెచ్-1బీ వీసాలపై ఆధారపడి అమెరికాలో పనిచేస్తున్న వారిలో అధిక శాతం భారతీయులే ఉన్నారు. అధికారిక అంచనాల ప్రకారం 80 శాతం కంటే ఎక్కువ మంది భారతీయులు, చైనీయులే ఈ వీసాలను పొందుతున్నారు.




## మక్తల్ బీజేపీ నేత మరణంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

**సొంత పార్టీ నేతల ఒత్తిడే మహాదేవప్ప మరణానికి కారణం : సామా రామ్మోహన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మక్తల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత మహాదేవప్ప మరణంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటన వెనుక బీజేపీ అగ్రనేతల ఒత్తిడే ప్రధాన కారణమని టీపీసీసీ మీడియా, కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నేతల అంతర్గత రాజకీయాలే మహాదేవప్పను ఈ దశకు నెట్టాయని పేర్కొన్న ఆయన, ఈ ఘటనకు బీజేపీ రాష్ట్ర నాయకులు రాంచందర్ రావు, డీకే అరుణ రాజకీయ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సామ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "అధికార పార్టీ నుంచి ఒత్తిడి వస్తే బీజేపీ నేతలు ఇతర పార్టీలపై ఆరోపణలు చేస్తారు. కానీ సొంత పార్టీ నేతల ఒత్తిడి వల్లే ఒక బీజేపీ నేత ప్రాణాలు కోల్పోవడం అత్యంత దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు. మహాదేవప్పకు బీ--ఫారం ఇచ్చిన తర్వాత ఏమి జరిగిందన్న అంశాన్ని బీజేపీ నేతలే ప్రజలకు వివరించాలని ఆయన ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ఈ ఘటనను ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు."రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇంత దిగజారుడుతనానికి దిగడం బీజేపీకి తగదని" సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మహాదేవప్ప మరణానికి గల నిజమైన కారణాలు పూర్తిగా బయటకు రావాలని, దీనిపై సమగ్ర విచారణ జరగాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యం...

- తాయిలాలు కాదు, తాఖత్ చూపించాలి
- ప్రలోభాలకు లొంగకు... పట్టు బిగించు
- మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీల రాజకీయ భవితవ్యాన్ని తాయిలాలు, ప్రలోభాలతో కొనలేరని, ఇకపై బీసీలు తమ సంఖ్యా బలాన్ని తాఖత్‌గా మార్చి రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు బీసీలకు చారిత్రాత్మక అవకాశం అని పేర్కొన్న ఆయన, "ఈ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థలకే పరిమితం కావు... ఇవి బీసీల రాజకీయ దిశను నిర్ణయించే పోరాటం" అని స్పష్టం చేశారు. తాయిలాల రాజకీయాలకు చరమగీతం ఎన్నికలు రాగానే బీసీలను తాత్కాలిక లాభాలతో మోసగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటికి ఇకపై తావు లేకుండా చేయాలని గవ్వల భరత్ కుమార్ అన్నారు.

"తాయిలాలు కాదు... హక్కులు కావాలి. దయ కాదు... రాజ్యాధికారం కావాలి" అంటూ బీసీ యువత, మహిళలు, కార్మికులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా పట్టు భిగించాలి పార్టీలు మారినా, నాయకులు మారినా బీసీల పరిస్థితి మారలేదని విమర్శించారు. "ప్రలోభాలకు లొంగితే మళ్లీ మోసమే. పట్టు భిగిస్తేనే భవిష్యత్తు" అని హెచ్చరిస్తూ, బీసీలు తమ ఓటును ఆయుధంగా మార్చుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల నుంచే రాజ్యాధికారానికి బాట మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలు పెద్ద సంఖ్యలో పోటీ చేసి, గెలిచి తమ సత్తా చాటాలని ఆయన కోరారు.

స్థానిక సంస్థల నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకు బీసీలకు సరైన ప్రాతినిధ్యం రావాలంటే ఈ ఎన్నికలే పునాది అని చెప్పారు. బీసీల ఐక్యతే అసలైన శక్తి బీసీలు పార్టీలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా ఐక్యంగా నిలబడితే ఎవ్వరూ అడ్డుకోలేరని గవ్వల భరత్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. "రాజ్యాధికారమే మా లక్ష్యం. అది సాధించేవరకు మా పోరాటం ఆగదు" అని ఆయన స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీకి హైకోర్టులో రిలీఫ్

- నేటి వరకు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చేందుకు అనుమతి
- మున్సిపల్ శాఖ ఉత్తర్వులను కొట్టివేసిన హైకోర్టు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ బీజేపీకి హైకోర్టులో బిగ్ రిలీఫ్ దక్కింది. దినపత్రికల్లో బుధవారం వరకు కూడా ప్రకటనలు ఇచ్చేందుకు అనుమతి ఇచ్చింది. ఈ నెల 10,11 తేదీల్లో పేపర్లలో ప్రకటనలకు మున్సిపల్ శాఖ అనుమతి నిరాకరించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల ప్రకారం అనుమతిని రద్దు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిందంటూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను బీజేపీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ పై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం మున్సిపల్ శాఖ ఉత్తర్వులను కొట్టివేసింది.

ముందస్తు అనుమతి లేకుండా పత్రికల్లో ప్రకటనలు ఇస్తే చర్యలు:

కాగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ప్రచార ప్రకటనల విషయంలో తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ నెల 10, 11 తేదీలలో వార్తాపత్రికలలో ఎలాంటి అడ్వర్టైజ్‌మెంట్‌లు ప్రచురించాలన్నా జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. అభ్యర్థులు ప్రకటనల కోసం నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫారం పై పోటీలో ఉన్న అభ్యర్థి సంతకం తప్పనిసరిగా ఉండాలి. పేపర్లో ప్రచురించబోయే ప్రకటన అసలు ప్రతిని దరఖాస్తుతో జతచేయాలి.

దీని పై అభ్యర్థి ధ్రువీకరణ ఉండాలి. కలర్ ప్రకటన అయితే కలర్ జిరాక్స్, బ్లాక్ అండ్ వైట్ అయితే దాని జిరాక్స్ కాపీలను రెండు సెట్ల చొప్పున సమర్పించాలి. అభ్యర్థి తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లుగా తగిన ఆధారాన్ని దరఖాస్తుతో పాటు అందజేయాలని ఆంక్షలు పెట్టారు.

## నేడు ఉద్యోగులకు పెయిడ్ హాలీడే

**పోలింగ్ వినియోగించుకునే ఛాన్స్ ఇస్తూ కార్మిక శాఖ ఉత్తర్వులు జారీ**

తెలంగాణణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో నేడు జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల సాధారణ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోలింగ్ రోజును 'పెయిడ్ హాలిడే' (వేతనంతో కూడిన సెలవు)గా ప్రకటిస్తూ కార్మిక శాఖ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలోని అన్ని ఫ్యాక్టరీలు, దుకాణాలు, వాణిజ్య సంస్థలు, పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులందరికీ ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ (1974), తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ (1988) ప్రకారం ప్రభుత్వం పెయిడ్ హాలీడేను ప్రకటించింది. అదేవిధంగా పోలింగ్ సజావుగా సాగేందుకు, ఉద్యోగులకు సెలవు అమలయ్యేలా చూడాలని లేబర్ కమిషనర్, ఫ్యాక్టరీల డైరెక్టర్, అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిన అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఈ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించింది.

# మోడీతోనే ఓబీసీలకు న్యాయం

- ఓబీసీల న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలి
- చట్ట సభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలి
- కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- బీసీలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్లు అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్
- నినాదాలతో దద్దరిల్లిన ఏపీ భవన్ అంబేద్కర్ ప్రాంగణం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఓబీసీలకు ప్రధాని నరేంద్ర మోడీతోనే న్యాయం జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తెలంగాణ బీసీ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన ఏపీ భవన్ వేదికగా అంబేద్కర్ విగ్రహం దగ్గర పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ర్యాలీ అనంతరం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు హాజరైనారు ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య గారు మాట్లాడుతూ ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని కేంద్ర ప్రభుత్వం నేడు ఓబీసీల మీద దృష్టి సారించిందని ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని మోడీతోనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు ఓబీసీ డిమాండ్ల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి.

రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వారిగా లెక్కలు సేకరించాలి.ఈ సందర్భంగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓ బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు నేటికీ అందని ద్రాక్ష లాగా ఉండటం దురదృష్టకరం గతంతో పోలిస్తే గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిర్విరామంగా జరుగుతున్న ఓబీసీల ఉద్యమ ఫలితంగా నేడు అన్ని పార్టీలు ఓబీసీలను అక్కను చేర్చుకునే పరిస్థితి చూస్తున్నాం దీనికి ప్రధాన కారణం ఆర్ కృష్ణ అన్న గత ఐదు దశాబ్దాలుగా నిరంతరం అలుపెరకోకుండా చేస్తున్నా బీసీ ఉద్యమనని గర్వంగా చెబుతున్నా. అన్ని పార్టీలలో ఉన్న బీసీ పార్లమెంటు సభ్యులు రాష్ట్రాలలో ఉన్న అసెంబ్లీ సభ్యులు పార్టీలు కతీతంగా పార్లమెంటులో బీసీ బిల్లు మద్దతు తెలపాలని కోరుతున్నాం బీసీలకు రాజకీయపరమైన స్వతంత్రం కేవలం పార్లమెంట్లో బీసీ బిల్లు సాధించడం ద్వారానే వస్తుందని తెలియజేస్తున్నా,న్యాయపరమైన ఓబిసి డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండాలని గౌరవ ప్రధాని బీసీ బిడ్డ అయినందుకు వరుసగా మూడోసారి ప్రధాని అయినందుకు ప్రతి బీసీ బిడ్డ సంతోషించాలి ప్రధాని నరేంద్ర మోడీ గారిని ఆదర్శంగా తీసుకొని మన హక్కుల కోసం ముందుకు కదలాలని తెలియజేస్తున్నాను ఓ బీసీలకు న్యాయం నూటికి నూరు శాతం మోడీతోనే సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను.ఈ సందర్భంగా సభ సమన్వయకర్త డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతున్న నేపథ్యంలో చట్టసభలలో బీసీలకు సరైన న్యాయం జరగాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదం పొందాలని త్వరితగతిన దేశవ్యాప్తంగా కులగల జరగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. పితాని ప్రసాదం, బొమ్మన కోటేశ్వరరావు యార్లగడ్డ సందీప్ భోగి రమణ ప్రవీణ్ ముదిరాజ్ విశాల్ గౌడ్ ప్రీతం కుమార్ రాజా కే ఉమా రాజశేఖర్ హేమంత్ గౌడ్ పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపోరుకు భారీ బందోబస్తు..




- 3వేల మంది అదనపు బలగాలు..
- అధికారులకు డీజీపీ కీలక సూచనలు
- ఇప్పటి వరకు తనిఖీల్లో 3.09 కోట్ల రూపాయల నగదు, వస్తువుల స్వాధీనం
- ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై 142 ఎఫ్ఐఆర్‌లు నమోదు
- అత్యంత సమస్యాత్మకంగా 1,302 కేంద్రాలు..గుర్తింపు

హైదరాబాద్ : బుధవారం మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికలను పురస్కరించుకుని భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్టు డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. సమస్యాత్మకమైనవిగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తున్నామని తెలిపారు. దాంతోపాటు సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తరువాత జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు 3.09 కోట్ల రూపాయల నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.

**1,302 కేంద్రాలు.. అత్యంత సమస్యాత్మకం**

హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు నేడు ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. 8,203 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్టు చెప్పారు. వీటిలో 1,302 కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా, 1,926 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామన్నారు. వీటి వద్ద అదనపు బలగాలను మోహరిస్తున్నట్టు తెలిపారు. శాంతిభద్రతలకు చిన్నపాటి విఘాతం కూడా కలగకుండా చూసేందుకు 3 వేల మంది అదనపు బలగాలను రప్పించినట్టు చెప్పారు. వీరిలో టీజీఎస్పీతో పాటు అటవీ, ఎక్సైజ్, సీఐడీ, లీగల్ మెట్రాలజీ విభాగాల సిబ్బంది కూడా ఉన్నట్టు వివరించారు.

**100శాతం వెబ్ కాస్టింగ్..**

ఎన్నికల్లో పారదర్శకత కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేసినట్టు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. దీని వల్ల ఆయా పోలింగ్ కేంద్రాల లోపల ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడవచ్చన్నారు. ఇక, పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు జిల్లాల్లో 55 చెక్ పోస్టులు పెట్టినట్టు తెలిపారు. దాంతోపాటు 181 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, 167 స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు విధుల్లో ఉంటాయన్నారు.

**4,318 మంది బైండోవర్**

ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్ డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ చెప్పారు. సమస్యలు సృష్టించగలరని భావించిన 4,318 మందిని బైండోవర్ చేసినట్టు తెలిపారు. 398 నాన్ బెయిలబుల్ వారెంట్లను జారీ చేసినట్టు పేర్కొన్నారు. అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెలుపల కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్ ను పెంచి గస్తీని ముమ్మరం చేసినట్టు చెప్పారు.

**రూ. 3.09 కోట్ల నగదు సీజ్**

గతనెల 27వ తేదీన ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి విస్తృతస్థాయిలో తనిఖీలు జరిపి 3.09 కోట్ల రూపాయల నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు.దీంట్లో 1.28కోట్ల రూపాయల నగదు, 1.21కోట్ల రూపాయల విలువైన మద్యం, 15.07లక్షల విలువ చేసే మాదక ద్రవ్యాలు, 28.69లక్షల విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు ఉన్నాయన్నారు.

**142 ఎఫ్ఐఆర్‌లు నమోదు**

ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 142 ఎఫ్ఐఆర్ లు నమోదైనట్టు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఎన్నికల నిర్వహణపై క్షేత్రస్థాయిలో పని చేసే అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయిలో ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలు...భయానికి లోనుకాకుండా స్వేచ్ఛగా తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో శాంతిభద్రతల అదనపు డీజీపీ మహేశ్ భగవత్ పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీలో స్పెషలాఫీసర్ పాలన షురూ..



హైదరాబాద్ : దేశంలోనే అతి పెద్ద మున్సిపల్ కార్పొరేషన్, అత్యధిక జనాభాకు పౌర, అత్యవసర సేవలందిస్తున్న జీహెచ్ఎంసీలో ఎట్టకేలకు స్పెషలాఫీసర్ పాలన మొదలైంది. అయిదేళ్ల పాటు అధికారంలో కొనసాగిన పాలక మండలి గడువు సాయంత్రంతో ముగియటంతో స్పెషలాఫీసర్ పాలనకు లైన్ క్లియర్ అయింది. జీహెచ్ఎంసీకి షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనలు తెరపైకి వచ్చినా, ఇటీవలే తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ లోని 27 పట్టణ స్థానిక సంస్థల విలీనంతో పెరిగిన పరిధిని 300 వార్డులుగా, 60 సర్కిల్స్, 12 జోన్లుగా పునర్విభజించిన సంగతి తెల్సిందే. పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే దిశగా అధికార వికేంద్రీకరణ దిశగా పెరిగిన జీహెచ్ఎంసీ పరిధిని మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ త్వరలోనే ఆదేశాలు జారీ అయ్యే అవకాశాలున్నట్లు సమాచారం. ముఖ్యంగా జీహెచ్ఎంసీలో ప్రజాభాగస్వామ్యంతో కూడిన పాలక మండలి అధికార గడువు ముగియటంతో జీహెచ్ఎంసీలో స్పెషలాఫీసర్ పాలనను మొదలు పెడుతున్నట్లు కీలకమైన ఆదేశాలను సర్కారు జారీ చేసే అవకాశాలున్నాయి.

**ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు**

నుంచి మొదలుకానున్న స్పెషలాఫీసర్ పాలనలో భాగంగా నిర్ణయాలు అప్పటికపుడు జరిగి, అభివృద్ధి వేగవంతం కావటంతో పాటు పౌర, అత్యవసర సేవల నిర్వహణ కూడా మెరుగవనున్నట్లు సమాచారం. నిన్నటి వరకు అధికారంలో కొనసాగిన కౌన్సిల్, స్టాండింగ్ కమిటీలు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగు, పౌర సేవల నిర్వహణకు సంబంధించి చేసిన తీర్మానాలు, తీసుకున్న నిర్ణయాలు స్పెషలాఫీసర్ క్షేత్రస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్న జయేష్ రంజన్ ను జీహెచ్ఎంసీకి స్పెషలాఫీసర్ గా నియమిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. స్పెషల్ ఆఫీసర్ కార్యాలయాన్ని ఏడో అంతస్తులో గానీ, ఫస్ట్ ఫ్లోర్ లోని మేయర్ ఆఫీసులో గానీ ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నట్లు తెలిసింది. స్పెషలాఫీసర్ హయాంలోనే జీహెచ్ఎంసీ మూడు కార్పొరేషన్ల విభనతో పాటు, కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణ, పాలక మండలిలు కొలువుదీరే వరకు స్పెషలాఫీసర్ పాలన కొనసాగనున్నట్లు ఉన్నతాధికార వర్గాల సమాచారం.

**13 తర్వాతే మూడు కార్పొరేషన్లపై క్లారిటీ!**

**పుర పోరు ఫలితాలు తర్వాతే మూడు కార్పొరేషన్లపై క్లారిటీ**

పట్టణ స్థానిక సంస్థల విలీనంతో దాదాపు 2 వేల 53 కిలోమీటర్ల విస్తీర్ణానికి పెరిగిన జీహెచ్ఎంసీ పరిధిని మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే అంశంపై ఈ నెల 13వ తేదీ తర్వాతే సర్కారు కీలకమైన ఆదేశాలు జారీ చేసి క్లారిటీ ఇవ్వనున్నట్లు సమాచారం. ఇప్పటికే స్థానిక సంస్థల విలీనం, పునర్విభజనతో పాటు అధికార యంత్రాంగం మూడు కార్పొరేషన్ల విభజనను కూడా సిద్దం చేసి ఉంచినట్లు తెలిసింది. రాష్ట్రంలోని 116 మున్సిపాల్టీలు, మరో ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్న ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను బట్టి జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించాలా? లేక ఒకటిగానే కొనసాగించాలా? లేక బెంగుళూరు మాదిరిగానే మూడు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి, జీహెచ్ఎంసీ పెద్దన్నగా వ్యవహరించేలా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

**మున్సిపల్ కార్పొరేషన్లంటూ బోర్డులను ఏర్పాటు**

కానీ ఇప్పటికే గ్రేటర్ సైబరాబాద్, గ్రేటర్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్లంటూ బోర్డులను ఏర్పాటు చేసి, ఆఫీసులను సిద్దం చేస్తున్నందున 13వ తేదీ తర్వాత ఈ అంశంపై మరింత క్లారిటీ ఇచ్చేలా సర్కారు ఆదేశాలు జారీ చేసే అవకాశాలున్నట్లు సమాచారం. మూడు కార్పొరేషన్లుగా విభజించిన తర్వాత జీహెచ్ఎంసీ శంషాబాద్ వరకు 150 వార్డులతో కొనసాగనున్నట్లు, మెలిగిన 150 వార్డులను రెండు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసి, ఆ తర్వాత అవసరమనుకుంటే కొత్తగా ఏర్పడే కార్పొరేషన్ల పరిధిలోని వార్డులను మరోసారి పునర్విభజించి, రిజర్వేషన్లను ఖరారు చేసిన మే మాసం చివర్లో గానీ, జూన్ మాసం మొదటి వారంలో గానీ ఎన్నికలు నిర్వహించాలని సర్కారు భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## పాలమూరులో 'ఫ్యాక్షన్' రాజకీయం

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు
- రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ అస్తిత్వం కోల్పోయిందని విమర్శ
- కేవలం పోలీసు వ్యవస్థతోనే ప్రభుత్వం ఎన్నికలను నడిపిస్తోందని విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ అస్తిత్వం కోల్పోయిందని, కేవలం పోలీసు వ్యవస్థతోనే ప్రభుత్వం ఎన్నికలను నడిపిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. మంగళవారం మహబూబ్ నగర్‌లో అడ్వకేట్లతో కలిసి మాట్లాడిన ఆయన, ప్రస్తుత ఎన్నికల సరళిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవ్ ఆత్మహత్యకు అధికార పార్టీ వేధింపులే కారణమని ఆయన ఆరోపించారు. రక్షించాల్సిన పోలీసులే అధికార పార్టీకి తొత్తులుగా మారి భక్షకులుగా తయారయ్యారని ధ్వజమెత్తారు. జిల్లాలో ఎన్నికల నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదని, అధికారుల తీరు అప్రజాస్వామికంగా ఉందని మండిపడ్డారు. పాలమూరు గడ్డపై మళ్లీ ఫ్యాక్షనిజం తరహా రాజకీయాలను ప్రవేశపెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. సీఎం సొంత జిల్లాలో అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ లేదని చెబుతున్న కాంగ్రెస్‌కు ఎన్నికలంటే ఎందుకింత భయమని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించకుండా అడ్డదారుల్లో గెలవాలని చూడటం సిగ్గుచేటని విమర్శించారు. ఈ అరాచక పరిణామాలపై అడ్వకేట్లతో కలిసి కేంద్ర ఎన్నికల కమీషన్‌కు ఇప్పటికే లేఖ రాసినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని కమీషన్‌ను కోరినట్లు వివరించారు.

అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గే అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. న్యాయ నిపుణుల సలహాతో ఈ అక్రమాలపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. పాలమూరు ప్రజలు ఈ అరాచకాలను గమనిస్తున్నారని, త్వరలోనే బుద్ధి చెబుతారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# నేడే మున్సిపోల్స్

- ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం
- ఓటింగ్ కోసం 8,203 పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఓటింగ్
- ఎన్నికల బృందాలకు ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం
- కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ఆదేశం



హైదరాబాద్ : మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కి సర్వం సిద్ధమైంది. మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల ఎన్నికల పోలింగ్‌కు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర ఎన్నిక సామగ్రిని తీసుకొని ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. జిల్లాలన్నింటిలోనూ పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. విస్తృతంగా తనిఖీలు చేయాలని ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల బృందాలకు ఎస్ఈసీ రాణికుముదిని దిశానిర్దేశం చేశారు.

14 మంది అభ్యర్థులు ఏకగ్రీవం : బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2,982 వార్డుల్లో 12,930 మంది భవితవ్యం తేలనుంది. రాష్ట్రవ్యాప్తంగా 22,519 మంది అభ్యర్థులు 29,742 నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత 12,944 మంది బరిలో మిగిలారు. అందులో రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది మున్సిపాల్టీలు రెండు కార్పొరేషన్లలో 14 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పన్నెండు మంది కాంగ్రెస్ ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

అవసరమైతే మరుసటి రోజు రీ పోలింగ్ : ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు 16,031 బ్యాలెట్ బాక్సులు, 137 స్ట్రాంగ్‌రూమ్‌లు, 136 ఓట్ల లెక్కింపు కేంద్రాల్ని రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణ కోసం742 మంది జోనల్ అధికారులు 279 ఫ్లయింగ్ స్క్వాడ్, 381 స్క్వాడ్‌బృందాలు, 1370 రిటర్నింగ్ అధికారులు, 1547 ఏఆర్‌ఓలు 9,560 పోలింగ్ అధికారులు, 31,428 మంది సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చారు. పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల కోసం సుమారు 25 వేల మంది పోలీసులను సిద్ధం చేశారు. పోలీసులతో పాటు ఎక్సైజ్, అటవీశాఖ సిబ్బందిని భద్రత కోసం వినియోగిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుంచి వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. ఎక్కడైనా రీ పోలింగ్ అవసరమైతే మరుసటి రోజు నిర్వహిస్తారు.

ఈ నెల 13వ తేదీ ఉదయం 8 నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక కోసం ఈ నెల14న నోటీసు జారీ చేస్తారు. 16న ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లు కార్పొరేషన్లలో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేస్తారు. అదే రోజు మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేషన్ల మేయర్లు, డిప్యూటీ మేయర్ల ఎన్నిక నిర్వహిస్తారు.

ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ ఇలా చేసుకోండి : మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 52,17,413 ఓటర్లు వారి ఓటును వినియోగించుకోనున్నారు. రేపు పోలింగ్ కోసం 1,379 ఆర్‌వోలు, 41,773 పోలింగ్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారు. ఎస్ఈసీ వెబ్‌సైట్, ఎజు-రూయూ యాప్ ద్వారా ఓటరు స్లిప్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన నంబర్ 9240021456 ను అధికారులు అందుబాటులోకి తెచ్చారు.

కంట్రోల్‌రూమ్ నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ : మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100శాతం వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. దీనివల్ల ప్రతి పోలింగ్ కేంద్రాన్ని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యక్షంగా పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. రాష్ట్ర బలగాలకు తోడు ఇతర రాష్ట్రాల నుంచి 3వేల మంది పోలీసులను కూడా భద్రత కోసం వినియోగించామని తెలిపారు.

## హైదరాబాద్‌లో భూ ప్రకంపనల కలకలం

**గాజులరామారంలో పరుగులు తీసిన జనం**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహానగరం హైదరాబాద్ లోని గాజులరామారంలో మంగళవారం ఉదయం ఊహించని పరిణామం ఎదురైంది. భాగ్యనగర శివారు ప్రాంతంలో ఉదయం ఒక్కసారిగా భూమి కంపించడం తో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్‌కాన్ కాలనీ (మెట్‌ఖాన్‌గూడ) ప్రాంతంలో ఉదయం 10:10 గంటల సమయంలో భారీ శబ్దం తో కూడిన ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెబుతున్నారు. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించడంతో ఇళ్లలోని వస్తువులు కదిలిపోయాయని, దీంతో ఆందోళనకు గురైన గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్‌ల నివాసితులు ప్రాణ భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ఈ ఘటనతో అప్రమత్తమైన స్థానిక విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ ప్రకంపణలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ వీడియలో భూమి కంపించడం స్పష్టంగా కనిపించింది. కాగా ఆ వీడియోలోని భారీ శబ్దం భూకంపం వల్ల వచ్చిందా, సమీపంలోని క్వారీలు, ఇతర ప్రాంతాల్లో జరిగిన పేలుళ్ల వల్ల వచ్చిందా అనే అంశంపై స్పష్టత లేకపోవడంతో జనం గందరగోళానికి గురవుతున్నారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు, నిపుణులు ఘటనా స్థలానికి చేరుకుని దీనికి గల కారణాలపై అధ్యయనం చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం.



# తెలుగు లోగిళ్లలో

# పెళ్లి సంబరాలు

**వచ్చేసిన అద్భుత శుభ ముహూర్తాలు**

**తాళి కట్టడమే తరువాయిగా మురిసి పోతున్న నవ వధూవరులు**

**ఎంతో మందికి ఉపాధికి అవకాశాలు**

**మాఘమాసాన్ని వివాహాది శుభకార్యాలకు ఎంతో విశిష్టమైనదిగా భావిస్తారు. అవివాహితులు మాఘమాసం ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తారు. ఇక, గృహ ప్రవేశమైనా, వ్యాపారమైనా, ఇంటి నిర్మాణానికి శంకుస్థాపనైనా మాఘంలో నిర్వహిస్తారు. శుభ ముహూర్తాలకు నెలవైన మాఘ మాసం రాకతో నుంచి తెలుగు రాష్ట్రాల్లో వివాహాల సందడి ప్రారంభమైంది. మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణం అవడం వల్ల మాఘాది పంచకం అంటే మాఘ ఫాల్గుణ చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ మాసాల్లో వివాహాది శుభకార్యాల ముహూర్తాలకు చాలా ప్రాధాన్యం ఉందనిపురోహితులు చెబుతున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే..**

పెళ్లి పీటలెక్కి.. మూడు ముళ్లతో ఒక్కటయ్యేందుకు నిశ్చితార్థం జరిగిన జంటలు ఎదురుచూస్తున్న మాఘమాసం వచ్చేసింది. పెళ్లిళ్లకు ), నూతన గృహ ప్రవేశాలకు అన్నీ మంచి ముహూర్తాలే . ముఖ్యంగా నిశ్చితార్థం జరిగిన ఇళ్లలో పెళ్లి సందడి నెలకొంది. కల్యాణానికి ముహూర్తాలు నిర్ణయించుకొని ఫంక్షన్ హాళ్ల బుకింగ్, డెకరేషన్, కేటరింగ్ తదితర ఏర్పాట్లలో పెద్దలు మునిగిపోయారు. ఈ ఏడాది అధిక సంఖ్యలో వివాహాలు జరగనున్నాయి. వచ్చే రెండునెలల్లో చాలా వరకు వివాహాలకు కల్యాణ మండపాలు ముందస్తుగానే బుక్ చేసుకున్నారు. పురోహితులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, క్యాటరింగ్, వస్త్ర వ్యాపారులు, బంగారం, వెండి వ్యాపారాలు, అలంకరణ, రవాణా వాహన యజమానులు, మేళతాళాల ట్రూప్‌లు, డీజేలు, టెంట్‌హౌస్‌లకు ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్‌లో డిమాండ్ బాగా ఉంటుంది. మాఘ, ఫాల్గుణ, చైత్ర, వైశాఖ, జ్యేష్ట మాసాల్లో వివాహాది శుభకార్యాల ముహూర్తాలకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. ఈ ఏడాది అధిక సంఖ్యలో పెళ్లి ముహూర్తలు ఉన్నాయి. ఈ పెళ్లి, వధూవరులుతోపాటు ఎన్నో కుటుంబాల్లో సంతోషాలను నింపే ఘడియాలు వచ్చేశాయి. ఈ మాసం శుభప్రదమైనది కావడంతో ఎక్కువగా శుభకార్యాలు చేసేందుకు ఆసక్తి చూపుతారు. ఈ నేపథ్యంలో పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, నిశ్చితార్థాలు ఇలా అన్నింటికీ మంచిరోజులు ప్రారంభం కానున్నాయి. దాదాపు 20 నుంచి 25 రంగాలకు చెందిన వందలాది మందికి ప్రత్యక్షంగానో, పరక్షంగానో ఉపాధినిస్తుంది. వచ్చే రెండు నెలల్లో సగానికిపైగబడి రోజులు వివాహాలకు కల్యాణ మండపాలు ముందస్తుగా నమోదు అయ్యాయి. పురోహితులు, ఈవెంట్ ఆర్గనైజర్లు, క్యాటరింగ్ , వస్త్ర వ్యాపారాలు, బంగారం, వెండి వ్యాపారాలు, అలంకరణ, రవాణా వాహన యజమానులు, మేళతాళాల ట్రూప్స్, డీజేలు, టెంట్ హౌస్ లకు ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్ లో భారీగా డిమాండ్ ఉంటుంది.

### వివాహ సుముహూర్తాలు

మాఘ మాసంలో వివాహానికి ఎన్నో సుముహూర్తాలు ఉంటాయి. మాఘ మాసంలో వివాహం చేసుకున్నవారు అన్యోన్యంగా, సంతాన సౌభాగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉంటారని విశ్వాసం. అందుకే పెళ్లిళ్లు ఎక్కువగా మాఘ మాసంలోనే జరుగుతాయి.

## పెళ్లిళ్ల ముహూర్తాలు

ఫిబ్రవరి 2026: ఫిబ్రవరి 17 తర్వాత నుంచి పెళ్లిళ్ల ముహూర్తాలు మొదలౌతాయి. వసంత కాలం ప్రారంభం కావడంతో ఈ నెలలో పెళ్లిళ్ల సందడి ఎక్కువగా ఉంటుంది.19, 20, 21, 24, 25, 26 తేదీలు పెళ్లికి అనుకూలంగా ఉంటాయి.

మార్చి 2026.. 1, 3, 4, 7,8,9,11,12 తేదీలు మార్చి నెలలో పెళ్లికి అనుకూలంగా ఉంటాయి.

ఏప్రిల్ – మే 2026: ఎండాకాలం పెళ్లిళ్లకు పెట్టింది పేరు. ఏప్రిల్ నెలలో 15, 20, 21, 15, 26, 27, 28, 29 తేదీలు పెళ్లికి అనుకూలంగా ఉంటాయి. ఇక, మే నెలలో 1, 3, 5,6,7, 8,13, 14 తేదీలు కూడా అద్భుతంగా ఉంటాయి.

జూన్ 2026 – 21, 22, 23, 24, 25, 26, 27, 29

జూలై 2026 – 1, 6, 7, 11

ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో చాతుర్మాసం కారణంగా పెళ్లికి అనుకూలమైన ముహూర్తాలు లేవు.

నవంబర్ 2026 – 21, 24, 25, 26

డిసెంబర్ 2026 – 2, 3, 4, 5, 6, 11, 12

## కల్యాణ మండపాలకు డిమాండ్



రెండుమూడు నెలలుగా సంబంధాలు కుదిరిన జంటలకు తల్లిదండ్రులు మాఘమాసంలో వివాహాలను జరిపిస్తున్నారు. అందువల్ల అనేక మంది ముందుగానే కల్యాణ మండపాలను బుక్ చేసుకోవడంతో వాటికి డిమాండ్ నెలకొంది. కల్యాణ మంటపాలు దొరకనివారు తమ ఇళ్ల వద్ద, విశాలమైన ఖాళీ స్థలాల్లో వివాహాలను జరుపుకొనేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వివాహాలు, శుభకార్యాల సీజన్ ప్రారంభం కానుండటంతో వివిధ వ్యాపారాలు ఊపందుకున్నాయి. ప్రధానంగా దుస్తులు, బంగారం, అలంకరణ వస్తువులు, శుభకార్యాలకు అవసరమయ్యే సామగ్రి, పూల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.

### స్టేటస్ కోసం.. తగ్గేదేలే

ప్రస్తుతం ధనవంతులు తమ పిల్లలకు జరిపే వివాహాలు వారి స్టేటస్‌కు సింబల్‌గా మారాయి. ఆర్థిక పరిపుష్టిగల వారు వివాహాల కోసం ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా ప్రతిదీ గ్రాండ్ గా ఉండేలా చూసుకుంటున్నారు. వివాహ సమయంలో డెకరేషన్, విందు కోసం రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. అత్యాధునిక కెమెరాలతో ఫొటోలు, వీడియోలు తీయించేందుకు కూడా రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నవారు.

### అనేకమందికి ఉపాధి

వివాహాలు, శుభకార్యాలు ప్రారంభం కావడంతో ప్రధానంగా పురోహితులకు, డెకరేషన్, మంగళ, బ్యాండు వాయిద్య కళాకారులకు, ఫొటో, వీడియో గ్రాఫర్స్, కల్చరల్ ఈవెంట్ ఆర్గనైజర్స్ (ఆర్కెస్ట్రా), క్యాటరింగ్, బ్యూటీపార్లర్ నిర్వాహకులకు, ట్రావెల్స్ ఏజెన్సీలకు డిమాండ్ ఏర్పడింది. అందువల్ల ఆయా వ్యాపార వర్గాల వారికి చేతినిండా పని లభించడంతో శుభకార్యాలు వారి ఉపాధికి దోహదపడుతున్నాయి.

### డ్రోన్ ఫొటోగ్రఫీకి గిరాకీ

ఫొటోగ్రఫీ, వీడియోలకు గిరాకీ పెరిగింది. గగనతలం నుంచి అత్యంత క్వాలిటీతో ఫొటోలు, వీడియోలు తీయడం డ్రోన్ ఫొటోగ్రఫీ విశిష్టత. దీంతో దీనికి ఆదరణ పెరిగింది.డ్రోన్‌తో ఫొటోలు, వీడియోలు తీసేందుకు వ్యాపారులు ఒక్కో కార్యక్రమానికి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు తీసుకుంటున్నారు. దీనికి ప్రింటింగ్ ఖర్చులు అదనం.

### బ్యాండు మేళాలకు డిమాండ్

వధూవరులను సిద్ధం చేయడం దగ్గర నుంచి పెళ్లయి మళ్లీ వారిని ఇంటికి తీసుకొచ్చేవరకూ మంగళ వాయిద్యాల అవసరం ఉంటుంది. బ్యాండ్ మేళం వారు ఒక్కో కార్యక్రమానికి రూ.పదివేలకు పైగా తీసుకుంటున్నారు. కొందరు పెళ్లిలో సంగీత విభావరులు నిర్వహిస్తున్నారు. దీనికి రూ.50 వేల నుంచి రూ.3లక్షల వరకూ తీసుకుంటున్నారు.



### విందుకు ప్రత్యేక స్థానం

విందు లేనిదే పెళ్లి ఉండదు. దీనికి చాలామంది అధిక ప్రాధాన్యం ఇస్తారు. భోజనాలు రుచిగా..శుచిగా ఉండాలని బంధుమిత్రుల్లో మాట రాకూడదని భావిస్తారు. అందుకే ఎంత ఖర్చయినా వెనుకాడరు. ఇప్పుడు ఉదయం టిఫిన్ దగ్గర నుంచి రాత్రి భోజనం వరకూ ఇలా పెళ్లి అయిపోయేవరకూ సరఫరా చేసే క్యాటరింగ్ సంస్థలు చాలానే ఉన్నాయి. మెనూ ప్రకారం ధరలు వసూలు చేస్తారు. ఎంచుకున్న పదార్థాలను బట్టి ప్లేట్ ధర రూ.120 నుంచి రూ.350 వరకు ఉంటుంది.



### ముహూర్తాలు

హిందూ ధర్మంలో పదహారు సంస్కారాలలో వివాహం అత్యంత ముఖ్యమైనది. అందుకే పెళ్లి తేదీని నిర్ణయించేటప్పుడు పంచాంగ, తిథి, నక్షత్రం, శుభ సమయాలను ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుంటారు. 2026 సంవత్సరం పెళ్లిళ్లకు చాలా అనుకూలంగా ఉండబోతోంది. ముఖ్యంగా దేవశయని ఏకాదశికి ముందు, దేవుత్థాన ఏకాదశి తర్వాత అనేక శుభ ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి.దేవశయని ఏకాదశికి ముందు(జనవరి నుంచి జులై వరకు) హిందూ సంప్రదాయం ప్రకారం దేవశయని ఏకాదశి తర్వాత చాతుర్మాసం ప్రారంభమవుతుంది, ఆ సమయంలో శుభకార్యాలు జరగవు. అందుకే జులై మొదటి వారం వరకు పెళ్లిళ్ల సందడి ఎక్కువగా ఉంటుంది. 2026లో ఈ కాలంలో సుమారు 35 నుంచి 40 ముహూర్తాలు ఉన్నాయి.

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

## బంగారం ధరలు, అమ్మకాలు



మరోవైపు శివరాత్రి, ఉగాది పండగలు సైతం కావడంతో బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. వీటి ధరల విషయానికి వస్తే గత 3 రోజుల వరకు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఈ ధరలు పెరగడంతో దేశీయంగా ఈ మార్పులు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో పసిడి, వెండి కొనుగోలు చేయొచ్చా? లేదా? అనే సందేహాలతో కొందరూ ఆందోళన చెందుతున్నారు. మరికొందరూ పెరుగుతున్న ధరల దృష్ట్యా కొనుగోలు పరిమాణాలను తగ్గించుకుంటున్నారు. తేలికైన ఆభరణాలకై మొగ్గు చూపుతున్నారు.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు పెరగడం, రూపాయి విలువలో మార్పులు, పెట్టుబడుల ఆసక్తి వంటి కారణాలతో దేశీయంగా కూడా ధరలు అధికమయ్యాయి. ఒకప్పుడు బంగారం ధర పెళ్లి బడ్జెట్లో పెద్దగా ఇబ్బంది కలిగించేది కాదు. కానీ ఇప్పుడు అదే ధర సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. దీంతో ముందుగా ప్లాన్ చేసుకున్న పరిమాణంలో కాకుండా అవసరమైనంత మాత్రమే కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడింది.పెళ్లిళ్ల ముహూర్తాలు ఖరీరైన వేళ బంగారం పూర్తిగా కొనుగోలు చేయడం ఆపడం లేదు. అయితే బంగారం బరువులో మాత్రం కోత పెడుతున్నారు. భారీ ఆభరణాలు బదులు తక్కువ గ్రాముల డిజైన్ జ్యూయలరీ, లైట్ వెయిట్ నగల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక మరోవైపు పాత బంగారం మార్పిడికి డిమాండ్ పెరుగుతుంది. ఇంట్లో ఉన్న పాత ఆభరణాలను ఇచ్చి కొత్తవి తీసుకునే వారి సంఖ్య పెరగడంతో నగదు భారం కొంత తగ్గుతోంది. తద్వారా జ్యువెలరీ షాపులకు కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది.పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. దీంతో ధరలు అమాంతం పెరగనున్నాయి. గత కొద్ది రోజులుగా ధరలను పరిశీలస్తే మళ్లీ రికార్డు స్థాయికి చేరుకునే అవకాశం ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఈ పెరుగుదల వినియోగదారులను తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. పెళ్లిళ్ల సీజన్ వేళ మార్కెట్ ధరలు సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక ఒత్తిడి తీసుకురానున్నాయి.ధరలు పెరిగినా భారతీయ వివాహాల్లో బంగారానికి ఉన్న ప్రాధాన్యం తగ్గే అవకాశాలు తక్కువే. అయితే అమ్మకాల విలువ పరంగా తగ్గుదల లేకపోయినా, అమ్ముడయ్యే బంగారం పరిమాణం మాత్రం కొంత తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తంగా ఈసారి పెళ్లిళ్ల సీజన్లో బంగారం అమ్మకాలు కొనసాగినా, ధరల ప్రభావంతో కొనుగోలు ధోరణిలో స్పష్టమైన మార్పు కనిపించనుంది.

### బిడబ్ల్యూఎఫ్ మార్పులు

## భారత్ టోర్నీలు తగ్గింపు



భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు అంతర్జాతీయ బ్యాడ్మింటన్లో టోర్నీల నిర్వహణకు సంబంధించి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (దీఔఖీ) పలు కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. దీని ప్రకారం పలు టోర్నమెంట్లో స్థాయిని తగ్గించడంతో పాటు మరికొన్ని టోర్నీలను అదనంగా చేర్చారు.శీ ఎఐ వరల్డ్ టూర్ టోర్నమెంట్ల నిర్వహణ కోసం గత ఏడాది 32 దేశాలు దరఖాస్తు చేయగా, ఈసారి డిమాండ్ మరింతగా పెరిగి 56 దేశాలు మ్యాచ్ల నిర్వహణకు ఆసక్తి చూపించాయి. అస్తవ్యస్త నిర్వహణ పట్ల విమర్శలు.. అయినా ఓ శుభవార్తదాంతో భిన్న దేశాల్లో ఆటకు గుర్తింపు తీసుకురావడంలో భాగంగా తప్పనిసరి పరిస్థితుల్లో మార్పులు చేయాల్సి వచ్చిందని బీడబ్ల్యూఎఫ్ ప్రకటించింది. దీని ప్రకారం భారత్ ఎప్పటిలాగే కచ్చితంగా నిర్వహించే ఏడాదికి నాలుగు టోర్నీల సంఖ్య తగ్గి రెండుకు పరిమితం అయింది.ఇక 2023లో సూపర్-750 టోర్నీగా గుర్తింపు తెచ్చుకున్న ఇండియా ఓపెన్ అదే స్థాయిలో కొనసాగుతుంది. ఇటీవల ఈ టోర్నీ అస్తవ్యస్త నిర్వహణ పట్ల పలు విమర్శలు వచ్చిన... అదృష్టవశాత్తూ బీడబ్ల్యూఎఫ్ నుంచి ఎలాంటి చర్యలూ ఎదురు కాలేదు.

సయ్యద్ మోడీనే స్థాయి తగ్గించి అయితే మరో టోర్నీ సయ్యద్ మోడీ సూపర్--300 స్థాయి మాత్రం మారింది. లక్నోలో ప్రతీ ఏటా భారత మాజీ షట్లర్ సయ్యద్ మోడీ సంస్మరణార్ధం నిర్వహించే ఈ టోర్నీని ఇప్పుడు సూపర్--100కు పరిమితం చేశారు. ఇండియా ఓపెన్ కాకుండా తమకు సూపర్--100 మాత్రమే దక్కే అవకాశం ఉండటంతో దేశంలో చాలా ఏళ్లుగా జరుగుతున్న టోర్నీ కాబట్టి పేరు మార్చకుండా సయ్యద్ మోడీనే స్థాయి తగ్గించి కొనసాగించాలని నిర్ణయించుకున్న భారత బ్యాడ్మింటన్ సంఘం (బాయ్) స్పష్టం చేసింది. ఇప్పటి వరకు భారత్లో కొనసాగుతున్న మరో రెండు సూపర్-100 టోర్నీలు (గువహటి, ఒడిషా)లను సర్క్యూట్నుంచి బీడబ్ల్యూఎఫ్ పూర్తిగా తొలగించింది.

మొత్తం 36 టోర్నీలు...

బీడబ్లూఎఫ్ కొత్త క్యాలెండర్ ప్రకారం ఒక ఏడాదిలో టోర్నీలను ఆరు స్థాయిల్లో విభజించారు. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్ అన్నింటికంటే అగ్రభాగాన ఉంటుంది. ఆ తర్వాత 5 సూపర్--1000, 5 సూపర్--750, 9 సూపర్--500, 8 సూపర్--300 టోర్నీలు జరుగుతాయి. తొలి సారి సూపర్--100 టోర్నీలను కూడా ప్రధాన టూర్ సర్క్యూట్లో చేర్చారు. ఏడాదికి 8 సూపర్--100 టోర్నమెంట్లు నిర్వహిస్తారు.

గతంలో సూపర్--1000 టోర్నీలు నాలుగు మాత్రమే ఉండగా ఇప్పుడు వాటిని ఐదుకు పెంచారు. అన్ని టోర్నీలు కలిపి మొత్తం ప్రైజ్మనీని 26.9 మిలియన్ డాలర్లకు (సుమారు రూ. 245 కోట్లు) పెంచుతున్నట్లు కూడా బీడబ్ల్యూఎఫ్ ప్రటించింది. ఫార్మాట్లో కూడా స్వల్ప మార్పు చోటు చేసుకుంది.

లీగ్ కం నాకౌట్ పద్ధతిలో ఇప్పటి వరకు తొలి మ్యాచ్నుంచి 'నాకౌట్' కాగా...ఇప్పుడు దీనిని మార్చి లీగ్ కం నాకౌట్ పద్ధతిలో మ్యాచ్లు నిర్వహిస్తారు. ఒక్కో ప్లేయర్ ఒక టోర్నీలో కనీసం రెండు మ్యాచ్లైనా ఆడే అవకాశం కల్పించాలనేదే అందుకు కారణం. టీమ్ ఈవెంట్లు సుదిర్మన్ కప్, థామస్ కప్, ఉబెర్ కప్లలో కూడా జట్ల సంఖ్యను పెంచనున్నారు. మరింత ఎక్కువ మందికి బ్యాడ్మింటన్ను చేరువ చేసే క్రమంలో భాగంగా సాధ్యమైనన్ని ఎక్కువ మ్యాచ్లను టీవీల్లో ప్రసారం చేయాలని ఫెడరేషన్ నిర్ణయించింది. దీని ప్రకారం ఏడాదికి కనీసం 3 వేల మ్యాచ్లు ప్రసారం అయ్యేలా ఏర్పాట్లు చేస్తారు. పావురాల రెట్టలున్యూఢిల్లీలో ఇండియా ఓపెన్ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వసతులు అధమంగా ఉన్నాయని.. ప్రాక్టీస్ కోర్టులన్నీ దుమ్ముధూళీతోనే నిండిపోయాయని డెన్మార్క్ షట్లర్ మియా బ్లిచ్ఫెల్డ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది.బ్లిచ్ఫెల్డ్ విమర్శలకు మరింత బలం చేకూర్చేలా మ్యాచ్లు జరిగే సమయంలో పలుమార్లు కోర్టులో పావురాలు రెట్ట వేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో కేంద్ర క్రీడాశాఖ దిద్దుబాటు చర్యలకు దిగి.. మరోమారు ఇలాంటి పొరపాట్లు, నిర్వహణ వైఫల్యాలు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని నిర్ణయించింది.

## క్రమశిక్షణా కారణాలతో జోహైబ్ ఔట్



క్రమశిక్షణా కారణాల వల్ల ఆల్ రౌండర్ ముహమ్మద్ జోహైబ్ను ఇంటికి పంపినట్లు ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు (జుజదీ) సోమవారం ప్రకటించింది. 'కోర్సు కారణంగా మరిన్ని వివరాలు అందించబడతాయి' అని నివేదిక పేర్కొంది."క్రమశిక్షణా సమస్యల కారణంగా ముహమ్మద్ జోహైబ్ను వెనక్కి పంపారు. తగిన సమయంలో మరిన్ని వివరాలు అందించబడతాయి. ఈ దశలో జుజదీ ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్య చేయదు" అని బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.ముహమ్మద్ జోహైబ్ ఎవరు?మంగళవారం, 2022 తర్వాత తమ మొదటి ప్రపంచ కప్ మ్యాచ్ కోసం ఖూజు చెన్నైలో న్యూజిలాండ్తో తలపడనుంది. టాప్-ఆర్డర్ బ్యాటర్ ముహమ్మద్ జోహైబ్ నిష్క్రమణ వారి బ్యాటింగ్ యూనిట్పై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది, శుక్రవారం ఇటలీతో జరిగిన వార్మప్లో 81 పరుగులకే కుప్పకూలింది. జోహైబ్ మ్యాచ్లో 9వ స్థానంలో బ్యాటింగ్కు దిగాడు. కానీ, అతను ఎస్పీతో జరిగిన మ్యాచ్లో 3వ స్థానంలో బ్యాటింగ్ చేసి 19 బంతుల్లో 26 పరుగులు చేశాడు. జోహైబ్ 2025లో జాతీయ జట్టులోకి అరంగేట్రం చేశాడు. అతను 16 ు20×లు ఆడాడు, 20.20 సగటు మరియు 103.76 స్ట్రైక్ రేట్తో 303 పరుగులు చేశాడు.న్యూజిలాండ్తో జరిగిన మ్యాచ్లో వసీం 2023లో దుబాయ్లో జరిగిన ు20×లో బ్లాక్క్యాప్స్పై ఖూజు సాధించిన విజయం "మా వ్యూహం చాలా సులభం. మేము వారిని గతంలో ఖూజులో ఓడించాము, కానీ ఈసారి ఇది వేరే వేదిక, వేరే టోర్నమెంట్, వేరే మైదానం మరియు వేరే ఆట కూడా. కాబట్టి మేము ఇప్పుడు మరొక ప్రణాళికతో ముందుకు వచ్చాము. అవును, వారు మంచి జట్టు మరియు అనుభవం కూడా కలిగి ఉన్నారు. కానీ మేము చాలా బాగా పని చేస్తాము మరియు మేము ఛాంపియన్ జట్టులా మమ్మల్ని సిద్ధం చేసుకున్నాము. రేపు వారిపై మంచి క్రికెట్ ఆడటానికి ప్రయత్నిస్తాము, "అని వసీం అన్నారు.న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్పై విజయంతో తమ ు20 ప్రపంచ కప్ 2026 ప్రచారాన్ని ఉత్కంఠభరితంగా ముగించింది మరియు ఖూజుని ఓడించడం వలన సూపర్ 8లో అర్హత దాదాపుగా ఖాయం అవుతుంది. మరోవైపు, ఖూజు తమ ప్రచారాన్ని విజయంతో ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# భారత్తో మ్యాచ్కు పాక్ యూ-టర్న్





ఫిబ్రవరి 15న జరగనున్న టీ-20 ప్రపంచ కప్లో భారత్తో జరిగే మ్యాచ్ను బహిష్కరిస్తామని నాటకం ఆడిన పాకిస్తాన్, ఇప్పుడు యూ-టర్న్ తీసుకుని షెడ్యూల్ ప్రకారం మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉంది. వివిధ స్థాయిల చర్చల తర్వాత, పాకిస్తాన్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని, భారత్తో మ్యాచ్ ఆడతామని తెలిపింది. ఈ ప్రకటన తర్వాత, విమాన టిక్కెట్ల ధరలు కూడా పెరిగాయి.విమాన ఛార్జీలు పెరిగాయి భారతదేశంతో మ్యాచ్ ఆడతామని పాకిస్తాన్ ప్రకటించిన వెంటనే, ముంబై నుండి కొలంబోకు రౌండ్-ట్రిప్ విమాన టిక్కెట్ల ధరలు బాగా పెరిగాయి. కొన్ని నిమిషాల్లోనే, ఈ టికెట్ ధర 10 వేలు పెరిగింది. ముంబై-కొలంబో - ముంబై రౌండ్-ట్రిప్ టికెట్ ధర ప్రస్తుతం రూ. 60 వేలకు చేరుకుంది. మ్యాచ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది కాకుండా, భారతదేశంలోని ఇతర నగరాల నుండి కొలంబోకు విమాన టిక్కెట్ల ధరలు కూడా గణనీయంగా పెరిగాయి.పాకిస్తాన్ భారత్తో మ్యాచ్ ఆడనుంది భారత్తో మ్యాచ్ ఆడకూడదనే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు పాకిస్తాన్ ప్రభుత్వం సోమవారం అధికారికంగా ప్రకటించింది. వారు ఇప్పుడు భారత్తో మ్యాచ్ ఆడనున్నారు. బంగ్లాదేశ్ మరియు శ్రీలంక ఒప్పించిన తర్వాత, పాకిస్తాన్ చివరకు భారత్తో మ్యాచ్ ఆడనున్నట్లు ప్రకటించింది. పాకిస్తాన్ భారత్తో మ్యాచ్ను బహిష్కరించాలని నిర్ణయం ప్రకటించినప్పటి నుండి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (ṟాజదీ), బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) మరియు ×జజ మధ్య తీవ్రమైన చర్చలు జరిగాయి.వివిధ స్థాయిల చర్చల తర్వాత, పాకిస్తాన్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుని, భారత్తో మ్యాచ్ ఆడతామని తెలిపింది. ఈ ప్రకటన తర్వాత, విమాన టిక్కెట్ల ధరలు కూడా పెరిగాయి.విమాన ఛార్జీలు పెరిగాయి భారతదేశంతో మ్యాచ్ ఆడతామని పాకిస్తాన్ ప్రకటించిన వెంటనే, ముంబై నుండి కొలంబోకు రౌండ్-ట్రిప్ విమాన టిక్కెట్ల ధరలు బాగా పెరిగాయి. కొన్ని నిమిషాల్లోనే, ఈ టికెట్ ధర 10 వేలు పెరిగింది. ముంబై-కొలంబో - ముంబై రౌండ్-ట్రిప్ టికెట్ ధర ప్రస్తుతం రూ. 60 వేలకు చేరుకుంది. మ్యాచ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది కాకుండా, భారతదేశంలోని ఇతర నగరాల నుండి కొలంబోకు విమాన టిక్కెట్ల ధరలు భారతదేశంతో మ్యాచ్ను బహిష్కరించాలనే తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని శ్రీలంక మరియు ఎమిరేట్స్ బోర్డులు ṟాజదీని కోరాయి. దీజదీ అధ్యక్షుడు అమీనుల్ ఇస్లాం కూడా పాకిస్తాన్ను భారత్తో మ్యాచ్ ఆడాలని విజ్ఞప్తి చేశారు. శ్రీలంక ప్రధాన మంత్రి అనురాగ్ కుమారతుంగ కూడా పాకిస్తాన్ ప్రధానితో ఫోన్లో మాట్లాడారని పాకిస్తాన్ ప్రభుత్వం వెల్లడించింది.

భారత్: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజు శాంసన్, శివమ్ దూబే, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, చక్రవర్తి, చక్రవర్తి యాదవ్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రింకు సింగ్.పాకిస్థాన్: సయీమ్ అయూబ్, సాహిబ్జాదా ఫర్హాన్, సల్మాన్ అఘా (కెప్టెన్), బాబర్ ఆజం, ఉస్మాన్ ఖాన్ (వికె), షాదాబ్ ఖాన్, మహ్మద్ నవాజ్, ఫహీమ్ అష్రఫ్, షాహీన్ అఫ్రిది, సల్మాన్ మీర్జా, అబ్రార్ అహ్మద్, ఫఖర్ జమాన్, ఖవాజా నఫే, నసీమ్ తాఖ్, యుఎస్.

# బిసిసిఐ కాంట్రాక్టులు: రోహిత్-విరాట్ డౌన్‌గ్రేడ్

భారత క్రికెట్ నియంత్రణ మండలి సోమవారం 2025--26 సీజన్ కోసం భారత సీనియర్ పురుషులు మరియు సీనియర్ మహిళల వార్షిక ఆటగాళ్ల కాంట్రాక్టులను ప్రకటించింది. ఈ కాంట్రాక్టులు అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు అమలులో ఉంటాయి. ాాం కేటగిరీ కాంట్రాక్టుల నుండి తొలగించబడినందున రిటైనర్లలో రెండు ముఖ్యమైన మార్పులు ఉన్నాయి, అయితే స్టార్ ఇండియన్ ద్వయం విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మలను ాాం నుండి దీ కేటగిరీకి తగ్గించారు.బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్టులో రోహిత్ మరియు విరాట్లను ఎందుకు తగ్గించారు భారత ద్వయం ప్రధానంగా సెంట్రల్ కాంట్రాక్టులలో తగ్గించబడింది ఎందుకంటే వారు ఇప్పుడు ఫార్మాట్లో మాత్రమే కనిపిస్తారు మరియు ఇకపై టాప్ బ్రాకెట్కు అవసరమైన ప్రమాణాలను నెరవేర్చరు. బిసిసిఐ యొక్క అగ్రశ్రేణి ఆటగాడిని అన్ని ఫార్మాట్లలో ప్రదర్శించాలని ఆదేశించింది మరియు ఈ ద్వయం ఇప్పుడు ఒక ఫార్మాట్లో మాత్రమే ఆడుతుంది. అందుకే వారు టాప్ టైర్ అయిన ాాం కేటగిరీలో లేరు మరియు దీ కేటగిరీలో ఉంచబడ్డారు. రోహిత్ మరియు కోహ్లీ ఇద్దరూ టి20ల నుండి 2024 ు20 ప్రపంచ కప్ తర్వాత రిటైర్ అయ్యారు. ఇంగ్లాండ్తో జరిగిన ద్వైపాక్షిక సిరీస్ ప్రారంభానికి ముందు మే 2025లో టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యారు. రెడ్-బాల్ కెరీర్కు వీడ్కోలు పలికిన వెంటనే కోహ్లీ కూడా అదే బాట పట్టాడు.కేటగిరీలు నాలుగు నుండి మూడుకి తగ్గించబడ్డాయి గతంలో అర్హత ఉన్న ఆటగాళ్లలో ఎక్కువ మంది ప్రస్తుతం మూడు ఫార్మాట్లలోనూ యాక్టివ్గా లేనందున ాాం కేటగిరీని రద్దు చేశారు. బుమ్రా మూడు ఫార్మాట్లలోనూ ఆడినప్పటికీ, పనిభారం నిర్వహణ కోసం అతను తరచుగా కొన్ని ఆటలను దాటవేస్తాడు. అందువల్ల, ఈ కేటగిరీ పూర్తిగా రద్దు చేయబడింది మరియు వార్షిక రిటెన్షన్లలోఅగ్ర శ్రేణిగా మిగిలిపోయింది.ా కేటగిరీకి మూడు ఫార్మాట్లలో కనీసం రెండు ఫార్మాట్లలో పాల్గొనే ఆటగాళ్లు అవసరం, కాబట్టి శుభ్మాన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా మరియు రవీంద్ర జడేజాలను టాప్ బ్రాస్లో ఉంచారు.బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్ గ్రేడ్ ా: శుభ్మాన్ గిల్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా. గ్రేడ్ దీ: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్ (టి20 కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, ఖు రాహుల్, మహ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యా, రిషబ్ పంత్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మరియు శ్రేయస్ అయ్యర్.గ్రేడ్ సి: అక్షర్ పటేల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, శివమ్ దూబే, సంజు శాంసన్, అర్హీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, సాయి సుదర్శన్, రవి బిష్ణోయ్, రుతురాజ్ గైక్వాద్.



# ఈపీఎల్ మిడ్ వీక్: సిటీ-లివర్పూల్ ఒత్తిడి



గన్నర్స్ ఫామ్లో ఉన్న బ్రెంట్ఫోర్డ్కు చేరుకోవడానికి ఒక రోజు ముందు, బుధవారం ఫుల్హామ్తో తలపడే సమయంలో మాంచెస్టర్ సిటీ, ప్రీమియర్ లీగ్లో అగ్రస్థానంలో ఉన్న ఆర్సెనల్పై ఒత్తిడిని పెంచుతుంది. ఆర్సెనల్ 22 సంవత్సరాల తర్వాత తొలి టైటిల్ కోసం పోల్ పొజిషన్లో కొనసాగుతోంది, కానీ ఆదివారం లివర్పూల్ను ఓడించిన సిటీ నాటకీయ ఆలస్యంగా ర్యాలీ పెప్ గార్డియోలా జట్టుకు ఒక మలుపు కావచ్చు. మరో ఓటమి లివర్పూల్ ఛాంపియన్స్ లీగ్ అర్హత అవకాశాలను దెబ్బతీసింది మరియు ఆర్నే స్లాట్ యొక్క పరాజయం పాలైన జట్టు వారం మధ్యలో సందర్లాండ్తో తలపడే సమయంలో మరో కఠినమైన పనిని ఎదుర్కొంటుంది. టోటెన్హామ్ మరియు న్యూకాజిల్ పట్టిక దిగువ భాగంలో మరింత తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయి, సంబంధిత మేనేజర్లు థామస్ ఫ్రాంక్ మరియు ఎడ్డీ హోవే భవిష్యత్తుపై సందేహాలను లేవనెత్తుతున్నాయి.ాఖీ స్పోర్ట్స్ మిడ్వీక్ రౌండ్ మ్యాచ్ల నుండి మూడు టాకింగ్ పాయింట్లను పరిశీలిస్తుంది.

సిటీ టైటిల్ ట్విస్ట్ అందించగలదా?

సిటీ ఆటగాళ్లు కూడా ఆన్‌ఫీల్డ్లో ఆరు నిమిషాలు మిగిలి ఉండగా 1-0 లోటును అధిగమించకపోతే టైటిల్ రేసు దాదాపు ముగిసి ఉండేదని భావించారని బెర్నార్డో సిల్వా అంగీకరించారు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, గార్డియోలా జట్టుకు భూకంప విజయం మరొక లీగ్ టైటిల్ను సాధించడానికి లాంచ్ ప్యాడ్గా ఉంటుందా.ఇంగ్లాండ్లో గార్డియోలా ఆరు టైటిల్ గెలుచుకున్న సీజన్లలో సిటీ బలంగా ముగించడం అలవాటు చేసుకుంది, కానీ 2026లో వారి ఏడు లీగ్ ఆటలలో కేవలం రెండింటిని మాత్రమే గెలుచుకుంది."మనం నమ్మాలి మరియు ఆటలను గెలవడం ప్రారంభించాలి. చివరికి ఇదే ముఖ్యం" అని టైటిల్ రన్-ఇన్లో తనపై ఎక్కువ డిమాండ్ చేస్తున్న ఎర్లింగ్ హాలండ్ అన్నారు.నార్వేజియన్ గోల్డెన్ బూట్ కోసం రన్అవే లీడర్గా ఉన్నాడు కానీ తన చివరి 13 ప్రదర్శనలలో ఓపెన్ ప్లే నుండి ఒక్కసారి మాత్రమే స్కోర్ చేశాడు."ఈ సంవత్సరం ప్రారంభం నుండి నేను తగినంత గోల్స్ చేయలేదు మరియు నేను మెరుగుపడాలని నాకు తెలుసు" అని హాలండ్ జోడించారు.ఏప్రిల్ మధ్యలో ఆర్సెనల్ ఎతిహాడ్ను సందర్శించే ముందు అనుకూలమైన మ్యాచ్లతో, సిటీకి రన్-ఇన్లో గన్నర్స్ సామర్థ్యాన్ని నిజంగా పరీక్షించే అవకాశం ఉంది.మైకేల్ ఆర్టెటా జట్టు అన్ని పోటీలలో వరుసగా నాలుగు విజయాలతో వారి స్వంత జనవరి ఊగిసలాట నుండి తిరిగి వచ్చింది.కానీ మొత్తం సీజన్లో రెండుసార్లు మాత్రమే స్వదేశంలో ఓడిపోయిన బ్రెంట్ఫోర్డ్, ఆర్సెనల్ టైటిల్ సవాలుకు గట్టి పరీక్షగా నిలుస్తుంది.లివర్పూల్ సన్దర్లాండ్తో కఠినమైన పోటీని ఎదుర్కొంటోంది గత సీజన్ టైటిల్ విజేతలు వచ్చే సీజన్లో ఛాంపియన్స్ లీగ్ను కోల్పోయే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది, లివర్పూల్ ఇప్పుడు టాప్ ఐదు స్థానాల్లో నాలుగు పాయింట్లు వెనుకబడి ఉంది.ప్రీమియర్ లీగ్లో అజేయమైన ఏకైక స్వదేశీ రికార్డును కలిగి ఉన్న సన్దర్లాండ్ జట్టుకు వెళ్లే ఆర్నే స్లాట్ కోసం ఇంకా దారుణంగా రావచ్చు.గాయం జాబితా పెరుగుతున్నందున ఇప్పటికే ఎంపికలు తక్కువగా ఉన్నందున, రెడ్స్ సిటీతో జరిగిన వివాదాస్పద చివరి రెడ్ కార్డ్ తర్వాత వారి స్టార్ పెర్ఫార్మర్ డొమినిక్ స్జోబోస్జ్లాయ్ లేకుండా కష్టతరమైన సీజన్లో ఉంటారు.ఈ వారం మాంచెస్టర్ యునైటెడ్ మరియు చెల్సియా కాగితంపై సులభమైన పనులను కలిగి ఉండటంతో, లివర్పూల్ స్లాట్ భవిష్యత్తుపై ఊహాగానాలను పెంచడానికి మరింత దిగజారిపోవచ్చు.స్పర్స్ బహిష్కరణ పోరాటాన్ని నివారించడానికి 'తీవ్రంగా' ఉంది టోటెన్హామ్ మరియు న్యూకాజిల్ రెండూ నాకౌట్ దశల్లోకి ప్రవేశించినప్పటికీ ప్రీమియర్ లీగ్లో దిగువ భాగంలో చిక్కుకున్నట్లు ఈ సీజన్లో ఇంగ్లీష్ ఉత్తర లండన్లో జట్లు తలపడతాయి.



సూర్య www.suryaa.com

# సినిమా

# ఐకాన్ స్టార్ బాలీవుడ్ ప్రాజెక్ట్


అల్లు అర్జున్

స్టెప్ బై స్టెప్ కొత్త హైట్స్‌కి చేరుకోవాలని, ఊహించిన స్థాయిలో సినిమాలు చేయాలని చాలా మంది స్టార్‌లు ఇప్పుడు ఆలోచిస్తున్నారు. మారిన సమీకరణాలు, పెరిగిన సినిమా మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకుని సరికొత్త నేపథ్యాలతో హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని సినిమాలు ట్రై చేస్తున్నారు. ఈ విషయంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అందికంటే ముందుంటున్న విషయం తెలిసిందే. 'పుష్ప', 'పుష్ప 2' సినిమాలతో పాన్ ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టించిన బన్నీ ఈ మూవీ తరువాత అంతకు మించి అనే స్థాయిలో అడుగులు వేస్తున్నాడు. ఇందులో భాగంగానే కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో ఓ భారీ పాన్ వరల్డ్ స్థాయి మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కోలీవుడ్‌లో భారీ ప్రాజెక్ట్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ ఈ మూవీని అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకునే మెయిన్ హీరోయిన్‌గా నటిస్తుండగా కీలకమైన క్యారెక్టర్‌లో మరో హీరోయిన్‌గా నేషనల్ క్రష్ రష్మిక మందన్న కనిపించబోతోంది. ఇప్పటికే సెట్‌లోకి అడుగుపెట్టిన రష్మిక కీలక ఘట్టాల్లో పాల్గొంటోందని తెలిసింది. మరో రెండు కీలక పాత్రల్లో జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ నటిస్తారని వార్తలు షికారు చేస్తున్నా దీనిపై టీమ్ ఇంత వరకు క్లారిటీ ఇవ్వలేదు. ఈ మూవీ తరువాత బన్నీ తమిళ డైరెక్టర్ లోకేష్ కగరాజ్ డైరెక్షన్‌లో ఓ క్రేజీ యాక్షన్ డ్రామాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం, దానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ కావడం తెలిసిందే. అయితే వీటికి భిన్నంగా బన్నీ మరో క్రేజీ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. 'పుష్ప 2' బ్లాక్ బస్టర్ హిట్ తరువాత బాలీవుడ్ వెళ్లిన బన్నీ అక్కడ క్రేజీ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీని ప్రత్యేకంగా కలవడం తెలిసిందే. భారీ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ డైరెక్షన్‌లో ఒక్క మూవీ అయినా చేయాలని హీరోల్లో చాలా మంది ఎదురు చూస్తూ ఉంటారు.

అలాంటి కోరికే బన్నీకి కూడా ఉందట. ఆ కారణంగానే ఆ డైరెక్టర్‌ని కలిసిన బన్నీ ఆయనతో భారీ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టుగా తెలిసింది. అయితే ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని, ఇక ఉండదని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. అందులో ఎలాంటి నిజం లేదని తాజాగా తేలింది. బన్నీ, సంజయ్ లీలా భన్సాలీల కాంబినేషన్‌లో సినిమా అంటే అంతా ఆసక్తిగా ఎదురు చూస్తారని, అయితే దానికి తగ్గ స్టోరీ కుదిరాకే చేయాలని నిర్ణయించుకున్నారట. ప్రస్తుతం స్క్రిప్ట్ అన్వేషణలో ఉన్న సంజయ్ లీలా భన్సాలీ స్టోరీ సెట్ కాగానే షూటింగ్ ప్రారంభించి బ్యాక్ టు బ్యాక్ రెండు షెడ్యూల్స్‌ని రాకెట్ స్పీడుతో పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడని బాలీవుడ్ వర్గాల కథనం.

## రేజర్ షూటింగ్ పూర్తి

# ఇంటెన్స్ గ్లింప్స్



తెలుగు సినిమాలో యూనిక్ ఫిల్మ్ మేకర్‌గా, నటుడిగా ముద్రవేసిన రవిబాబు ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ రేజర్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తన గత చిత్రం 'ఏనుగు తొండం ఘటికాచలం' వంటి లైట్-హార్టెడ్ సినిమాకు పూర్తి డిఫరెంట్ గా, ఈసారి టెన్షన్, వైలెన్స్ కూడిన డార్క్ వరల్డ్ లోకి అడుగుపెడు తున్నారు. ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మక బ్యానర్ సురేష్ ప్రొడక్షన్ స్టార్ ప్రొడ్యూసర్ సురేష్ బాబు ప్రెజెంట్ చేయగా, ఫ్లయింగ్ ఫ్రాగ్స్ నిర్మిస్తోంది. రవిబాబుసురేష్ బాబు కాంబినేషన్‌లో మరోసారి వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దర్శకత్వంతో పాటు ఈ చిత్రంలో రవిబాబు హీరోగా కూడా నటిస్తుండటం ప్రత్యేకంగా నిలుస్తోంది. టీం మొత్తం షూట్‌ను పూర్తి చేసింది. ఈ సందర్భంగా ఒక పోస్టర్‌తో పాటు స్పెషల్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. గ్లింప్స్‌లో రవిబాబు వైలెంట్ అవతార్‌లో కనిపించారు.

## ఎంగేజింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా కపుల్ ఫ్రెండ్లీలో

# శివ, మిత్ర జర్నీ



సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ - కపుల్ ఫ్రెండ్లీ సినిమా టైటిల్ మార్చమని సెన్సార్ వారు అడిగారు. అయితే ఈ టైటిల్ తోనే సినిమా తెరకెక్కింది, ఈ టైటిల్ తోనే పబ్లిసిటీ చేశాం. మరికొద్ది రోజుల్లో సినిమా రిలీజ్ ఉంది. కాబట్టి ఇప్పుడు టైటిల్ మార్చడం సరికాదని ఇదే టైటిల్ కొనసాగిస్తామని చెప్పాం. దాంతో ఎ సర్టిఫికెట్ ఇచ్చారు. తమిళంలో మాత్రం ఇదే టైటిల్ తో యూఏ సర్టిఫికేషన్ సెన్సార్ నుంచి దక్కింది. ఈ సినిమాలో పెద్దలు చూసే కంటెంట్ ఉంటుందని కొన్ని రూమర్స్ వస్తున్నాయి. ఆ విషయంలో క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. కపుల్ ఫ్రెండ్లీ ఒక ప్యూర్ లవ్ స్టోరీ. చెప్పాలంటే ఫ్యామిలీ ఎంటర్ టైనర్ అనుకోవచ్చు. ఈ మూవీలో హీరో హీరోయిన్స్ కు ఒక మంచి ఫ్యామిలీ నేపథ్యం, కుటుంబ సభ్యులు ఉంటారు. వారి పాత్రలకు ఇంపార్టెన్స్ ఉంటుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు మా సినిమాను ఇబ్బందిపడకుండా చూడొచ్చు. ఈ చిత్రంతో మా హీరో సంతోష్ శోభన్ కు ఘన విజయం దక్కుతుందని, ఆయన స్టార్ హీరోల సరసన చేరుతారని ఆశిస్తున్నాం. సంతోష్ పర్ ఫార్మెన్స్ తో ప్రతి యువకుడు కనెక్ట్ అవుతాడు. మనమంతా అతని ఎమోషన్ ను మన ఎమోషన్ గా భావిస్తాం. మానస వారణాసి తన పాత్రకు లైఫ్ ఇచ్చింది. ఎక్కడా ఆ క్యారెక్టర్ నుంచి బయటకు రాలేదు. తెలుగు అమ్మాయి తను, ఆమెకు మరిన్ని అవకాశాలు రావాలని కోరుకుంటున్నాఅన్నారు.

## శివోహం పాటలో నటించే

# అవకాశం రావడం అదృష్టం



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహాశివుడిని పూజిస్తూ రూపొందిన శివోహం పాట ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ఘనంగా జరిగింది. ఈ పాటను రాధాకేశవ్ సమర్పణలో పొత్తపు కేశవరెడ్డి నిర్మించారు. దామురెడ్డి దర్శకత్వం వహించారు. యశోకృష్ణ సంగీతాన్ని అందించిన శివోహం పాటను ప్రసిద్ధ మలయాళ గాయకుడు మధు బాలకృష్ణన్ పాడారు. ఈ పాట తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కీర్తన టీవీలో అందుబాటులో ఉండనుంది. శివోహం పాట ఆవిష్కరణ కార్యక్రమానికి శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాదీశ్వరులు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ మహాస్వామివారు, ప్రముఖ నటులు తనికెళ్ల భరణి, ప్రముఖ గీత రచయిత సుద్దాల అశోక్ తేజ, నటుడు గౌతమ్ రాజు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటులు తనికెళ్ల భరణి మాట్లాడుతూ - నేను పాతికేళ్ల క్రితం ఆటగదరా శివ అనే పుస్తకం రాశాను. అప్పటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ మహాశివుడి గురించి కార్యక్రమం జరిగినా నన్ను అతిథిగా పిలుస్తున్నారు. శివోహం పాటలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. శివ భక్తితో లీనమై ఈ పాటలో నటించాను. ఈ పాటను ఈషా ఫౌండేషన్ ప్రాంగణంలో చిత్రీకరించే అవకాశం కలిగింది. ఈషా శైలజతో మాట్లాడి నేనే పర్మిషన్ ఇప్పించాను. ఈ పాటను వీలైనంత అద్భుతంగా తెరకెక్కించారు.

'జాతిరత్నాలు'తో హాస్య చిత్రాలలో కొత్త పంథాను సృష్టించిన దర్శకుడు కె.వి. అనుదీప్, ఇప్పుడు 'ఫంకీ'తో మరోసారి థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించడానికి వస్తున్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాలో కయాదు లోహర్ కథానాయిక. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఒకరోజు ముందుగా ఫిబ్రవరి 13న విడుదలవుతున్న ఫంకీ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా దర్శకుడు కె.వి. అనుదీప్ మీడియాతో ముచ్చటించి సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.


కె.వి. అనుదీప్

# 'ఫంకీ' అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుంది

**ఈ సినిమాకి ఫంకీ అనే టైటిల్ పెట్టడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి?**

ఫంకీ టైటిల్ వినడానికి క్యాచీగా ఉంటుంది. అలాగే ఈ తరం అభిరుచులకు తగ్గట్టుగా ఉంటుందని ఈ టైటిల్ ను ఎంచుకోవడం జరిగింది. హీరో పాత్రకు కూడా ఈ టైటిల్ సరిగ్గా సరిపోతుంది.

**విశ్వక్ సేన్ పాత్ర ఎలా ఉండబోతుంది?**

విశ్వక్ సేన్ ఇందులో ఒక సినిమా దర్శకుడి పాత్రలో కనిపిస్తారు. ఈ పాత్రను రాసుకున్నప్పుడే విశ్వక్ అయితే బాగుంటారు అనిపించింది. ఈ నగరానికి ఏమైంది సినిమాలో ఆయన కామెడీ టైమింగ్ బాగుంటుంది.

**ఫంకీ సినిమా జానర్, కథాంశం ఏమిటి? జాతిరత్నాలకు భిన్నంగా ఉంటుందా?**

జాతిరత్నాలుతో పోలిస్తే ఫంకీ చిత్రం పూర్తి కొత్తగా ఉంటుంది. ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ మరియు ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఇందులో దర్శకుల జీవితాల్లో జరిగే కొన్ని సంఘటనలను సాధారణ ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా సరదాగా చూపించడం జరిగింది. అలాగే ప్రేమ కథతో పాటు కుటుంబానికి సంబంధించిన మంచి భావోద్వేగ సన్నివేశాలు కూడా ఉంటాయి. నిజ జీవితంలో ప్రేక్షకులను కనెక్ట్ అయ్యే సీన్స్ ఉంటాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉంటుంది ఈ సినిమా ఉంటుంది.

**ఫంకీ సినిమాలో లాజిక్ ఉంటుందా?**

ఖచ్చితంగా లాజిక్ ఉంటుంది. నా సినిమాల్లో కామెడీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, లాజిక్ ఉండదని మీకు అనిపించవచ్చు. కానీ అన్ని సినిమాల్లో లాజిక్ ఉంటుంది.

**జాతిరత్నాలు తరహా హాస్యం ప్రయత్నించి కొందరు విఫలమయ్యారు.. దానిపై మీ అభిప్రాయం?**

మన సృష్టించే ప్రపంచం, పాత్రలు నిజ జీవితానికి దగ్గరగా ఉండాలి. హాస్య సన్నివేశాల్లో సహజత్వం ఉట్టిపడాలి. అప్పుడే అది ప్రేక్షకులకు చేరువ అవుతుందని నేను నమ్ముతాను. ఫంకీ కూడా సినీ నేపథ్యం అయినప్పటికీ, సాధారణ ప్రేక్షకులకు చేరువ అయ్యేలా రూపొందించడం జరిగింది.

**ఈ సినిమాలో మీరు నటించారా? భవిష్యత్తులో పూర్తిస్థాయి నటుడిగా మారే ఆలోచన ఉందా?**

ఫంకీలో నేను అతిథి పాత్రలో కనిపిస్తాను. నాకు నటుడిగా కంటే దర్శకుడిగా సినిమాలు చేయడమే ఆసక్తి. పూర్తిస్థాయి నటుడిగా మారే ఆలోచన లేదు. చెప్పాల్సిన కథలు చాలా ఉన్నాయి. దర్శకుడిగానే మరిన్ని సినిమా చేయాలని ఉంది.

# ఫిబ్రవరి 20న 'నవాబ్ కేఫ్'



శివ కందుకూరి, రాజీవ్ కనకాల, తేజు అశ్విని ప్రధాన పాత్రలో హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా వి పపుడిప్పు నిర్మించిన చిత్రం 'నవాబ్ కేఫ్'. ఈ మూవీకి ప్రమోద్ హర్ష దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 20న రిలీజ్ చేయబోతోన్నారు. ఈక్రమంలో చిత్రయూనిట్ గ్రాండ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. హీరో శివ కందుకూరి మాట్లాడుతూ .. "చాయ్ వాలా' అంటూ మా జర్నీని ప్రారంభించాం. 'చాయ్ వాలా'ని జనాల్లోకి తీసుకు వెళ్లేందుకు చాలా కష్టపడ్డాం. సెన్సార్ రూల్స్, గైడ్ లైన్స్‌ని గౌరవిస్తూ మేం మా టైటిల్‌ను 'నవాబ్ కేఫ్'గా మార్చాం. ప్రమోద్ ముందుగా నాకు ఈ కథను చెప్పినప్పుడు 'నవాబ్ కేఫ్' అని టైటిల్ అనుకున్నాం. నా ఫోన్‌లో ప్రమోద్ పేరు కూడా అదే ఉంటుంది. ఇప్పుడు విధి చివరకు 'నవాబ్ కేఫ్' టైటిల్‌ను పెట్టేలా చేసింది. 'నవాబ్ కేఫ్' టైటిల్ మా సినిమాలోని స్టోరీని, ఆత్మని తెలియజేస్తుంది. టైటిల్ చేంజ్ అయినా, సెన్సార్ సమస్యలు వచ్చినా మా నిర్మాత వెంకట్ ఎక్కడా వెనక్కి తగ్గకుండా, కాంప్రమైజ్ కాకుండా నిలబడ్డారు. 'నవాబ్ కేఫ్' అనే కొత్త టైటిల్‌తోనే మళ్లీ ప్రమోట్ చేద్దామని టీం అంతా ముందుకు వచ్చింది. ఎంతో నిజాయితీతో, జెన్యూన్‌గా ఈ మూవీని చేశాం. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అవుతుంది. చిత్రం చూసి బయటకు వచ్చిన తరువాత కచ్చితంగా నాన్నకి ఫోన్ చేసి మాట్లాడతారు. ఫిబ్రవరి 20న 'నవాబ్ కేఫ్' అనే కొత్త పేరుతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాం. ఇంత వరకు సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియా, ఆడియెన్స్‌కి థాంక్స్' అని అన్నారు.

## టాలీవుడ్ సెలబ్రిటీల సమక్షంలో

# నువ్వే ఉండిపో ఇలా



అదోనై పిక్చర్స్ క్రియేషన్స్ సమర్పణలో ప్రముఖ కొరియగ్రాఫర్ సత్య మాస్టర్ దర్శకత్వంలో అంకిత జాదవ్, రోహిత్ భోగ హీరో హీరోయిన్స్ గా నటించిన నువ్వే ఉండిపో ఇలా, నువ్వేలే పేరుతో రెండు సాంగ్స్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ పాటలకు కెకె రెడ్డి ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. జయంత్ ఆర్యన్ సంగీతాన్ని సమకూర్చిన నువ్వే ఉండిపో ఇలా, నువ్వేలే పాటలకు రాంబాబు గోసాల సాహిత్యాన్ని అందించారు. సింగర్స్ లిప్సిక, అదితి భావరాజు పాడారు. ఈ కార్యక్రమంలో దర్శకులు సాయి రాజేశ్, శైలేష్ కొలను, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, ఆషురెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా... కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సత్య మాస్టర్ మాట్లాడుతూ - నేను ఒక ఈవెంట్ కోసం యూఎస్ కు వెళ్లినప్పుడు ప్రొడ్యూసర్ కేకే రెడ్డి గారితో పరిచయం ఏర్పడింది. అప్పటికే ఈ సాంగ్స్ హిందీ వెర్షన్ రెడీగా ఉన్నాయి. తెలుగులో చేయాలనే ఆలోచనను వారు నాతో షేర్ చేసుకున్నారు. అలా నువ్వే ఉండిపో ఇలా, నువ్వేలే సాంగ్స్ ను తెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం ప్రారంభించాం. అతి తక్కువ మంది క్రూతో రెండు సాంగ్స్ ను తక్కువ టైమ్‌లో కంప్లీట్ చేశాం. అన్నీ మేమే అయ్యి ఈ పాటలను చిత్రీకరించాం. ప్రొడ్యూసర్ కేకే రెడ్డి ఎంతో ప్యాషనేట్ గా ఈ పాటలను ప్రొడ్యూస్ చేశారు. జయంత్ మ్యూజిక్, లిప్సిక, అదితి పాడిన తీరు, రాంబాబు సాహిత్యం అన్నీ మిమ్మల్ని ఆకట్టుకుంటాయి అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044